వాయిస్ గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు

fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 142 పేజీలు: 10+4 వెల: 6.50

37కు పెరిగిన కల్తీ మద్యం మృతులు 5లో

65శాతం రిజర్వేషన్లు రద్దు చేసిన పాట్నా హైకోర్టు

# ప్రజా రాజధానికి ఇక శ్రీకారం



గురువారం ఉద్దండ రాయుని పాలెంలో అమరావతి రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రాంతంలో ప్రణమిల్లిన సిఎం చంద్రబాబు

### అమరావతిలో విస్తృతంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించిన సిఎం చంద్రబాబు

### ఉద్దండరాయునిపాలెంలో నాడు భూమిపూజ జరిగిన చోట సాష్టాంగ నమస్కారం చేసిన సిఎం

### చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన మహిళలు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి ప్రాంతంలో ఆగిన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. రాజధాని ప్రాంతం ప్రస్తుతం ఎటువంటి అధ్వాన్న పరిస్థితుల్లో ఉందో అడిగి తెలుసుకున్నారు. అమరావతి నిర్మాణాల పరిశీలనలో భాగంగా గురువారం ఆయన ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరారు. తొలుత ఆయన గత ప్రభుత్వ కాలంలో కూల్చివేతకు గురైన శిథిలాలను పరిశీలించారు. అక్కడ నుంచి గతంలో ఉద్దండ రాయుని పాలెంలో ప్రధాని నరేంద్రమోడీ అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రదేశంలో ఆయన >>2



గురువారం అసెంబ్లీ ప్రోటెం స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరిచేత ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ నజీర్

## ప్రోటెం స్పీకరుగా గోరంట్ల

### ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ ప్రోటెం స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణస్వీకారం చేసారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు,సుంకర్ విజయ్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి గోరెంట్ల బుచ్చయ్య చౌదరి ఎన్నికయ్యారు.

తెలుగుదేశం ఆవిర్భావం నుంచి రాజకీయాల్లో బుచ్చయ్య కొనసాగుతూ ఏడు సార్లకుపైగా ఎమ్మేల్యేగా విజయం సాధించారు. సీని >>2



### లోక్‌సభ ప్రోటెం స్పీకర్‌గా

## మెహతాబ్

### నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము


**న్యూఢిల్లీ,జూన్ 20:** లోక్‌సభ తాత్కాలిక స్పీకర్‌గా ఒడిశాకు చెందిన సీనియర్ పార్ల మెంటు సభ్యుడు భర్తృహరి మెహతాబ్ నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మెహతాబ్‌ను ప్రోటెం స్పీకర్‌గా నిమమిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేయడం, ఆ తర్వాత మెహతాబ్‌తో ప్రోటెం స్పీకర్‌గా ప్రమాణం చేయించారు. 18వ లోక్‌సభలో కొత్తగా ఎన్నికయిన పార్లమెంటు సభ్యులతో మెహతాబ్‌ప్రమాణం చేయిస్తారు. అనంతరం జరిగే స్పీకర్, డిప్యూటి స్పీకర్ ఎన్నికలకూడా ఆయన పర్యవేక్షణలోనే జరుగుతాయి. ఈనెల 24నుంచి జులై 3వరకూ జరిగే ప్రత్యేక సమా వేశాలు ఆయన అధ్యక్షతనే జరుగుతాయని అంచనా. ఒడిశాలోని కటక్ నియోజకవర్గం నుంచి వరుసగా ఏడుసార్లు మెహతాబ్ ఎంపిగా ఎన్నికయ్యారు. కొత్త లోక్‌సభలో సభ్యుల ప్రమాణం చేయించేందుకు మెహ తాబ్‌కు సహకరించేందుకు ఛైర్‌పర్సన్ల ప్యానల్‌ను కూడా నియమించారు. కాంగ్రెస్ నేత కె.సురేష్, డిఎంకె నేత టిఆర్‌బాలు, బిజెపి సభ్యులు రాధామోహన్‌సింగ్, ఫగ్గన్ సింగ్‌కులస్తే, టిఎంసి నేత సుదీప్ బందోపా ధ్యాయ్‌లు నియమితులయ్యారు. మెహతాబ్ బిజుజనతాదళ్‌ను వీడి లోక్‌సభ ఎన్నికలకు ముందే బిజెపిలో చేరి >>2

# ఎపి అంటే అమరావతి, పోలవరం

### ● ఆ రెండు సంపద సృష్టి కేంద్రాలు ● ఒక వక్తి మూర్ఖత్వంతో రాష్ట్రానికి తీరని నష్టం ● రాజధాని పనులపై శ్వేతపత్రం విడుదల చేస్తాం ● నాలుగు గంటలు అమరావతిలో పర్యటించిన చంద్రబాబు

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి అమరావతి, పోలవరం సంపద సృష్టించే కేంద్రాలని, గత పాలకుల మూర్ఖత్వం వల్ల రెండూ విధ్వంసానికి గురయ్యాయని సిఎం చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారాజధాని అమరావతిని అపహాస్యం చేసి విధ్వంసం సృష్టిం చారని చంద్రబాబు అన్నారు. గురువారం అమరా వతి రాజధానిలో సిఎం పర్యటించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన, విధ్వంసాలకు గురైన నిర్మాణాలు, శిథిలాలను పరిశీలించారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చిన ఉండవల్లిలోని ప్రజావేదిక శిథిలాలను మొదట పరిశీలించారు. అక్కడి నుంచి బయలుదేరి ఉద్ధండ రాయునిపాలెంలో ప్రధాని మోడీ చేతులమీదుగా నాడు రాజధానికి భూమిపూజ జరిగిన వేదిక వద్ద మోకాళ్లపై సిఎం చంద్రబాబు ప్రణమిల్లారు. అక్కడి నుంచి బయలుదేరి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మించిన గృహాలన పరిశీలించారు. తర్వాత ఆలిండియా సర్వీసెస్ న్యాయమూర్తుల కోసం నిరినమంచిన భవన సముదాయాలను పరిశీలించారు. అనంతరం మంత్రులు నివాస గృహాలు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, నాల్గవ తరగతి ఉద్యోగుల కోసం నిర్మించిన అపార్ట్‌మెంట్లను పరిశీ లించారు. ప్రతి నిర్మాణం లోపలికి వెళ్లి అయా ఫ్లాట్స్ విస్తీర్ణం, ఫ్లాట్‌లో ఉన్న సౌకర్యాలు, డిజైన్ల గురించి అధికారులతో మాట్లాడారు. అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్‌లో ఉన్న సిఆర్‌డిఏ భవనం వద్ద మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడారు.

**ఎ.. అంటే అమరావతి, పి.. అంటే పోలవరం:** రాజధాని కోసం భూములిచ్చిన రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని సిఎం చంద్రబాబు అన్నారు. అనేక సవాళ్లను, కేసులను అధిగమించి 1,631 రోజులు ఆందోళనలు చేశా మన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభుత్వం మారటంతో అభివృద్ధి జరుగుతుందన్న నమ్మంతో రైతులు ఆందోళలను విరమించారన్నారు. రాజధాని కోసం రైతులు చేసిన పోరాటం, భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఎపి అనే పదంలో ఏ అంటే అమరావతి, పి..అంటే పోలవరం అని అన్నారు. అమరావతి ప్రజారాజధాని అని. తెలుగువారికి చిరునామాగా ఉంటుందన్నారు. 5కోట్ల మంది ప్రజలకు దశ, దిశను నిర్దేశిస్తుంద న్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గర్వంగా పనులు చేసుకోవచ్చన్నారు. కానీ రాజధానిని జగన్ అతలాకుతలం చేశార న్నారు. దక్షిణ భారతదేశంలో ఎక్కువ నీళ్లు ఉండే నది గోదావరి అన్నారు. పోలవరం నిర్మాణం జరిగి నదులు అనుసంధానం చేస్తే ప్రతిఎకరాలకు నీళ్లివ్వ వచ్చని అన్నారు. విభజన అనంతరం రాజధాని కట్టుకోవటానికి ఆర్థిక తోడ్పాటు, పోలవరం పూర్తి చేసుకునేందుకు కేంద్ర వెసులుబాటు కల్పించింద న్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రక టించి, అమరావతి రాజధానికి ఆర్థికసాయం చేసేం దుకు కేంద్రం ముందుకు వచ్చిందని తెలిపారు.



అమరావతి ప్లాన్ చూపిస్తున్న సిఎం చంద్రబాబు

**పోలవరం-అమరావతి వ్యక్తిగత అంశాలు కాదు:** ప్రజలు 'కూటమి'కి ఏకపక్షంగా ఓట్లు వేశారని, రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద విజయం ఎపుడూ రాలేదన్నారు. ఒక వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి పనికిరాడని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. రాజ >>2



## నేడు యోగా డే

### డాల్‌లేక్ తీరంలో యోగాలో పాల్గొననున్న ప్రధాని మోడీ

**శ్రీనగర్, జూన్ 20:** ప్రపంచ యోగా దినో త్సవం రోజున ప్రధాని నరేంద్రమోడీ జమ్ముకాశ్మీర్‌లోని డాల్ సరస్సు ఒడ్డున ఈసారి యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. సుమారు నాలుగువేలమందికిపైగా ఈ యోగా కార్యక్ర మంలో పాల్గొంటారని అధికారులు చెపుతు న్నారు. జమ్ముకాశ్మీర్‌లోని షేర్ ఇ కాశ్మీర్ ఇంట ర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (ఎస్‌కె ఐసిసి)లో కూడా ఈ కార్యక్రమం ఏర్పాటుచేసారు. మనకోసం, మనసమాజంకోసం యోగా అన్న థీమ్‌తో ఈసారి యోగాడేను నిర్వహిస్తున్నారు. ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ ప్రతి గ్రామ్‌ప్రధాన్‌కు లేఖరాస్తూ క్షేత్రస్థాయిలో ప్రపంచ యోగా కార్యక్రమంలో పాల్గొనేలాచేసి యోగాపట్ల వారిలో అవగాహణ పెంచాలన్నారు. నగరంలో అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని నిర్వహి >>2



## కేజ్రీవాల్‌కు బెయిలు

### లిక్కర్ స్కాంలో ఢిల్లీ సిఎంకు లక్ష పూచికత్తుతో బెయిలిచ్చిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, జూన్ 20:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవిండ్ కేజ్రీవాల్‌కు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ వెకేషన్ కోర్టు బెయిల్ మంజూరుచేసింది. కేజ్రీవాల్ తరపున వాద నలు వినిపించిన న్యాయవాది ఇడి ఈ కేసులో ఆయన దోషి అని చెప్పేందుకు ఎటు వంటి ఆధారాలను చూపించలేక పోయిందని తెలి పారు. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు కావడంతో ఆప్‌శ్రేణుల్లో భారీ ఎత్తున సంబ రాలు పెరిగాయి. శుక్రవారం ఆయన బెయిల్ ఉత్తర్వులు అందాక జైలునుంచి విడుదలవు తారు. లక్షరూపాయల పూచీకత్తుతో బెయిల్ మంజూరుచేస్తున్నట్లు న్యాయ >>2

# గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం



### సమగ్ర అవగాహనతో ముందుకు..

### ప్రతి శాఖపై అధ్యయనం చేస్తున్నా

### మంచినీటి వ్యవస్థ మరింత బలోపేతం

### అధికారులతో సమీక్షలో డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్ చట్టాలు. రాజ్యాంగ పరంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిర్దేశించిన ప్రతి అంశంపై సమగ్ర అవగాహనతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. పాలనాపరమైన వ్యవహారాలకు తాను కొత్త అయినప్పటికి ప్రతి మంత్రిత్వశాఖపైన అధ్యయనం చేస్తానన్నారు. ఇందుకు అధికారులు సహకరించాల న్నారు. ప్రభుత్వం మంచి చేస్తే ప్రజలు ఎక్కువగా గుర్తుపెట్టుకునేది అధికారులనే అన్నారు. విజయవాడలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో పవన్ అధికారులతో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహించారు. గురువారం ఆయన తన పరిధిలోని మంత్రిత్వశాఖ అధికారులతో పలు అంశాలపై కులంకషంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల దగ్గర తాను విద్యార్థిగా అన్ని విషయాలు తెలుసు కుంటానన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ఈ రాష్ట్రమైన సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలన్ని కనీస మౌలిక వసతులతో పట్టణాలకు దీటుగా ఉండాలన్నారు. అధికారులతో ఆయన తన ఆలోచనలు పంచు కుంటూ మంచి ప్రణాళికలతో గ్రామీణ వ్యవస్థ పూర్తి స్థాయిలో అభివృద్ధిచేయాలన్నారు. పంచా యతీరాజ్ చట్టాలు, అదే సందర్భంలో అటవీ చట్టా లపైన ఒక అవగాహన మనకుండాలన్నారు. తనకు వీటిపై జిజ్ఞాస ఎక్కువగానే ఉందన్నారు. గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ ఇప్పటికి తగిన స్థితిలో లేదన్నారు. ఈ వ్యవస్థను బలోపేతం చేసే దిశలో మన అడుగులుండాలన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయివేయించి వాటి ద్వారా రక్షిత మంచినీటిని అందించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలకు అంటే ప్రతి గ్రామానికి, గ్రామానికి మధ్య అనుసంధాన రోడ్లు ఉండాలన్నారు. గ్రామీణరోడ్లుఅభివృద్ధి సక్రమంగా ఉంటేనే >>2



### పోలవరం ప్రాజెక్ట్‌పై

## శ్వేత పత్రం విడుదల చేస్తాం

### - మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పోలవరంతో సహా అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో భారీ అవినీతి జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల మంత్రిగా నిమ్మల రామానా యుడు ఆరోపించారు. పోలవరంపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య బాధ్యతలు స్వీకరించారు. కాలువలు డ్రైన్లలో తూటు కాడ తొలగింపు డీసిల్టేషన్ పనులకు సంబంధించిన దస్త్రంపై తొలి సంతకంచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టును పదేళ్లకు వెనక్కి నెట్టిందని ఆరోపించారు సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి క్షేత్ర స్థాయి పర్యటనగా పోలవరం సందర్శించారంటే పోలవరం ప్రాజెక్టుకు ఎంతటి ప్రాధాన్యతను ఇస్తున్నారో తెలుస్తోందని పేర్కొ న్నారు. పోలవరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చేసిన అవినీతిపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తాం. రాష్ట్రంలోని రైతాంగానికి తక్షణ ఉపశ మనం కలిగించేందుకు వీలుగా వివిధ ఏటిగట్లు పటిష్టీకరణ షట్టర్లు గేట్లు వంటివాటి భరమ్మత్తుల నిర్వహణకు అధికారులకు ఆదేశాలిచ్చామని మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో పోలవరం సహా ఇతర ఎత్తి పోతల పథకాలను ముఖ్యమైన నీటి పారుదల ప్రాజెక్టులు అన్నింటినీ ప్రాధాన్యతా ప్రకారం సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మళ్లీ కదిలిన జగన్ ఆస్తుల కేసు



### చార్జిషీట్ల వారీగా పునర్విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్20:** జగన్ అక్రమాస్తుల కేసులపై సిబిఐ కోర్టులో విచారణ మళ్లీ మొదటికొచ్చింది. డిశ్చార్జి పిటీషన్లపై వాదనలు పూర్తికాగా తీర్పు వెలువరించాల్సి ఉండగా సిబిఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ అయ్యి వెళ్లిపోయారు. దీంతో డిశ్చార్జ్ పిటిషన్ల విచారన మళ్లీ మొదటికి వచ్చింది. చార్జిషీట్ల వారీగా డిశ్చార్జి పిటీషన్లపై సిబిఐ కోర్టు శుక్రవారం నుంచి విచారణ జరుపనుంది. సిబిఐ, ఇడి కేసుల్లో జగన్ సహా 130 పిటీషన్లు పదేళ్లుగా విచారణ కొనసాగుతోంది. సిబిఐ కోర్టులో పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జి పిటీషన్లను పరిష్క రించేందుకు గతంలో గడువు విధించినా ప్రయోజనం లేకపోయింది. జగన్ అక్రమాస్తుల కేసులో పెండింగ్‌లో ఉన్న 130కు పైగా డిశ్చార్జి పిటీషన్లపై వాదనలు పూర్తి అయినా తీర్పు వెలువడలేదు. తీర్పు వెలువరించాల్సిన సమయంలో సిబిఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ అయ్యారు. దీంతో డిశ్చార్జి పిటీషన్లపై విచారణ >>2

### పిన్నెల్లి ముందస్తు బెయిల్‌పై

## హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీకి చెందిన మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం వాదనలు ముగిసాయి. తరువాత తీర్పును రిజర్వు చేసినట్లు న్యాయస్థానం ప్రకటించింది. గత నెలలో పాల్వా యిగేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఇవిఎంలు ధ్వంసం చేయడంతోసహా పలు నేరాలకు పాల్పడ్డా రంటూ పోలీసులు ఇసి ఆదేశాలను అనుసరించి కేసులు నమోదు చేసారు. 10 సెక్షన్లుతో ఆయనపై కేసులు నమోదు చేసినట్లు ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ఈ క్రమంలో పిన్నెల్లిఈ కేసుల్లో తనకుముందస్తు బెయిల్ కావా లంటూ హైకోర్టు ఆశ్రయించారు. ఈ కేసులను విచారించిన హైకోర్టు ఆయా కేసులకు సంబంధించి పిన్నెల్లికి అరెస్ట్‌నుంచి తాత్కాలిక రక్షణను కల్పిస్తూ కొన్ని షరతులతో మధ్యంతర ఆదేశాలు ఇచ్చింది. అయితే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. గతంలో ఆయనను అరెస్ట్ చేయవద్దంటూ ఇచ్చిన ఉత్తర్వులను తీర్పువెలువడే దాకా కొనసాగించాలని ఆదేశించింది.



చంద్రబాబు అమరావతి పర్యటనలో ఆయనకు తమ సమస్యలు వివరిస్తున్న మహిళలు

# అమరావతి, పోలవరం

>> కీయాలకు పనికిరాని వ్యక్తి, అర్హతలేని వ్యక్తి సిఎం అయితే రాష్ట్రం ఎంత నష్టపోతుందో గత ఐదేళ్లలో చూశామన్నారు. పోలవరం, అమరావతి ప్రాజెక్టులు వ్యక్తిగత అంశానికి సంబంధించినది కావని, వ్యక్తికి, వర్గానికి, ప్రాంతానికి పరిమితమైనవి కావన్నారు. వాటి ద్వారా సంపద సృష్టి జరిగి ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పెరుగుతాయన్నారు. ప్రజల్ని సాధికారతవైపు నిలబెట్టవచ్చన్నారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం పూర్తయితే రాయలసీమ రతనాలసీమ అవుతుందన్నారు. గత ప్రభుత్వం పోలవరంను గోదావరిలో కలిపిందన్నారు. పోలవరానికి శాపంగా మారిన వ్యక్తి పట్ల, మూర్ఖత్వం వల్ల ఖర్చుకూడా రెట్టింపు అయ్యిందన్నారు.

**త్వరలో శ్వేతపత్రం విడుదల:**

రాజధానిలో ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయని, పైగా ఇష్టానుసారంగా విధ్వంసం చేశారని సిఎం చంద్రబాబు అన్నారు. పైపులు, ఇసుక దొంగతనం చేయటంతోపాటు రోడ్లను తవ్వుకు పోయారన్నారు. ఒక్క భవనాన్ని కూడా పూర్తిచేయలేదన్నారు. రోడ్ల నిర్మాణాలన్నీ సగంలో ఆగిపోయాయని తెలిపారు. కొన్ని భవనాలు 80శాతానికి పైగా పూర్తయ్యాయని తెలిపారు. ఐఎఎస్, ఐపిఎస్, జడ్జీల భవనాలు, మంత్రుల భవనాలు, గెజిటెడ్ అధికారుల, నాన్ గెజిటెడ్ అధికారుల భవనాల నిర్మాణం ప్రారంభించామన్నారు.

ఆ పనులన్నీ అర్ధాంతరంగా నిలిపేశారన్నారు. శ్వేతపత్రం విడుదలచేసి రాజధాని ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు వివరాలన్నీ చెబుతామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రజల్లో కూడా గత ప్రభుత్వం విధ్వసంపై చర్చ జరగాలన్నారు. ఏం చేయాలనే దానిపై అధ్యయనం చేయాల్సి ఉంటుందన్నారు.

**తెలుగుజాతి గర్వంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి:**

తెలుగుజాతి గర్వంగా, గౌరవంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి అని చంద్రబాబు అన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా, కర్నూలును ఆధునిక నగరంగా తయారుచేయాలనుకున్నామని అన్నారు. కేంద్ర 12 విద్యా సంస్థలను ఇచ్చిందని, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, మంగళగిరిలో ఎయిమ్స్, విశాఖలో ఐఐఎం, తాడేపల్లిలో నిట్, ఒంగోలులో ఐఐటి, విజయనగరంలో గిరిజన యూనివర్సిటీత, ఇలా ప్రాంతాల వారీగా నెలకొల్పామన్నారు. కానీ గత ప్రభుత్వం ఏదీ జరగనివ్వలేదన్నారు. ముందకు సాగనివ్వలేదన్నారు. రాజధానిపై ఇష్టారీతిన బురదజల్లారన్నారు. నిత్యం విషప్రచారం చేశారన్నారు. బ్రాండ్ దెబ్బతీయ టానికి ప్రయత్నించారన్నారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అన్నారనితెలిపారు.

స్విస్ ఛాలెంజ్‌లో మోసం అన్నారని తెలిపారు. సింగపూర్ కన్సార్టియంపైనా విషం చిమ్మి తరిమేశారన్నారు. రాష్ట్రానికి మధ్యలో ఉండదేలా ఎక్కడైనా రాజధాని పెట్టండని శివరామకృష్ణ కమిటీ నివేదికలో చెప్పిందన్నారు. దానికి అనుగుణంగానే 12 పార్లమెంట్ స్థానాలు ఒకవైపు, మరో 12 పార్లమెంట్ స్థానాలు ఇంకోవైపు ఉండేలా చూసి గుంటూరు సెంట్రల్‌గా అమరావతిని రాజధానిగా గుర్తించినట్టు చంద్రబాబుతెలిపారు.

# రాజధానికి ఇక శ్రీకారం

>> ప్రణమిల్లారు. భావోద్వేగంతో మోకాళ్ళపై కూర్చొని నమస్కరించారు. గతంలో అక్కడ సేకరించిన మట్టికి పూజలు చేసారు. రాజధాని ప్రాంతంలో సీఎం హోదాలో పర్యటనకు వచ్చిన క్రమంలో పెద్దఎత్తున అమరావతి ప్రాంత రైతులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. జై చంద్రన్న, జై చంద్రబాబు, జై అమరావతి అంటూ నినాదాలతో మారు మ్రోగించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు, అంసపూర్తిగా మిగిలిన అఖిల భారత సర్వీసు అధికారులు. మంత్రులు, న్యాయమూర్తులు గృహసముదాయాలను చంద్రబాబు పరిశీలించారు. సిఎం చంద్రబాబును అనుసరించి పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు దూళిపాళ్ళ నరేంద్ర, కొలికలపూడి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అమరావతి ప్రాంతంలో పర్యటన సందర్భంగా రాజధాని శంకుస్థాపన ప్రాంతానికి వెళ్లిన చంద్రబాబు ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు. గొప్ప సంకల్పంతో నిర్మించ తలపెట్టిన అతిరథ, మహారథులను ఆహ్వానించిన చోట ప్రస్తుతం పాడుబడిన ప్రాంతంగా మారిన పరిస్థితిని చూసానన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మట్టి భద్రపరిచిన ప్రాంతంలో ఆయన మోకరిల్లారు. ప్రజలందరికి వందనం చేసారు. అభివృద్ధికి చిరునామా నిలవాల్సిన ప్రాంతం, దారుణ పరిస్థితుల్లో ఉండటంపై తీవ్ర ఆవేదన చంద్రబాబు కళ్లలో వ్యక్తమైంది.

అనంతరం శంకు సాపన జరిగిన చోటకు వెళ్లి శిలా ఫలకాలను పరిశీలించారు. సిఎం చంద్రబాబు అమరావతి ప్రాంత పర్యటనకు వస్తున్నారని తెలియడంతో పెద్ద సంఖ్యలో మహిళలు. రైతులు ఆయనకు స్వాగతం చెప్పారు. పలు అంశాలను ఆయనకు వివరించారు. మహిళా రైతులకు ఈ సందర్భంగా చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మీ సుదీర్ఘ ఉద్యమ ఫలితమే తిరిగి ప్రజా రాజధానిని నిర్మించుకుంటున్నామన్నారు.

# గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం

>> కదా రవాణా సదుపాయం మెరుగుపడు తుంది. తగినట్లు దారులు లేనందునే ఇంకా పేద ప్రజలు తమ కుటుంబాల్లో వైద్య అవసరతలున్న వారిని మంచాలపైన, ఇతర రీతుల్లో మోసుకుని వస్తున్నారన్నారు. ఇంకా శివారు గ్రామాలకు తగిన రహదారి లేదు. గ్రామాల్లో విద్యుత్తు సరఫరా వ్యవస్థ బాగుండాలన్నారు. గ్రామాలోల నూతన టెక్నాలజీ. అంతర్జాల వ్యవస్థలు మెరుగైన స్థితిలో ఉండాలన్నారు. మనం చేసే ప్రతిపనిని నిర్దేశిత చట్టాలకు అనుగుణంగా, వాటిని దృష్టిలో ఉంచుకొని పాలన ముందుకు సాగాలని. చట్టాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని పనిచేద్దామన్నారు. ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు చోటుండ కూడదన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఉపాధి పనులు పరిధిలో చెల్లింపులు ఆగకూడదన్నారు.

అంతేకాకుండా వివిధ అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండకూడదన్నారు. విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై మరింత ఆసక్తి కలిగించడానికి అధికారులు తగిన విధంగా ప్రదర్శనలు, పోటీలు నిర్వహించాలన్నారు. నేను ఐఎఎస్ అధికారులు, గ్రూప్ సర్వీసుల్లో ఉన్న వారితోనే కాదు, అన్ని స్థాయిల సిబ్బంది కలవిడిగా ఉంటాను. అన్ని అంశాలు తెలుసుకుంటానన్నారు.

# జగన్ ఆస్తుల కేసు

>> మళ్లీ మొదటికి వచ్చింది. గత ఏడాది నవంబరు నుంచి ఒక్కదానిలోనూ తీర్పు వెలువడలేదు. మరోవైపు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ ఎందుకు జాప్యం అవుతోందంటూ గతంలో సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ క్రమంలో విచారణ ఎందుకు జాప్యం అవు తుందో కారణాలు చెప్పాలని సిబిఐని ఆదేశించింది. నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. రాజకీయ కారణాలతో ట్రయల్ ఆలస్యం కాకూడదని ధర్మాసనం పేర్కొంది. అయితే ఆ సమయంలో ట్రయల్ సవ్యంగానే జరుగుతోందని ధర్మాసనానికి సిబిఐ తెలిపింది. సవ్యంగా జరుగుతుందని చెప్పడం కాదని, అఫిడవిట్ ఎందుకు ఫైల్ చేయలేదో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, ధర్మాన ప్రసాదరావు, మోపిదేవి వెంకటరమణ, గీతారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ శ్రీలక్ష్మి, మాజీ ఐఎఎస్ అధికారులు మన్మోహన్‌సింగ్, బిపి ఆచార్య, శామ్యూల్, జి.వెంకట్రామిరెడ్డి పలువురు పారిశ్రామికవేత్తలు దాదాపు 130కు పైగా డిశ్చార్జి పిటీషన్లను దాఖలు చేశారు. 2013వ సంవత్సరం నుంచిదాఖలైన డిశ్చార్జి పిటీషన్లపై విచారణ ఇప్పటి వరకు పూర్తి కాలేదు.



గురువారం ఉండవల్లిలో చంద్రబాబును కలిసిన పురందేశ్వరి, బిజెపి ఎంపి, ఎమ్మెల్యేలు

# చంద్రబాబుతో బిజెపి ఎంపి, ఎమ్మెల్యేల భేటీ

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో ఎపి బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. గురువారం రాత్రి ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో ఆయన్ని కలివారు. సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, ఇతర ఎంపీలు, ఎమ్మెల్యేలు చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని చంద్రబాబు సత్కరించారు.

## స్టూడియోల నిర్మాణానికి సహకరిస్తాం: మంత్రి దుర్గేష్

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో చలనచిత్రరంగ అభివృద్ధికి పూర్తి చర్య లను ఒక నిర్మాణాత్మక కార్యచరణతో చేపడుతు న్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫిశాఖల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సినిమా స్టూడియోలు. రికార్డింగ్ థియేటర్లు నిర్మించేందుకు ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం అవసరమైన రాయితీలు కల్పిస్తోంద న్నారు. రాష్ట్రంలో చలనచిత్రాల చిత్రీకరణకు మంచి లోకేషన్స్ ఉన్నాయన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కందుల దుర్గేష్ గురువారం తనకు సచి వాలయం రెండో బ్లాక్‌లో కేటాయించిన చాంబర్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీలో ఎకో టూరిజం. టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం వంటి వాటిని విస్తృతంగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

పర్యాటక ప్రాంతాలుగా విరాజిల్లాల్సిన ప్రాంతా లను గత ప్రభుత్వం విస్మరించిం దన్నారు. ఎవ్వరైన స్టూడియోలు కట్టుకుంటామని ప్రభుత్వ వారికి స్థలం,. ఇతరంశాల్లో సహకరి స్తోందన్నారు.

## ప్రోటెం స్పీకరుగా గోరంట్ల

>> యర్ ఎమ్మెల్యే కావడంతో ఆయనే ప్రోటెం స్పీకరుగా ఎంపికయ్యారు. బుచ్చయ్య ఈ ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవిని లేదా స్పీకరు పదవిని ఆశించారు. అయితే పార్టీ ఆయనకు ఆ అవకాశం ఇవ్వలేదు. సిఎం చంద్రబాబు ఆదేశా లకు అనుగుణంగా ఆయన ప్రశాంతంగా ఉన్నారు. ఈ నెల21న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావే శాల్లో సిఎం చంద్రబాబుతో ఆయన ఎంఎల్‌ఏల్లో మొట్టమొదటి వారిగా ప్రమాణం చేయిస్తారు.

# నేటి నుంచి అసెంబ్లీ

## రెండు రోజులు సమావేశాలు

**విజయవాడ, జూన్20, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు 21,22 తేదిల్లో జరుగుతున్నాయి. సమావేశాల ప్రారంభం రోజున ఇప్పటికే ప్రోటెం స్పీకరుగా ఎంపికైన బుచ్చయ్య చౌదరి సభను నిర్వహిస్తారు. సభ్యులందరి చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయిస్తారు. మొత్తం 175 మంది సభ్యులున్న శాసనసభలో 164 మంది తెలుగుదేశం, జన సేన, బిజెపిలతో కూడిన సభ్యులున్నారు. వైకాంగ్రెస్ పార్టీకి 11 మంది సభ్యులున్నారు. శాసనసభా నిబంధనలను అనుసరించి కనీసం 18మంది ఎంఎల్‌ఏలుంటేగాని విపక్ష పార్టీలకు ప్రతిపక్షహోదా లభించదు.

అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ప్రతిపక్షహోదా లభించే అవకాశం ఉంది. ఇక సభలో సభ్యుల ప్రమాణ స్వీకారం తరువాత స్పీకరు, డిప్యూటీ స్పీకరు ఎన్నిక జరుగుతుంది. ఇప్పటికే కూటమి స్పీకరు పదవికి అయ్యన్న పాత్రుడిని ప్రకటించింది. డిప్యూటి స్పీకరు అంశం ఈ రాత్రికి తెలవచ్చు. ఈ రెండు పదవులు ఏకగ్రీవంగానే జరుగుతాయి. సంఖ్యాబలం రీత్యా పటిష్టంగా ఉన్న అధికార కూటమి బలపర్చే అభ్యర్థులే స్పీకరు. డిప్యూటీ స్పీకరుగా ఎన్నికయ్యే పూర్తి అవకాశాలున్నాయి.

## ముద్రగడ పేరు మార్పుపై ఎపి ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మ నాభం పేరు మార్పుపై ఎపి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఓడించక పోతే తన పేరు మార్చుకుంటానని ఎన్నికల సమయంలో ముద్రగడ సవాల్ విసిరారు. పవన్ గెలిచిన నేపథ్యంలో తన పేరును మార్చుకుం టానని.. గెజిట్‌దరఖాస్తు పెట్టుకుంటానని తెలి పారు. దరఖాస్తు చేసుకున్నందున పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

# నేడు యోగా డే

>> స్తుండటంతో శ్రీనగర్ యంత్రాంగం మొత్తం అప్రమత్తం అయింది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా జమ్ముకాశ్మీర్‌లో పర్యటిస్తుండటంతో భారీ భద్రతా ఏర్పాట్లుచేసారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఒకసారి శ్రీనగర్‌కు వచ్చిన ప్రధాని ఇపుడు రెండోసారి వచ్చినట్లవుతుంది. మూడోసారి బాధ్యతలు స్వీకరించాక మొదటిసారి అవుతుంది. బిజెపి ఈ ఎన్నికల్లో ఐదుస్థానాల్లో రెండు గెలుచుకుంది. ఈ రెండూ కూడా జమ్ము ప్రాంతం లోనే ఉన్నాయి. ప్రధాన మంత్రి పర్యటన సంద ర్భంగా జమ్ముకాశ్మీర్ పోలీసులు తాత్కాలికంగా రెడ్‌జోన్‌గా డిక్లేర్‌చేసారు. డ్రోన్లు, క్వాడ్‌కాప్టర్లు ఎగురవేతపై నిషేధం ప్రకటించారు. శుక్రవారం యోగా కార్యక్రమం ముగిసేంతవరకూ ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. దాల్‌సరస్సు తీరప్రాంతం లోనే ఉన్న కన్వెన్షన్ సెంటర్‌యోగా కార్యక్రమానికి కేంద్రం కావడం సంతోషంగా ఉందని, 1500 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలుచేయడం సంతోషంగా ఉందని మోడీ చెప్పారు. శ్రీనగర్‌లోజరిగే యోగా కార్యక్రమంలోనే తాను పాల్గొంటానని మోడీ ప్రకటించారు.

## లోక్‌సభ ప్రోటెం స్పీకర్‌గా మెహతాబ్

>> పోటీచేసి మళ్లీగెలిచారు. బిజెడిలో సుదీర్ఘకాలం కొనసాగిన భర్తృహరి ఏడుసార్లు పార్లమెంటుసభ్యునిగా లోక్‌సభలో వ్యవహరిం చారు. సీనియర్ పార్లమెంటేరియన్ కావడం ఇటీవలే ఒడిశాలో బిజెపి మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వం ఏర్పాటుచేయడం వంటి పరిణామాల క్రమంలో మెహతాబ్‌ను ప్రొటెం స్పీకర్‌గా ఎంపికచేయడం కూడా ఆ రాష్ట్రానికి ప్రాధాన్యత నిచ్చినట్లు కనిపిస్తోంది. కాగా లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఈనెల 26వ తేదీ జరుగుతుంది. కొత్తగా ఎన్నికయిన సభ్యులు 24,25 తేదీల్లో ప్రమాణం చేస్తారు. ప్రొటెమ్‌స్పీకర్‌గా మెహతాబ్ నియామకం జరిగినట్లు పార్లమెంటు వ్యవహారాల మంత్రి కిరణ్‌రిజిజు వెల్లడించారు.

# కేజ్రీవాల్‌కు బెయిలు

>> మూర్తి ప్రకటించారు. ఈ మొత్తం కేసులో ఇడి ఆమ్ ఆద్మీపార్టీ చీఫ్‌ను కేంద్రంగా చేసుకుని కేసులో ఇరికించిందని, అందులోనూ ఈ కేసులో అప్రూవర్లుగా మారిన నిందితుల వాంగ్మూలాలను ఆధారంగాచేసుని ఇడి ఈకేసును ముందుకు నడిపిందని కేజ్రీవాల్ న్యాయవాది ఆరోపించారు. ముందు నిందితులుగా నమోదయిన వ్యక్తులు తర్వాత అప్రూవర్లుగా మారి సాక్ష్యాలు చెప్పినంత మాత్రాన వారు సాధువుంగవులు కాలేరని వాదించారు. ఎవరినైతే అరెస్టుచేసారో వారంతా అప్రూవర్లుగా మారితే వారికి బెయిల్ వస్తుందన్న ఆశలు చూపించి కేజ్రీవాల్ పేరును ఛార్జిషీటులో చేర్చారని కేజ్రివాల్ న్యాయవాది వాదనలు వినిపించారు. అంతేకాకుండా ఈకేసునుంచి వారికి విముక్తి లభిస్తుందన్న హామీ కూడా ఇచ్చారన్నారు. వాదనలు విన్న తర్వాత కోర్టు బెయిల్ తీర్పును రిజర్వుచేసింది. చివరకు గురువారం బెయిల్ మంజూరుచేస్తున్నట్లు న్యాయమూర్తి నియాయ్ బిందు ప్రకటించారు. కొంతమంది నిందితులుగా నమోదయిన వ్యక్తులు ఇచ్చిన వాంగ్మూలాలు కేసు విచారణలో ప్రాసిక్యూషన్ విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సౌత్‌గ్రూప్‌నుంచి వందకోట్ల కుంభకోణం జరిగిందనడానికి ఆధారాలు లేవని సాక్ష్యాలు లేవని ఇవన్నీ కేవలం ప్రకటనలు మాత్రమేనని, ఎలాంటి సాక్ష్యాలు లేవని ముఖ్యమంత్రి న్యాయవాది తెలిపారు. అంతే కాకుండా తెలంగాణనుంచి ఈ సౌత్‌గ్రూప్ లాబీ తీవ్రస్థాయిలోపనిచేసిందని, దేశ రాజధానిలో లిక్కర్ లైసెన్సులు సాధించేందుకు ఈ లాబీ తీవ్రంగాపనిచేసిందని కూడా ఇడి ఆరోపణలు చేసింది. అయితే ఇవి కేవలం ప్రకటనలు మాత్రమే నని వీటిని ఆధారాలుగాచూపించలేకపోయిందని అందుకే బెయిల్ మంజూరుచేసిందని కేజ్రీవాల్ న్యాయవాది మీడియాకు తెలిపారు. బెయిల్ బాండ్‌పై సంతకంచేసేందుకు 48 గంటలపాటు స్టేవిధించాలని ఇడి న్యాయస్థానాన్ని కోరింది. దీనివల్ల తీర్పుపై హైకోర్టులో సవాల్‌చేసేందుకు వీలు కలుగుతుందని తెలిపింది. అయినాకూడా ఇడి వాదనను కోర్టు తోసిపుచ్చింది. చివరకు సత్యమే గెలిచిందని ఆప్ మంత్రి అతిషీ పేర్కొన్నారు. ఆప్‌శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. శుక్రవారం జైలునుంచి విడుదలయ్యే కేజ్రీవాల్‌ను ర్యాలీగా తీసుకురావాలని ఇప్పటినుంచే ఆప్‌శ్రేణులు ప్రయత్నాలు ప్రారంభించాయి.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 133324
2nd Prize Rs.7000/- 38408
3rd Prize Rs.3500/-
28914 33760 34220 43477 44843
45610 57156 81265 83992 94857
4th Prize Rs.200/-
0927 1127 2521 4819 5224 7306 8103
8849 8917 9414
5th Prize Rs.100/-
0052 0767 1113 1571 2997 3090 6175
7207 8560 9311
6th Prize Rs.50/-
0223 1191 2380 5221 6588 7663 9073
0354 1301 2611 5321 6599 7749 9450
0380 1331 2665 5453 6756 7892 9495
0387 1408 2834 5565 6764 7935 9563
0514 1441 2971 5572 6876 8011 9672
0543 1471 3063 5619 6928 8104 9722
0601 1613 3141 5672 6944 8137 9723
0655 1760 3159 5821 6998 8228 9866
0712 1799 3405 5895 7084 8383 9932
0766 1856 3634 5979 7255 8602 9934
0812 1888 4090 5982 7351 8708
0920 2048 4674 6159 7407 8711
0945 2180 4779 6283 7447 8750
0999 2214 4890 6443 7450 8859
1188 2347 5048 6517 7587 8874

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 316452
2nd Prize Rs.7000/- 03983
3rd Prize Rs.3500/-
19510 20440 22332 30101 38145
46669 55087 75539 90630 99886
4th Prize Rs.200/-
0634 0838 1054 2573 6294 6324 6501
6781 8860 9976
5th Prize Rs.100/-
0892 1640 2569 3029 3356 3667 3733
3911 6886 8575
6th Prize Rs.50/-
0106 1646 2907 4576 6401 7461 8834
0219 1673 2917 4655 6430 7503 8889
0274 1805 2951 4690 6507 7529 8891
0340 1885 2976 4725 6602 7566 9031
0633 1978 3067 4737 6775 7773 9418
0658 2075 3240 4937 6793 7791 9423
0669 2168 3259 5148 6871 8009 9543
0817 2226 3512 5461 6948 8166 9603
0822 2372 3593 5574 7047 8355 9828
0988 2469 3702 5776 7058 8380 9957
0997 2478 3868 5809 7103 8402
1299 2510 3926 5820 7137 8555
1405 2719 3953 5859 7226 8742
1532 2806 3989 5922 7298 8770
1602 2837 4311 6089 7321 8824

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:20/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 452815
2nd Prize Rs.7000/- 16392
3rd Prize Rs.3500/-
32969 35739 35954 51026 51454
58990 76068 79916 81831 85919
4th Prize Rs.200/-
0706 1829 4703 6469 6968 7031 7376
7848 8196 8751
5th Prize Rs.100/-
0833 1923 3265 4561 4575 5640 6507
8416 9769 9872
6th Prize Rs.50/-
0035 1975 3275 4563 6344 8228 9121
0346 1988 3433 5006 6564 8476 9263
0675 2217 3465 5072 6755 8534 9287
0773 2371 3511 5225 6898 8570 9509
0849 2377 3581 5240 6938 8572 9717
0864 2433 3665 5381 6989 8635 9867
0880 2710 3765 5441 7067 8662 9873
0993 2833 3914 5490 7075 8682 9877
1181 2839 3933 5546 7080 8742 9909
1552 3006 3968 5827 7128 8816 9944
1578 3038 4094 5848 7213 8831
1604 3074 4255 5855 7666 8870
1654 3123 4292 5901 7764 8981
1676 3219 4335 5956 7843 9040
1716 3221 4464 6158 8014 9089

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 861348
2nd Prize Rs.7000/- 49315
3rd Prize Rs.3500/-
10973 12349 12839 23515 37372
44002 74584 89840 92800 94747
4th Prize Rs.200/-
0672 1521 1698 2029 2109 5882 6223
6358 6672 9243
5th Prize Rs.100/-
0549 1460 1518 2336 3378 3925 5784
6935 8856 8861
6th Prize Rs.50/-
0151 1864 3215 4677 6076 8141 9233
0168 2105 3326 4709 6228 8266 9241
0360 2167 3519 4738 6417 8278 9330
0620 2199 3667 4868 6444 8516 9338
0774 2321 3725 4923 6977 8535 9359
0918 2650 3893 5097 7047 8601 9715
0959 2680 3998 5156 7060 8656 9731
0982 2774 4009 5200 7090 8792 9902
1108 2815 4010 5506 7384 8877 9938
1166 2844 4102 5526 7468 8885 9948
1462 2893 4190 5682 7524 8998
1499 3001 4215 5812 7849 9014
1541 3050 4329 5902 7895 9052
1598 3055 4394 5981 7917 9080
1800 3203 4632 6019 7924 9180

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 593169
2nd Prize Rs.7000/- 16705
3rd Prize Rs.3500/-
32666 46175 51238 51559 64615
74194 78522 86918 87084 97251
4th Prize Rs.200/-
2740 3524 3658 4031 4722 4892 5627
6430 7258 9540
5th Prize Rs.100/-
2014 3014 4633 4924 5064 5071 5165
8852 8950 9348
6th Prize Rs.50/-
0006 1588 2875 4522 6013 7513 9003
0014 1692 2996 4531 6060 7514 9028
0152 1706 3069 4568 6237 7530 9036
0371 1851 3091 4821 6580 7583 9229
0419 1920 3207 4909 6714 7729 9245
0594 1934 3254 4925 6754 7865 9461
0611 2027 3324 4948 6755 8201 9527
0766 2131 3331 5110 6853 8346 9654
1142 2181 3361 5304 6854 8417 9872
1182 2262 3637 5390 6920 8543 9878
1189 2399 3778 5525 6945 8565
1229 2472 4009 5678 7030 8753
1457 2496 4022 5723 7199 8820
1533 2549 4468 5772 7418 8957
1542 2697 4504 5835 7469 8985

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 262980
2nd Prize Rs.7000/- 14840
3rd Prize Rs.3500/-
08796 15130 29361 29691 31317
32843 48990 72199 84948 85314
4th Prize Rs.200/-
1598 1739 1980 2578 3200 6644 8257
8713 9534 9573
5th Prize Rs.100/-
0128 1238 2536 3098 3545 4429 6078
6760 7199 9941
6th Prize Rs.50/-
0030 2306 3664 5721 6447 7895 9330
0188 2512 3792 5828 6558 7935 9373
0255 2565 3833 5844 6633 8014 9519
0368 2664 3889 5861 6676 8097 9604
0385 2826 3991 5866 6735 8189 9607
0405 2964 4010 5897 6750 8267 9613
0468 3003 4066 5949 6882 8459 9741
0479 3037 4071 6005 6908 8461 9806
0738 3091 4308 6025 6925 8546 9964
1004 3094 4612 6042 7107 8643 9991
1234 3239 4643 6060 7216 8655
1239 3327 4814 6213 7370 9082
1856 3422 4969 6237 7548 9113
2170 3532 5159 6246 7564 9125
2269 3594 5430 6290 7843 9171

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 739619
2nd Prize Rs.7000/- 52118
3rd Prize Rs.3500/-
09089 10110 42643 56320 72671
72916 74525 75080 89464 92920
4th Prize Rs.200/-
1942 1957 2727 4373 4997 5781 7782
8354 8417 8699
5th Prize Rs.100/-
0400 1501 3049 3817 4419 4438 4566
6760 8957 9819
6th Prize Rs.50/-
0052 2078 3658 4350 6233 7702 9174
0063 2092 3744 4554 6337 7774 9279
0093 2272 3840 4563 6395 7894 9349
0191 2485 3945 4578 6486 7937 9665
0202 2659 4009 4624 6727 7943 9729
0272 2720 4041 4668 7146 8043 9782
0301 2812 4092 4790 7184 8168 9845
1136 2855 4097 4901 7307 8192 9880
1185 2874 4143 5102 7330 8361 9918
1199 3164 4188 5506 7366 8694 9978
1288 3229 4230 5949 7370 8790
1644 3470 4243 5950 7417 8801
1754 3513 4268 5967 7548 8902
1866 3550 4286 6009 7583 8990
1875 3651 4336 6158 7662 9156

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 173947
2nd Prize Rs.7000/- 98235
3rd Prize Rs.3500/-
08223 09109 28121 31048 34374
36704 47287 50808 89307 97066
4th Prize Rs.200/-
0519 0522 0605 1381 2291 2704 4744
5059 7566 9241
5th Prize Rs.100/-
0737 0975 2186 2317 2671 2683 6407
6922 7504 7630
6th Prize Rs.50/-
0085 1194 3208 4469 6501 7879 9057
0102 1260 3313 4707 6568 7885 9059
0142 1471 3389 4709 6571 7975 9073
0254 1493 3594 4735 6630 8099 9161
0297 1558 3687 4818 6763 8179 9246
0304 1735 3771 4840 6834 8241 9290
0531 2351 3779 5112 6890 8305 9324
0676 2519 3831 5123 6963 8341 9534
0946 2530 3978 5511 7227 8388 9698
0961 2596 4076 5581 7355 8536 9971
0976 2744 4099 5769 7459 8666
1017 2812 4152 5938 7542 8667
1099 2957 4256 6181 7546 8878
1138 3083 4357 6258 7589 8924
1179 3140 4426 6322 7871 9045

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 924614
2nd Prize Rs.7000/- 45915
3rd Prize Rs.3500/-
17116 17940 33996 48493 55299
55642 58187 60664 90648 92747
4th Prize Rs.200/-
0049 1488 2244 2636 3388 5328 6676
7847 8180 9273
5th Prize Rs.100/-
0260 1830 3074 3448 3664 3958 4322
5150 7097 8015
6th Prize Rs.50/-
0192 1726 2926 4195 6152 7886 9132
0266 1816 2949 4295 6241 7991 9176
0274 1835 3198 4421 6549 8104 9215
0394 2010 3253 4547 6558 8156 9471
0421 2126 3333 4832 6722 8275 9654
0558 2257 3381 5023 6725 8534 9658
0622 2262 3504 5035 6799 8627 9738
0656 2291 3655 5107 6829 8687 9796
1064 2406 3837 5273 7173 8707 9912
1100 2482 3960 5279 7205 8721 9922
1385 2529 4001 5536 7297 8811
1546 2657 4019 5630 7567 8853
1550 2688 4055 5958 7636 8892
1554 2796 4125 5987 7683 8915
1685 2916 4157 6083 7762 9070

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 842765
2nd Prize Rs.7000/- 67390
3rd Prize Rs.3500/-
00015 07112 20642 43363 56200
70975 73590 75265 76461 98487
4th Prize Rs.200/-
2352 3036 3935 4103 5388 5572 5644
8996 9299 9307
5th Prize Rs.100/-
0682 2589 2983 4514 5610 5840 6526
7011 8029 8367
6th Prize Rs.50/-
0034 1606 3538 5233 6809 7675 9172
0291 1616 3549 5349 6840 7765 9200
0353 1864 3555 5438 6951 8012 9263
0400 2008 3798 5587 7072 8014 9395
0433 2014 4032 5606 7136 8334 9513
0603 2027 4091 5656 7146 8588 9533
0635 2234 4124 5832 7168 8611 9701
0741 2399 4643 5887 7221 8631 9766
0777 2476 4674 5935 7272 8749 9802
0812 2832 4713 5948 7422 8791 9878
0967 2977 4726 6090 7443 8861
1046 3059 5012 6236 7548 8950
1090 3365 5146 6479 7551 9048
1283 3372 5157 6696 7659 9067
1551 3391 5213 6746 7670 9143

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 574501
2nd Prize Rs.7000/- 41547
3rd Prize Rs.3500/-
17557 28529 39713 52120 52687
63515 63816 74918 85103 96647
4th Prize Rs.200/-
2003 5495 5510 6459 6948 7457 8306
8364 8501 9998
5th Prize Rs.100/-
0166 0379 2147 3324 3844 4363 5524
7611 8274 8616
6th Prize Rs.50/-
0113 1050 2453 3949 5700 6730 8717
0342 1075 2510 3979 5716 6858 8764
0370 1195 2578 4164 5734 7119 8852
0395 1393 2579 4236 5907 7304 8920
0429 1411 2738 4290 5935 7536 9195
0500 1507 2983 4393 5972 7589 9511
0569 1603 3002 4669 6183 7690 9518
0607 1652 3352 4842 6237 7700 9533
0644 1855 3357 4907 6259 7934 9735
0716 1894 3591 4988 6341 8056 9770
0731 1914 3704 5088 6365 8073
0822 2186 3736 5094 6479 8278
0840 2238 3803 5163 6540 8325
0876 2252 3837 5176 6579 8586
0926 2363 3933 5505 6602 8674

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 816826
2nd Prize Rs.7000/- 62149
3rd Prize Rs.3500/-
16288 27551 38584 49101 51892
62799 73165 73741 84752 95358
4th Prize Rs.200/-
0100 0151 2198 2928 3584 4261 5973
6558 7840 9295
5th Prize Rs.100/-
0875 0956 1296 1879 3520 5011 5589
7021 8043 9542
6th Prize Rs.50/-
0090 1525 2947 4867 6216 7648 9338
0113 1632 3226 4977 6400 7741 9377
0284 1646 3288 5049 6436 7910 9393
0297 1673 3367 5162 6480 8040 9501
0469 1705 3535 5477 6548 8218 9565
0678 1999 3638 5497 6798 8272 9573
0727 2175 3658 5505 6963 8362 9599
0844 2473 3912 5543 7008 8379 9780
0891 2730 3933 5583 7034 8590 9893
1006 2755 3973 5638 7222 8632 9967
1121 2771 4052 5707 7240 9055
1271 2796 4141 5838 7249 9070
1433 2798 4543 6067 7563 9313
1441 2860 4625 6086 7567 9326
1447 2875 4849 6185 7583 9330

## వారం - వర్జ్యం

తేది : 21-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి ఉ.7.32,
జ్యేష్ఠ, సా.6.18,
వర్జ్యం రా.2.10-3.45,
దు.ఉ.8.20-9.13, 2) మ.12.43-1.36,
శుభ సమయం : ఉ.9.15-9.40,
సా.5.30-6.20
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఆరోగ్య, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం:** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. బాకీలు వసూలవుతాయి. పనులలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఋణ బాధలు తొలగుతాయి.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. అనుకోని అతిథుల కలయిక ఆహ్వానాలు

**కన్య :** ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**తుల :** వివాహ, ఉద్యోగ యత్నాలలో పురోగతి సాధిస్తారు. ఆర్థిక లాభాలు అందుతాయి.

**వృశ్చికం:** దూరప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించు కుంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ముందంజ వుంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**మకరం:** కొత్త పెట్టుబడులకు అనుకూలమైనకాలం. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** మిత్రుల సహకారంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ఊరట చెందుతారు. నూతన వస్తు, వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## పదవీ విరమణ తరువాత ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రాజీనామా చేయాలి

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వరంగ శాఖల్లో పదవి విరమణ చేసిన తరువాత ఎక్స్‌టెన్షన్‌పై అదే విభాగాల్లో పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు.వారంతా వెంటనే తమ పదవులకు రాజీనామా చేసివెళ్ళి పోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించారు.ఆ మేరకు ఆయన అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలుజేసారు.వీరందరిని విధులనుంచి తొలిగించాలని సాధారణ పరిపాలన విభాగం(జీఎడీ) నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా సీఎస్ ఆదేశాలు జారీ చేసారు.ఏయే డిపార్ట్‌మెంట్‌లో పదవి విరమణ తరువాత ఎంత మంది ఉద్యోగులు తిరిగి పనిచేస్తున్నారో వారి జాబితాను తమకు పంపించాలన్నారు. ఆయా ఉద్యోగులు రాజీనామాలు చేసి ఈ నెల 24వ తేదినాటికి జీఏడి పంపించాలన్నారు.ఈ రాజీనామాలన్ని వెంటనే ఆమోదించబడతాయని స్పష్టం చేసారు.ఆయా విభాగాల్లో ఎవ్వరైన ఉద్యోగి రిటైర్ అయితే ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించి కొత్త ప్రభుత్వం తరువాత నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పలు విభాగంలో ఎక్స్‌టెన్షన్‌పై ఉన్నతాధికారులు తమకు తాము రాజీనామా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అటువంటి వారిని రాజీనామా చేయాలని ఉత్తర్వులు చేసింది.

## నా సర్వస్వం భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు: సిఎం చంద్రబాబు పోస్ట్

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు తన సతీమణి నారా భువనేశ్వరికి గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'ఎల్లప్పుడూ మద్దతుగా, బలంగా, చీకటి రోజుల్లో కూడా ఎల్లపుడూ నవ్వుతూ ఉంటుంది' అని పేర్కొన్నారు. ప్రజలకుసేవ చేయాలనే నా అభిరుచిని కొనసాగించేందుకు ఎల్లప్పుడూ ఆమెకు 100 శాతం మద్దతు నిస్తానని తెలిపారు. నా సర్వస్వం భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు' అంటూ సిఎం చంద్రబాబు నాయుడు చేసిన పోస్ట్ వైరల్‌గామారింది.



# నగరంలో భారీ అగ్ని ప్రమాదం

### 14 ఇండ్లు దగ్ధం, దివ్యాంగ బాలిక మృతి స్పందించిన మంత్రి నారాయణ, బాధితులకు ఆర్థిక సహాయం

**నెల్లూరు క్రైం, జూన్ 20, ప్రభాతవార** నెల్లూరు నగరంలోని రంగనాయకులపేట రైల్వే గేటు సమీపంలో ఉన్న బర్మా సెల్ గుంట ప్రాంతంలో గురువారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మధ్యాహ్నం సమయంలో ఒక ఇంట్లో ఏర్పడిన మంటలు బాధితులు తేరుకునే లేపే చట్టు పక్కల ప్రమాదంలో 14 ఇల్లు అందులోని సామాన్లు పూర్తిగా బుగ్గిపాలైంది. ఈ ప్రమాదంలో అందరిలా తప్పించుకోలేక 13 ఏళ్ల దివ్యాంగ బాలిక మంటల్లో చిక్కుకుని మరణించింది. ఈ సంఘటనతో బాలిక కుటుంబ సభ్యులతో పాటు స్థానికులకు సైతం విషాదంలో ముంచి వేసింది. మరికొందరు గాయాల పాలయ్యారు. అత్యంత నిరుపేదలు నివసిస్తున్న ఆ ప్రాంతంలో ఎక్కువగా పూరి గుడిసెలే ఉన్నాయి. అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందనే పూర్తి ఆధారాలు అందలేదు. అయితే ఒక ఇంట్లో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ వల్లనే మంటలు వచ్చి ఇతర ఇళ్లకు ఉంచాయని అధికారులు ప్రాథమిక నివారణకు వచ్చారు. అయితే ఈ అగ్ని ప్రమాదంలో కొన్ని ఇళ్లలో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలాయని, ప్రమాదం మరింత పెరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అగ్ని ప్రమాద సంఘటన సమాచారం అందిన వవెంటనే జిల్లా అగ్నిమాపక సిబ్బంది, నవాబుపేట పోలీస్ స్టేషన్ సిఐ బాబి, ఇతర సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని తీవ్ర స్థాయిలో శ్రమించి మంటలను అదుపు లోకి తీసు కొచ్చారు. ఈ అగ్ని ప్రమాద సంఘటనలో ఇళ్లతో పాటు ఇంట్లో ఉన్న ఇతర సామాన్లు, నగదు పూర్తిగా మంటల్లో కాలిపోయి బూడిదపడడంతో బాధితులు కట్టుబట్టలతో మిగలడం అత్యంత బాధాకరం. రోజు కూలీ పనులు చేసుకుని బతికే వారు ఇక్కడ గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. ఒక్కసారిగా ఎగిసి పడిన మంటల వలన ఇంట్లోని వస్తువులను బయటికి తీసుకొచ్చే సమయం లేక తమ కష్టార్జితం మంటలు బూడిదవుతుంటే విషాద వదనంతో నిలబడి చూస్తున్నారు తప్ప ఏమిచేయలేక పోయారు. నెల్లూరు నగరంలో భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో దివ్యాంగురాలు మృతి చెందడం పై నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల్ని అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. తక్షణ సహాయం కింద బాధితులకి తన సొంత నిధుల కింద ప్రతి ఇంటికి రూ. 15 వేలు అందచేస్తున్నట్లు నారాయణ ప్రకటించారు. చనిపోయిన దివ్యాంగురాలికి రూ. 50 వేలు అందజేశారు. సంఘటన గురించి తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ హరినారాయణలు ప్రమాద స్థలంకు చేరుకుని బాధితులను పరామర్శించారు. అనంతరం మంత్రి నారాయణ ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని అబ్దుల్ అజీజ్ బాధిత కుటుంబాలకు అందజేశారు. కలెక్టర్ హరినారాయణ మాట్లాడుతూ అగ్ని ప్రమాద సంఘటన బాధాకరమని, ఈ సంఘటనలో కోల్పోయిన వారికి, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా త్వరలోనే తగిన సహాయం అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, టిడిపి మహిళా నేత తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, మామిడాల మధు, ఇక్బాల్, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు



**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' బృందం ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు, సేవలు అందిస్తూ, పేదలకు అండగా ఉంటూ ముందుకు సాగుతున్న భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రజలంతా చైతన్యం పొందారని నిజాన్ని గెలిపించారని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో 'నిజం గెలవాలి' కోఆర్డినేటర్, శాసన మండలి సభ్యుడు అనురాధ, కో కోఆర్డినేటర్ వాలంటీర్ల ఇన్‌చార్జి రవి నాయుడు, మీడియా కోఆరినడనేటర్ జస్వంత్ కాసరనేని, టీం సభ్యులు శ్రీధర్, రంజిత్, బాబి, విజయ్, పత్తిపాటి శ్రీనివాస్, ప్రణీత్, వంశీతోపాటు టిడిపి రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి రమణ, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్య ప్రకాష్ తదితరులున్నారు.

# రెవెన్యూ సేవల్లో ప్రజల భాగస్వామ్యం పెంపొందించి వారికి చేరువ చేస్తాం

### - మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనగాని సత్యప్రసాద్



**విజయవాడ జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రెవెన్యూ శాఖ సేవలు విషయంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి రెవెన్యూ శాఖను మరింత చేరువ చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో వేదపండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర రెవెన్యూ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందించే వివిధ రకాల సేవలను మరింత పారదర్శకంగా అమలు చేసి రాష్ట్ర రెవెన్యూ శాఖను దేశినికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేయనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం భూముల రీసర్వేలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేగాక రెవెన్యూ శాఖలో జవాబు దారీ తనాన్ని పెంపొందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రం త్వరలో రెవెన్యూ సిబ్బందికి శిక్షణకై ప్రత్యేక అకాడమీనీ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. వివిధ రకాల సర్టిఫికెట్లకై ప్రజలు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుంగా నిర్ణీత కాలవ్యవధిలో సర్టిఫికెట్ల జారీకి తగిన కార్యచరణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. భూరికార్డుల్లో ఎవరికి వారు నచ్చిన విధంగా మార్పులు చేర్పులకు అవకాశం లేకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీలో రెవెన్యూ రికార్డుల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోర్టు కేసుల సమర్థ నిర్వహణకు అన్లైన్ రెవెన్యూ కోర్టు విధానాన్ని తీసుకు రానున్నట్టు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెవెర్యూ శాఖ ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగై సేవలు సకాలంలో అందించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధశాఖ మంత్రి గొట్టి పాటి రవి కుమార్ ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి. సాయిప్రసాద్ అజయ్ జైన్ రెవెన్యూ శాఖకు చెందిన ప్రభాకర్ రెడ్డి స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన రవికుమార్ ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇంకా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని మంత్రకి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జులైలో షార్ నుంచి ఎస్‌ఎస్‌ఎల్‌వి-డి3 రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జూన్ 20 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం లక్ష్యంగా రూపొందించిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ వచ్చే నెలలో రివ్వున దూసుకెళ్లనుంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇది ఇస్రో రూపొందించిన రాకెట్లలో 6వ రకం రాకెట్. గతంలో రెండుమార్లు ఈ తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. 2022 ఆగస్టులో మొదటి ప్రయోగం విఫలం కాగా, 2023 ఫిబ్రవరిలో జరిగిన రెండవ ప్రయోగం విజయవంతమైంది. అప్పట్లో మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. ఇప్పుడు మూడవ రాకెట్‌ను అభివృద్ధి కారకంగా నిర్మించారు. ఇకపై కమర్షియల్ రాకెట్లను నిర్మించి ప్రయోగించనున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఎస్ఎస్ఎల్‌వి-డి3 రాకెట్‌ను నిర్మించి సిద్ధంగా ఉంచారు. శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న రాకెట్ ప్రయోగాలలో ఇది మొదట్లో ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.



ఇస్రో ప్రయోగించనున్న ఎస్ఎస్ఎల్‌వి-డి3 రాకెట్

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పవన్

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి ప్రజాక్షేత్రంలో స్థానిక సంస్థల ప్రతినిదిగా, చట్ట సభల సభ్యురాలిగా, గవర్నర్‌గా, మన దేశ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఎదిగిన క్రమం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ద్రౌపది ముర్ముకు సంపూర్ణ ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇవ్వాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## చంద్రన్న పాలనలోనే కార్మికుల సంక్షేమం సాధ్యం

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి - వాసంశెట్టి సుభాష్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రన్న పాలలోనే కార్మికుల హక్కుక పరిరక్షణ మరియు వారి సంక్షేమం అనేది సాధ్యమవుతుందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ మరియు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రిగా వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 7.50 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాక్ లో రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ మరియు ఇన్సూరెన్సు మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గత ప్రభుత్వంలో హయాంలో అమల్లోవున్న వైయస్సార్ బీమా పథకం పేరును చంద్రన్న బీమా పథకంగా మార్చే ఫైల్ పై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించి ఇసుక పాలసీ విధానం వల్ల నిర్మాణ రంగం కుదేలు అయిందని ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు పనుల్లేక ఎన్నో సమస్యలను ఎదుర్కోవడం జరిగిందన్నారు. కార్మికుల సంక్షేమం విషమంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. నవరత్నాల పథకాలు అమలు పేరుతో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన 13 రకాల పథకాల అమలును గత ప్రభుత్వం నిలుపుదల చేసిందన్నారు. కార్మిక శాఖకు సెస్సు రూపేణా వచ్చిన రూ.3000 కోట్ల పూర్తిగా పక్కదారి పట్టించడం జరిగిందన్నారు. కార్మిక బీమా పథకం కింద గతంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు హయాంలో రూ.2.55 కోట్ల బీమా సొమ్మును చెల్లిస్తే, గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.1.25 కోట్లను మాత్రమే చెల్లించడం జరిగిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి తిరుపతి మరియు విజయవాడలో వున్న ఈ ఎస్ ఐ ఆసుపత్రులను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, 238 పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నా భర్తీ చేయకుండా ఈ ఎస్ ఐ ఆసుపత్రులను గాలికి వదిలేసిందని విమర్శించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో కూడా గత ప్రభుత్వం పూర్తిగా అశ్రద్ధ వహించిందని, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు తమ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఉన్న గట్టి నమ్మకంతో కార్మిక శాఖ మంత్రి బాధ్యతలు తనకు అప్పగించారని, నమ్మకం ఒమ్ముకాకుండా చేస్తానన్నారు.

## గురుదక్షిణామూర్తికి భక్తిశ్రద్ధలతో పూజలు

### - విశేషసంఖ్యలో హాజరైన భక్తులు

**శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తితో మొక్కుకున్నారు.ఈ నేపథ్యంలో కర్నాల వీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివార దేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో



వస్తారు. ఉభయ దారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతావటం జరివి ంచారు. అంతే కాక గురు వారం షోడ షాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు, పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఎఇఒ సతీష్‌మాలిక్,, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సుదర్శనం, సూపరింటెండెంట్ నాగభూషణం స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# తిరుమల సమాచారం

## ముత్యపుకవచంలో మలయప్ప అభయం



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులైన శ్రీదేవిభూదేవిసమేత మలయప్పకు జరుగుతున్న జ్యేష్టాభిషేకాల్లో గురువారం మధ్యాహ్నం ముత్యపుకవచంలో అమ్మవార్లు స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం సంపంగి ప్రాకారంలోని కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం, అభిదేయక అబిషేకం నిర్వహించారు. సాయంత్రం ముత్యపు కవచంలో ఉభయనాంచారులతో స్వామివారు దర్శనం ఇచ్చారు. ఏడాదిలో ఒకసారి మాత్రమే ముత్యపుకవచం ధరించి అభయమివ్వడం ప్రాధాన్యత. ఈ కార్యక్రమంలో పెద్దజీయం "స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి ,భక్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ఇఒ శ్యామలరావు ఆగ్రహం

### - సంబంధిత ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్ నోటీసు



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ తిరుమలలో భాగంగా పుణ్యక్షేత్రం సప్తగిరులపై పారిశుధ్యం రోజురోజుకూ అధ్వాన్నంగా తయారైందనడానికి స్వయంగా టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు తనిఖీల్లో గుర్తించడం ఆయనకు ఆగ్రహం తెప్పించింది. టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామల రావు నాలుగురోజులుగా వరుసగా కొండపై సుడిగాలిపర్యటన చేస్తూ అన్ని విభాగాలపై పట్టు పెంచుకుంటున్నారు. గురువారం ఉదయం తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీతో క్యూలైన్లు నారాయణగిరి ఉద్యానవనాల వరకు వ్యాపిస్తే సౌకర్యాలపై, పారివుధ్యంపై క్యూలైన్లను తనిఖీ చేశారు. జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహ కిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, సిపివిర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి తనిఖీల్లో క్యూలైన్లలో అధ్వాన్న పారిశుధ్యం కనుగొన్నారు.

షెడ్ల ప్రాంతంలో చెత్తచెదారం పడి అపరిశుభ్రంగా వుండటంతో పారిశుధ్యం లోపించిందని గుర్తించారు. వెంటనే సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్ నోటీసు జారీచేయాలని ఆదేశించారు. వరుస తనిఖీలతో హడలిపోతున్న క్రిందిస్థాయి సిబ్బంది గురువారం నాటి పరిస్థితితో నెలాఖరులోపు ఎవరిపై వేటు పడుతుందనేది సర్వత్రా ఆందోళనకరంగా మారింది.

## నడకదారి భక్తులకు టోకెన్ స్కాన్‌చేస్తేనే దర్శనం

### - శ్రీవారిమెట్టుమార్గంలో 1,200మెట్లవద్ద స్కానింగ్

**తిరుమల,జూన్ 20ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులు కాలి నడకన తిరుమలకు చేరుకునేవాళ్ళు ఇకపై టోకెన్లు స్కానింగ్ చేస్తేనే దర్శనానికి అనుమతినిస్తామని టిటిడి వెల్లడించింది. నడకమార్గాల్లో ఒకటైన శ్రీవారిమెట్టు మార్గంలో వస్తున్న భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లు 1,200 మెట్ల వద్ద జారీచేస్తారు. ఈ టోకెన్‌ను అక్కడే భక్తులు తమ ఫోటో గుర్తింపుతో వేలిముద్రవేసి స్కాన్ చేసుకోవాలి. లేకుంటే ఆ టోకెన్లు చెల్లుబాటు కావు. భక్తులు కూడా దర్శనానికి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనికి అనుమతించరు. భక్తులు టోకెన్లు స్కాన్‌చేసుకుని దర్శనానికి రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.



## ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుదాం

### - జలాశయాలపై నూతన ఇఒ శ్యామలరావు సమీక్ష

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో వెలసిన కలియుగవైకుంఠమ్ తిరుమలలో రుతపవనాలు, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 1996,2004,2005, 2015,2021 సంవత్సరాల్లో కురిసిన భారీ వర్షాలకు బండరాళ్ళుకూలి ఘాట్‌రోడ్లు దెబ్బతినడం, తదనంతరం చేపట్టిన అభివృద్ధి పనులపై ఆరా తీశారు. గురువారం ఉదయం తిరుమలలోని గోకులం అతిదిగృహంలో జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, సిపివిర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు. తిరుమలకు తాగునీటి సమస్యపరిష్కారానికి కల్యాణిడ్యామ్, తిరుమలలో ఐదు జలాశయాల పరిస్థితులు తెలుసుకున్నారు. కొనుగోళ్ళు, గిడ్డంగులపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సమీక్షలో టిటిడి ఇంజనీరింగ్, మార్కెటింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిచెందాలి

### - చంద్రబాబుకు మరింతశక్తిని ప్రసాదించాలని వేడుకున్నా: మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మంచిపరిపాలన సాగించే శక్తిని ప్రసాదించాలని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. గత ఐదేళ్ళలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, కుంటు పడిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచి జరుగుతుందని అన్నారు. గనులు, ఎక్సైజ్‌శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారిగా కుటుంబంతో కలసి గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయ అధికారులు ఏర్పాట్లుచేసి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

### తెలంగాణా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలి : రాజువెన్‌రెడ్డి

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం అభివృద్ధిపరంగా మరింత ముందు కెళుతుందని మున్సిపల్ ఛైర్మన్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజువెన్‌రెడ్డి తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి ప్రజలకు అంతా మంచిజరగాలని ఆకాంక్షించారు. కుటుంబంతో కలసి గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయ అధికారులు ఏర్పాట్లుచేసి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు.

-థామస్ జెఫర్‌సన్

# ఆదాయం మత్తులో ప్రభుత్వాలు!


రాజకీయాలకు అతీతంగా మహాత్మాగాంధీని అందరూ గౌరవించేవారే, ఆదరించేవారే, ఆరాధించేవారే. ఆయన జయంతులు, వర్ధంతులు క్రమం తప్పకుండా చేసుకుంటూనే ఉన్నాం. ఆయన ఇచ్చిన సందేశాలను పదేపదే వల్లిస్తూనే ఉంటాం. కానీ మహాత్ముడు జాతికి ఇచ్చిన అమృత సందేశం మద్యనిషేధాన్ని మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. మనం ఆదాయం ఆశలోపడి మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. మానవజాతిని పట్టి పీడిస్తున్న మద్యం రక్కసిని పారద్రోలేవిషయంలో ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. దాదాపు అందరూ ఆతానులోని ముక్కలేనని రుజువు చేసుకుంటున్నారు. మద్యనిషేధం అనేది అధికార పార్టీలో ఉన్నవారిని ఇబ్బందిపెట్టేందుకు ఒక నినాదంగా ఉపయోగించుకుంటున్నారు. ఇలా మద్యనిషేధంపై ప్రజలను కూడగట్టి ఉద్యమం చేసినవారే అధికారంలోకిరాగానే ఏరుదాటాక తెప్పతగలేసినట్లు వ్యవహరిస్తున్నారు. మద్యం అనేది ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయాల్లో ఒకటిగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో సంపూర్ణ మద్యనిషేధం విధించడం సాధ్యం కాదనేది ఆర్థిక నిపుణుల వాదన. అది నిజమే కావొచ్చు. ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. మద్యంవల్ల జరుగుతున్న కష్టనష్టాలను పరిశీలిస్తే ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను మనసుపెట్టి చూస్తే ఎంతటి కఠిన దురదృష్టపు పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నామో స్పష్టమవుతుంది. తాజాగా నిన్న బుధవారం తమిళనాడు కల్లకుర్చి జిల్లాలో కరుమాపురం గ్రామంలో కల్తీసారా తాగి ముప్పైఏడు మందికిపైగా మరణించగా మరో నలభైమంది వరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అందులో ఇరవై మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలే వెల్లడిస్తున్నాయి. సారా తాగగానే వాంతులు, విరేచనాలు మొదలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. అధికారికంగా అందిన సమాచారం మేరకు దాదాపు వందమందికిపైగా అస్వస్థతకు గురైనట్లు చెప్తున్నారు. వీరంతా రోజువారీ దినసరి కూలీలే. అందులోనూ మహిళలు కూడా ఉన్నారు. సంఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సిబి సిఐడికి దర్యాప్తునకు ఆదేశించారు. ఇప్పటికీ ఈసారా విక్రయించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న రెండువందల లీటర్ల కల్తీ సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీలో మోతాదుకు మించి మిథనాల్‌ను వాడడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని ప్రాథమిక దర్యాప్తులో చెప్తున్నారు. గురువారం చెన్నైలో జరిగిన ఆ రాష్ట్ర శాసనసభలో ఈ విషయంపై అధికార విపక్షాల మధ్య వాగ్వివాదాలు చోటు చేసుకొని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఒక్క తమిళనాడులోనే కాదు తెలుగురాష్ట్రాలతోసహా దేశంలోని అనేక ప్రాంతాల్లో కల్తీ మద్యం, కొన్ని రాష్ట్రాల్లో నిషేధించిన సారా కూడా విజృంభిస్తున్నది. మద్యం కారణంగా భారత్‌లో సంవత్సరానికి రెండు లక్షల అరవై వేల మందికిపైగా అసువులు బాస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐదేళ్ల క్రితమే ప్రకటించింది. ఇక ఈమహమ్మారి కారణంగా రోగాలు, దాని మూలంగా చోటుచేసుకునే రహదారి ప్రమాదాలు, ఆత్మహత్యలు, హత్యలు వంటివాటితో భారతదేశంలో యేటా ఐదు లక్షల మందికిపైగా అసువులు బాస్తున్నారని అంతర్జాతీయ వ్యాధి బారా (జీబీడీఆర్) గతంలోనే వెల్లడించింది. అధికశాతం నేరాలు ఈ మద్యం మత్తులోనే జరుగుతున్నాయి. మానవ సంబంధాలు, మమతానురాగాలను కూడా మద్యం తుంచివేస్తున్నది. మద్యంమత్తులో తల్లిదండ్రులను చంపుతున్న కుమారులు, చివరకు కన్నకూతురిపైనే అత్యాచారానికి, హత్యకు తెగబడుతున్న తండ్రులను చూస్తున్నాం. ఇంకొన్నిసార్లు భార్యపై కసి తీర్చుకునేందుకు సొంత కొడుకులనే నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకువెళ్లి మద్యంమత్తులో గొంతు కోసి మట్టుపెట్టిన సంఘటనలు కూడా జరుగుతున్నాయి. ఆ మధ్య హైదరాబాద్‌లో మరొక కిరాతకుడు మద్యం అలవాటు విడిచిపెట్టమని వేడుకున్నందుకు భార్యనే చంపి మూలనపడి ఉన్న కారులో మూటకట్టిపడేశాడు. వారి ఏకైక కుమార్తె అనాథగా మారిపోయింది. ఒకటికాదు, రెండు కాదు. ఈమద్యం రక్కసివల్ల వేలాది కుటుంబాలు ఛిద్రమైపోయాయి. ఇంకాపోతున్నాయి. ఇక నేరాల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోతున్నది. మహిళలపై అత్యాచారాలకు, హత్యలకు అంతేలేకుండాపోతున్నది. తొంభైశాతంపైగా ఈ నేరాల్లో నిందితులు మద్యం మత్తులో ఉన్నవారే. అంతెందుకు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో దోషులందరూ పూర్తిగా మత్తులోఉన్నవారే. ఇక చాలా రోడ్డుప్రమాదాలకు మూలకారణం మద్యంమత్తేనని చెప్పొచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలం పూర్తి నిషేధం అమలు చేసిన సందర్భంలో నేరాలతోపాటు ప్రమాదాలు కూడా తగ్గినట్లుఅధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా పదిహేనువేల మందికిపైగా ఈ ప్రమాదాల్లో మరణిస్తున్నారు. మరో యాభై, అరవైవేల మందికి పైగా క్షతగాత్రులవుతున్నారు. వారిలో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారమై మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా జీవనం సాగిస్తున్నారు. ఇక మద్యంవల్ల మామూలు వ్యాధులే కాదు. ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో లక్షలాది మంది అల్లాడుతున్నారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్ లిక్కరే. ఇదే నిరుపేదల ఆరోగ్యాన్ని కాటేస్తున్నది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. మద్యంతో చితికిపోతున్న లక్షలాది కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

శారీరకంగా గానీ, మానసికంగా గానీ, నైతికంగా గానీ, ఆధ్యాత్మికంగా కానీ ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### సిబ్బంది కొరతతో ప్రమాదాలు

పశ్చిమ బెంగాల్‌లోని రంగపాణి రైల్వేస్టేషన్ సమీపంలో మరో ఘోరరైలు ప్రమాదం జరిగినది. డౌన్ కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌నుగూడ్స్ రైలువెనుక నుండిఢీకొట్టడంతో చాలా మంది మరణించారు. భద్రతా ప్రమాణాల పట్ల సరైన శ్రద్ధ, చిత్తశుద్ధి కనపరచడం లేదనడానికి ఈ ప్రమాదం ఒక నిదర్శనం. దీనికి సంబంధించిన అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. గూడ్స్‌రైలు నిర్దేశించిన వేగం కంటే అధిక వేగంతో నడపడానికి ఎందుకు అనుమతించబడినది. అసలు రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై వెళ్లడానికి బాధ్యులు ఎవరు? మానవ తప్పిదం లేకుండా ప్రమాదాలు జరగవు. లోకోపైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్‌లు దాదాపు ఇరవై వేల పోస్టులు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నట్టు తెలుస్తున్నది. మానవ వనరుల కొరతతో రైలు డ్రైవర్లు ఎక్కువ షిఫ్టుల్లో పనిచేయడానికి దారితీస్తున్నది. ఫలితంగా ఘోరమైనప్రమాదాలు జరుగుతున్నాయి. రైల్వేలోని అన్ని విభాగాల్లో ఖాళీలనువెనువెంటనే శాఖాపరంగానేభర్తీ చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### పొరుగుదేశాలతో మైత్రి అవసరం

ఒకప్పుడుఅఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక అఖండ భారతావనిలో ఒకభాగమే. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు మతపరంగా మనదేశం నుంచి విడిపోయాయి. పొరుగు దేశాలతో మైత్రి చాలా అవసరం. ఎక్కడో ఉన్న అమెరికా, రష్యా దేశాలతో మైత్రితో మెలగి మన పొరుగుదేశాలతో శత్రుత్వం ఎందుకు? మనదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతునిస్తూ యుద్ధాలకు కారణమవుతుంది. రష్యా, ఉక్రెయిన్‌ను నాశనం చేస్తుంది. అటువంటి దేశాలతో మనకు మైత్రి అవసరమా? పొరుగు దేశాలతో కూడా సయోధ్యగా ఉండాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### ప్రజలపై పన్నుల భారం

రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయ పార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటించాయి. ఏ ప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి అన్నది నీతి ఆయోగ్ మూల సిద్ధాంతం. అయితే ఈ పథకాల భారం పన్నుల రూపంలో మధ్యతరగతి వారిపై భారం పెరుగు తూపోతోంది.

-కె.నారాయణ, హైదరాబాద్

### వృక్షాలను కాపాడుకోవాలి

మనిషి ప్రకృతి వనరులను అడ్డూఅదుపు లేకుండా కొల్లగొడుతున్న వైనంబాధాకరం. మితిమీరిన అభివృద్ధి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ఈకాలుష్యంవల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్షజాతులు నశించిపోవడంతోపర్యావరణం హానికరంగా మారుతోంది. తాజాగా 2018 నుంచి2022 వరకు ఈ మూడేళ్లలోదాదాపు 60లక్షలచెట్లు వ్యవసాయభూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది. అభివృద్ధి పేరుతో సాగిస్తున్న జీవనయానం మనిషిని పతనపుటంచులలో నిలబెట్టింది. వందేళ్లక్రితం భారత భూభాగంలో 40శాతంగా ఉన్న అడవులు క్రమేణా అంతరించిపోతున్నాయి. నరికివేతకు గురవుతున్న వృక్షాలను కాపాడుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ఆదర్శపాఠశాలల సమస్యలు పరిష్కరించండి

ఆదర్శ పాఠశాలలు 164పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఆదర్శ పాఠశాలలు ప్రారంభం 2013 నుండి శాశ్వత సిబ్బందికు సర్వీసు నిబంధనలు లేకపోవడం వలన అనేక న్యాయమైన హక్కులను, ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతున్నారు. సర్వీసు ప్రయోజనాలుదీర్ఘకాలికంగా పెండింగ్‌లోఉన్నాయి. ప్రభుత్వం, మంత్రి మండలిలో విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల అంశాన్ని కూడా చేర్చి సమస్యలకు పరిష్కారం చూపించాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### పిల్లలను బడిబాట పట్టించాలి

మన రాష్ట్రంలో ఇటీవల ప్రారంభమైన బడులలో బడిఈడు వచ్చినా పాఠశాలలలో చేరని విద్యార్థులను గుర్తించిఅందరి సహకారంతో వారిని చేర్పించే కార్యక్రమం చాలా అవసరం. కాస్త ఆర్థిక పరిస్థితి బాగున్న కుటుంబాల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోకూడా పరిస్థితులను మెలవించుకొని స్వయం కృషి పట్టుదలతో ఉన్నత ఫలితాలు పొందడం సాధ్యమే. ఉపాధ్యాయుల కొరత లేకుండా బోధనేతర విధులు తగ్గించి విద్యార్థులను తృప్తి చేసే విధంగా బోధన జరగాలి. తరగతిలో క్రమశిక్షణ అధిగమిస్తూ ఏకాగ్రతను భంగపరిచే వారిపై ప్రధానోపాధ్యాయులు చర్య అనివార్యం. ఈ విధంగా కృషి చేస్తే ప్రభుత్వ పాఠశాలలో ఖచ్చితంగా ప్రవేశాలు పెరుగుతాయి. ఆ దిశలో విద్యాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే ఈ లక్ష్యం సాధ్యమే.

-బొల్లోజు మేఘానథ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆధ్యాత్మిక వ్యాయామ ప్రక్రియ 'యోగా'

*యోగా సాధన వలన శారీరక, మానసిక ఆరోగ్యం సమకూరడమే కాకుండా మంచి ఆలోచనలతో ఆరోగ్యవంతమైన ప్రపంచం సాకారం కాగలదు. ముఖ్యంగా బాల్యదశలో ఉన్న విద్యార్థులంతా యోగాభ్యాసం ద్వారా శారీరక పటుత్వాన్ని, మానసిక వికాసాన్ని పెంపొందించుకుని చక్కని ఆరోగ్యంతో విద్యాబుద్ధులు నేర్చుకుని భారతీయ సమాజాన్ని ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దాలి. యోగాను విద్యార్థులందరికీ తప్పని సరిచేయాలి. ఏకాగ్రత వలన బుద్ధి వికసిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. సక్రమంగా ఆలోచించే తత్వం అలవడుతుంది. నేటి ప్రపంచంలో నెలకొన్న అశాంతి, అలజడులకు మూలకారణం మనశ్శాంతి లేకపోవడం, మానసిక ప్రశాంతత పలుసమస్యల పరిష్కారానికి ఉత్తమ మార్గం. యోగా ప్రక్రియ మానసిక ప్రశాంతత చేకూర్చడమే కాకుండా సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు దోహదపడుతుందని చెప్పడంలో అతిశయోక్తిలేదు.*



సుంకవల్లి సత్తిరాజు

క్రమశిక్షణతో శరీరాన్ని, మనసును ఐక్యం చేసే ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక, వ్యాయామ ప్రక్రియ 'యోగా'. శ్వాస, ధ్యాస, ఏకాగ్రత, క్రమశిక్షణ వంటి ముఖ్యమైన అంశాలు యోగాలో ఇమిడి ఉంటాయి. మానసిక ప్రశాంతత వలన శారీరక వ్యాయామం వలన మనిషి ఆరోగ్యవంతుడిగా తయారవుతాడు. శారీరక దృఢత్వం కలిగి ఉన్నా, మానసిక ఆరోగ్యం సరిగా లేకపోతే మనిషి జీవితం సక్రమంగా సాగదు. ఎంత ధనమున్నా, ఆరోగ్యం లేకపోతే దానివలన ఫలితముండదు. అందుకే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యమని విశదీకరించారు. ఒకవైపు కాలుష్యంతో సతమతమవుతుంటే, మరోవైపు కల్తీ ఆహార పదార్థాలతో ఆరోగ్యం చెడగొట్టుకుంటూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాం. బిజి జీవితాలతో సరైన నిద్రలేకుండా, పెరిగిన అవసరాలను తీర్చేక్రమంలో పరుగులు పెడుతూ మానసిక ప్రశాంతత కోల్పోయి అనారోగ్యం పాలవుతూ, ఔషధాలతో జీవితాలను నెట్టుకొస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యం కోసం అన్వేషణ సాగించవలసిన అవసరం ఏర్పడింది. ఇలాంటి అన్వేషణలో 'యోగా' మనకు ఆరోగ్య ప్రదాయినిలా అగుపించింది. భారతదేశం ప్రపంచానికందించిన ఒక వరం 'యోగా భ్యాసం'. క్రీ.పూ 2700 సంవత్సరాల నాటి 'యోగా' సుదీర్ఘకాలం ప్రచుర్యానికి నోచుకోలేదు. యోగాను విమర్శించిన వారి నోళ్లు మూతబడ్డాయి. ఎన్నో ప్రయత్నాలతో, ఎన్నో పరిశీలనలతో పరిశోధనలతో భారతీయ యోగా అంతర్జాతీయ హోదా సంపాదించింది. పాశ్చాత్య దేశాలన్నీ యోగా ప్రాధాన్యత గుర్తించాయి. భారతీయ ఆయుర్వేద శాస్త్రాన్ని అవహేళన చేసిన వారు, కొవిడ్ సమయంలో పాటించిన నిబంధనలు భారతీయ ఆయుర్వేదానికున్న ప్రాధాన్యతను చాటి చెప్పాయి. నిర్లక్ష్యానికి అవహేళనకు గురైన యోగాభ్యాస ప్రక్రియకూడా కాలక్రమంలో విశేష ప్రాధాన్యత సంతరించుకున్నది. నిష్ణాతులైన వైద్యులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు యోగాను ఆచరిస్తుంటే ఇంకా కొంత మంది యోగా గురించి అపోహలు సృష్టించడం సముచితం కాదు. భారతదేశం పురాతనకాలంలోనే విజ్ఞానంతో వికసించిన దేశం. భౌతిక, గణితం, ఖగోళ రసాయన, జీవశాస్త్రాలను ఆకళింపు చేసుకుని అత్యంత మేధాశక్తితో అలరించింది. కళా, సాంస్కృతిక రంగాల్లో భారతీయులు తమదైన ముద్ర వేసి ప్రశంసనీయమైన పాత్ర పోషించారు. వ్యాయామ విద్యలో భారతీయులు ప్రతిభ అమోఘం. ఆధునిక రూపం సంతరించుకున్న నేటి మానవ ప్రపంచంలో ఎన్నో సౌకర్యాలు పెరిగాయి. ప్రజల జీవన ప్రమాణాలు కూడా గతంతో పోల్చి చూస్తే చాలావరకు మెరుగుగానే కనిపిస్తున్నాయి. అయితే ఇదే సందర్భంలో గతకాలం నాటి జీవనశైలి కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడుకోవలసిన బాధ్యత భారతీయుల భుజస్కంధాలపై ఉంది. వర్తమానంలో ఆలోచనలు అపసవ్యంగా మారి అనుచిత, అవాంఛనీయ ధోరణులు మానవ మస్తిష్కాలను పట్టి పీడిస్తున్నాయి. ఆకాశహర్మ్యాల్లో విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడినా, ఎన్నో హోదాలు గడించినా వారు అనుభవించే సుఖసౌఖ్యాల పరదాల వెనుక ఎన్నోకథలు దాగి ఉన్నాయి. కోట్లు గడించినా, మానసిక ప్రశాంతత మృగ్యమైపోయింది. విలాసాలను ఖరీదు పెట్టి కొనవచ్చునేమో కానీ మానసిక ప్రశాంతత మార్కెట్‌లో దొరకే వస్తువు కాదు. ధనమున్నా సుఖం లేని జీవితాలు ఒకవైపు, గుప్పెడు మెతుకులు తిన్నా జీర్ణించుకోలేని





అనారోగ్య పరిస్థితులు మరోవైపు. పేదరికంతో పట్టెడన్నం లేక పరితపించే బాధాతప్త హృదయాలు మరోవైపు. కష్టాలకు కృంగిపోయి, ఆర్థిక బాధలతో అలసిపోయి, మానసికంగా నలిగిపోయే వారికి ఆర్థిక పరిపుష్టి అవసరం. ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నా ఇసుమంత ప్రశాంతత లేకుండా భారంగా గడిపే వారు నేటి వ్యవస్థలో చాలా మందిని చూస్తున్నాం. కాలంతో పరుగెడుతూ సంపాదన కోసం అష్టకష్టాలు పడుతూ ఆరోగ్యాలను చెడగొట్టుకుని, మానసిక ప్రశాంతత కోసం అలమటిస్తూ అన్నీఉన్నా ఏమీలేని అభాగ్యులుగా జీవితాలు నెట్టుకొచ్చే వారు ఎంతో మంది మన కళ్లెదుట కనిపిస్తున్నారు. ప్రజలు శారీరక శ్రమ లేకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటేనే నిజమైన ఆరోగ్యవంతులుగా చెలామణి కాగలరు. శరీరం, మనసును ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకోవడంలోనే నిజమైన సౌఖ్యం సిద్ధిస్తుంది. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఆవిర్భవిస్తుంది. అనారోగ్యంతో అలమటించే ప్రజల వలన ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు. భారతీయ సాంప్రదాయాల్లోనే ఆరోగ్య సూత్రాలు మిళితమై ఉన్నాయి. వ్యాయామం, శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తుందనడంలో ఎలాంటి సంశయం లేదు. మనసును, శరీరాన్ని ఒకేచోట కేంద్రీకరించి, అనవసరమైన గందరగోళాన్ని చెరిపేసి, మానసిక ప్రశాంతత చేకూర్చవచ్చనే సత్యాన్ని భారతదేశం 'యోగా' రూపంలో నిరూపించింది. ఆధ్యాత్మిక రూపంలో కనిపించే ఒక అరుదైన, అమూల్యమైన వ్యాయామ ప్రక్రియ యోగా. పూర్వకాలం మునులకు మాత్రమే పరిమితమైన 'యోగా' నేడు ప్రపంచమంతా విస్తరించింది. భారతీయుల ప్రాచీన ఆధ్యాత్మిక వ్యాయామ ప్రక్రియ నేటి ఆధునిక ప్రపంచానికి అత్యంత అవసరమైన ఆరోగ్యనియమంగా మారడం భారతీయులకు గర్వకారణం. నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతీ వ్యక్తి ఏదో ఒక రూపంలో ఔషధాలతో జీవితం నెట్టుకొస్తున్నాడు. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. శారీరక ఆరోగ్యం చెడిపోవడంతోపాటు పలు రకాల మానసిక ఒత్తిళ్లతో యవ్వనంలోనే వృద్ధాప్యం దాపురిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల నుండి కాపాడి శారీరక, మానసిక పటిష్టతకు దోహదం చేస్తూ సహజ సిద్ధమైన ఆరోగ్య ప్రదాయినిగా యోగా అవతరించింది. భారతదేశంలో జన్మించి ప్రపంచమంతటికీ ఆచరణీయంగా మారి విశేష ప్రాచుర్యం పొందిన యోగా అంతర్జాతీయ గుర్తింపు పొందడం, జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం శతాబ్దాల నిర్లక్ష్యానికి గురైన భారతీయ ప్రాచీన ఆరోగ్య ప్రక్రియ యోగాకు దక్కిన అరుదైనగౌరవం. వేలాది సంవత్సరాల చరిత్రగల భారతీయ యోగా ప్రక్రియ కేవలం వ్యాయామ కళ మాత్రమే కాదు. భౌతిక, మానసిక వికాసంతో మేధస్సును వికసింపచేసి పరిపూర్ణమైన జీవన సారాన్ని రంగరించి, ఉన్నతమైన వ్యక్తిత్వంగా మలచడానికి యోగా ఎంతగానో ఉపకరిస్తుంది. విద్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లోను అన్ని రంగాల్లోనూ యోగాను ప్రవేశపెట్టాలి. భారతీయ జీవన విధానంలో సకల ఆరోగ్యప్రదాయినిగా ఒదిగిపోయి, ఆరోగ్యమంటే యోగా అనే తరహాలో ఆరోగ్యానికి పర్యాయరూపం సంతరించుకున్న యోగాను ప్రపంచమంతటా మరింత విస్తరింపచేయాలి. పాశ్చాత్య పోకడలపై మోజు తగ్గించుకుని భారతీయ జీవనశైలిని అలవరచుకోవడం అత్యుత్తమం. యోగా సాధన వలన శారీరక, మానసిక ఆరోగ్యం సమకూరడమే కాకుండా మంచి ఆలోచనలతో ఆరోగ్యవంతమైన ప్రపంచం సాకారం కాగలదు. ముఖ్యంగా బాల్యదశలో ఉన్న విద్యార్థులంతా యోగాభ్యాసం ద్వారా శారీరక పటుత్వాన్ని, మానసిక వికాసాన్ని పెంపొందించుకుని చక్కని ఆరోగ్యంతో విద్యాబుద్ధులు నేర్చుకునిభారతీయసమాజాన్ని ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దాలి. యోగాను విద్యార్థులందరికీ తప్పని సరిచేయాలి. ఏకాగ్రత వలన బుద్ధి వికసిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. సక్రమంగా ఆలోచించే తత్వం అలవడుతుంది. నేటి ప్రపంచంలోనెలకొన్న అశాంతి, అలజడులకు మూలకారణం మనశ్శాంతి లేకపోవడం, మానసిక ప్రశాంతత పలుసమస్యల పరిష్కారానికి ఉత్తమ మార్గం. యోగా ప్రక్రియ మానసిక ప్రశాంతత చేకూర్చడమే కాకుండా సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు దోహదపడుతుందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. •

# యువతపై సోషల్ మీడియా ప్రభావం

కొలను వెంకటేశ్వర రెడ్డి

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం మన నిత్య జీవితంలో ఒక అవసరంగా ఏర్పడింది. ఈ సోషల్ మీడియా ద్వారా ప్రపంచంలో ఏ మూలన ఏమి జరుగుతున్నా వివిధ అంశాలను, ముఖ్యంగా యువతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మన కమ్యూనికేషన్, మన అభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి, సమాచారాన్ని ప్రతీ ఒక్కరికీ తెలియచేసే అవకాశాలను పెంచుతుంది. కాని కొన్ని సందర్భాల్లో అవి మానసిక ఆరోగ్యానికి కూడా ప్రమాదాన్ని కలిగిస్తాయి. ఇటీవల ఒక కథనం ప్రకారం 2024లో భారతదేశంలో సోషల్ మీడియా వాడకం గణనీయంగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా వినియోగంలో భారతదేశంలోనే సుమారు 462 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. అనగా దాదాపు 32.2 శాతానికి సమానం. ఈ రోజు మనం యువత మానసిక ఆరోగ్యంపై సోషల్ మీడియా ప్రభావాన్ని, అనుకూలతలను, ప్రతికూల ప్రభావాలను గురించి తెలుసుకుందాం. కమ్యూనికేషన్, కనెక్టివిటీ, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు భారతీయ యువత చదువుల రీత్యా చాలా దూరం ఉన్నప్పటికీ కుటుంబం, స్నేహితులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడతాయి. లింక్డ్‌ఇన్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్‌లో సహాయపడతాయి. ఈ ప్లాట్‌ఫారమ్స్ ద్వారా మనం అధ్యయనం చేస్తున్న రంగంలో అనుభవజ్ఞులైన వారి సలహాలు సూచనలు వారి అభిప్రాయాలు తెలుసుకోవచ్చు. సోషల్ మీడియా విద్యాపరమైన కంటెంట్, ట్యుటోరియల్‌లు, ఆన్‌లైన్ కోర్సులకు సులభమైన ప్రాప్యతను అందిస్తుంది. ఉదాహరణకు యూట్యూబ్ ద్వారా మనికి అవసరమైన కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఒక మంచి వేదిక. విద్యార్థులు అసైన్‌మెంట్‌లు, ప్రాజెక్టులలో సహ



కరించడానికి గూగుల్ క్లాస్‌రూమ్, ఫేస్‌బుక్ గ్రూప్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తారు. తరచుగా గణనీయమైన ఫాలోయింగ్‌లను పొందుతున్నారు. డబ్బు సంపాదన కూడా ఉంది. సామాజిక, రాజకీయ, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనం. భారతీయ యువతలో గణనీయమైన ఫాలోయింగ్ కలిగి ఉన్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు యువ వ్యాపారవేత్తలకు ఉత్పత్తులు, సేవలను విక్రయించడానికి మార్కెట్‌ను అందిస్తాయి. లింక్డ్‌ఇన్ వంటి సైట్‌లు, అప్‌వర్క్ వంటి ప్రత్యేక ప్లాట్‌ఫారమ్‌లు యువతకు ఫ్రీలాన్స్ వర్క్, పనిచేసే అవకాశాలను కనుగొనడంలో సహాయపడతాయి. తోటివారి ఒత్తిడి, పోకడల కారణంగా సోషల్ మీడియా ఫ్యాషన్, జీవనశైలి ఎంపికలు, వ్యక్తిగత ఆకాంక్షలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా భారతీయ యువతకు అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ దాని ఉపయోగంతో అనేక ముఖ్యమైన ప్రతికూలతలు, సవాళ్లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాను రోజు మూడు గంటలకన్నా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఆందోళన, డిప్రెషన్ భావాలకు దారితీయవచ్చు. అలాగే ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులవల్ల తీవ్రమైన మానసికక్షోభకి గురవుతున్నారు. సోషల్ మీడియా వాడకం కూడా ఒక వ్యసనంగా మారి రోజువారీ కార్యకలాపాలకు, బాధ్యతలపై ప్రభావితం చూపిస్తుంది. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపడం వల్ల విద్యార్థులు చదువులు, ఉద్యోగస్తుల పని, ఇతర ముఖ్యమైన కార్యకలాపాల నుండి దృష్టితగ్గిపోతుంది. తద్వారా వాయిదా వేయడం నిర్లక్ష్యానికి దారితీస్తుంది. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం గోప్యతా ఉల్లంఘనలకుదారి తీయవచ్చు. యువతను లక్ష్యంగా చేసుకుని దొంగతనం, హ్యాకింగ్, ఫిషింగ్ స్కామ్‌లు వంటి సైబర్ నేరాలప్రమాదం ఎక్కువగాఉంది. ఈ మీడియాద్వారా తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఇది అపోహలకు, కొన్నిసార్లు ప్రమాదకరమైన చర్యలకు దారి తీస్తుంది. •

# రాజకీయ పార్టీలకు ఓటు నేర్పిన పాఠాలు

ఎస్.ఎ.సంపత్ కుమార్

పార్లమెంట్ ఎన్నికలలో తమకు ఎదురేలేదని విర్రవీగిన పార్టీలకు ఈ ఫలితాలు అనేక గుణపాఠాలు నేర్పాయి. మాకు అన్ని సీట్లు, ఇన్ని సీట్లు అంటూ జబ్బలు చరుచుకున్న పార్టీలకు ఎన్నికల ఫలితాలు దిమ్మతిరిగి షాక్‌ను ఇచ్చాయి. జాతీయ స్థాయిలో, రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఫలితాలు రాజకీయ విశ్లేషకులు, సర్వే సంస్థలు సైతం ఊహించని విధంగా ఫలితాలు వెలువడ్డాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలు విలక్షణమైన తీర్పును ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఓటర్లు తమ పరిణతిని ప్రదర్శించారు. ఎగ్జిట్ పోల్స్ అందించడంలో తమకు ఎదురేలేదని చెప్పుకున్న సర్వే సంస్థలు ఇచ్చిన సర్వేలు తలకిందులయ్యాయి. తమకు సొంతంగా 370 సీట్లు, ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటుతాయని బిజెపి నాయకులు ప్రగల్భాలు పలికారు. ఔర్ ఏక్‌బార్ చార్ సౌ బార్, ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో బిజెపి ఎన్నికల ప్రచారం చేసింది. కానీ బిజెపి కేవలం 241సీట్లు మాత్రమే సాధించింది. ఎన్డీయే 293 సీట్లనే గెలవడం బిజెపి శ్రేణులను దిగ్భ్రాంతికి గురి చేసింది. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 272 సీట్లు అవసరం. కానీ సొంతంగా బిజెపి మెజార్టీ అవసరమైన సీట్లు సాధించలేక చతికిలపబడింది. చివరకు తన మిత్రపక్షాలతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితిని ప్రజలు కల్పించారు. తమకు ఎదురే లేదని విర్రవీగిన బిజెపికి చెందిన 13 మంది కేంద్రమంత్రులు ఓటమి పాలయ్యారు. 400కుపైగా సీట్లు సాధించాలన్న బిజెపి కలలు కల్లలయ్యాయి. కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా రావని బిజెపి ప్రచారం చేసింది. కానీ కాంగ్రెస్ తన మిత్రపక్షాలతో కలుపుకుని ఇండియా కూటమితో 233 స్థానాలు గెలిచి బిజెపికి షాక్ ఇచ్చింది. పార్లమెంట్‌లో బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. 2019 ఎన్నికల్లో ఎన్డీయే 353 గెలుచుకోగా, ప్రస్తుతం 293 స్థానాలకు దిగజారిపోయింది. దీనితో ఎన్డీయే 60స్థానాలను కోల్పోయినట్లయింది. అదే ఇండియా కూటమి 2019లో 91 సీట్లు గెలుచుకోగా, ప్రస్తుతం 233 స్థానాలు సాధించి తన బలాన్ని గణనీయంగా పెంచుకున్నది. గతంతో పోలిస్తే ఇండియా కూటమికి 142 సీట్ల ఆధిక్యం లభించింది. అదే విధంగా రాష్ట్రంలో తన పార్టీ తప్ప వేరే పార్టీలు ఉండకూడదని కెసిఆర్ భావించారు. తాను శాశ్వతంగా తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటానని ఆయన భావించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన కెసిఆర్‌కు పార్లమెంట్ ఎన్నికలు శరాఘాతంగా పరిణమించాయి.





రాష్ట్రంలో మరే పార్టీ ఉండకూడదని ఆయన అనుకుంటే ఆయన పార్టీనే లేకుండా చేసే పరిస్థితిని ప్రజలు కల్పించారు. తనపై తీవ్ర విమర్శల దాడి చేస్తున్న రేవంత్‌ను అరెస్టు చేసి జైలుకు పంపిస్తే ఆయనకు రాజకీయ భవిష్యత్తు ఉండదని కెసిఆర్ తలపోశారు. కానీ ఆయనే కెసిఆర్‌ను ఓడించి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవటం విధివిచిత్రం కాదా! రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెండు జాతీయపార్టీలకు సమానంగా చెరో 8సీట్లను ఇచ్చి ఓటర్లు సమన్యాయం చేశారు. ఈరాష్ట్రానికి తాను మహారాజునని, ఈ రాష్ట్రం తనకు జాగీరు అని, ఈ రాష్ట్రానికి తాను శాశ్వత ముఖ్యమంత్రినని అనుకున్న కెసిఆర్‌కు ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లోసున్నాకు సరిపెట్టారు. పార్లమెంట్ ఎన్నికలతోపాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక, పట్టభద్రులు, ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో బిఆర్ఎస్ సిట్టింగ్ సీట్లు కోల్పోవడంతో బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయారు. ఈ ఓటమితో లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ప్రాతినిధ్యమే లేకుండాపోయింది. నిన్నటివరకు అధికారం చెలాయించిన బిఆర్ఎస్ ఏకంగా ఏడు స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. 14 చోట్ల మూడవ స్థానానికి ఆ పార్టీ పరిమితమైంది. హైదరాబాద్‌లో 4వస్థానానికి ఆ పార్టీ దిగజారిపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్లలో సగంకూడా ఆ పార్టీ తెచ్చుకోలేకపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లలో 37.35 శాతంతో 87.53 లక్షలఓట్లు ఆ పార్టీ సాధించింది. కానీ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో 16.68శాతంతో దాదాపు 36.38లక్షల ఓట్లకే ఆ పార్టీ పరిమితమైంది. కొద్దినెలల వ్యవధిలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ 60శాతం ఓట్లు కోల్పోయింది. పార్లమెంట్‌లో తమ గొంతుకను వినిపించడం కోసం గెలిపించాలని ప్రచారం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గొంతుకే లేకుండా చేశారు. ఆంధ్రాలో తాను 30 యేళ్లు అధికారంలో కొనసాగుతానని జగన్ ప్రగల్భాలు పలికారు. వైనాట్ 175 అనే నినాదం ఇచ్చారు. తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఆయన నరకం చూపించారు. ప్రతిపక్ష నాయకులపై పగబట్టి వారినందరినీ జైళ్లకు పంపారు. తెలుగుదేశం హయాంలో పనిచేసిన అధికారులను సైతం వదలకుండా వారిపై కక్షసాధింపు చర్యలకు దిగారు. చంద్రబాబును జైలుకు పంపితే ఆ పార్టీ ఖతం అవుతుందని ఆయన భావించారు. కానీ ఈఎన్నికల్లో వైనాట్ 175 అని పలికిన జగన్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారు. కేవలం నాలుగు పార్లమెంట్, 11 అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే గెలిపించి అడ్రస్‌లు గల్లంతు చేశారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు వైఎస్ఆర్ పార్టీకి కోలుకోలేని దెబ్బగా పరిణమించింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యమే లేకుండా చేశారు. అయినా తనకే ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారనే భ్రమలో ఆయన చివరివరకు గడిపారు. కెసిఆర్, జగన్‌ది గురుశిష్యులబంధం. గురుశిష్యులిద్దరూ ఒకేతరహా పాలన చేశారు. ఒకే ఫలితాన్ని పొందారు. ఇప్పుడు వారిని ఓదార్చే వారే కరవయ్యారు. అధికారం ఉన్నదనే అహంభావంతో ఆకాశంలో విహరిస్తున్న నేతలను ప్రజలు నేలపైకి దింపారు. ఎంత ఎత్తుకు ఎగిరినా చివరకు నేలపైకి దిగాలనే సత్యాన్ని ప్రజలు ఓటు ద్వారా గుర్తు చేశారు. •

# 37కు పెరిగిన కల్తీమద్యం మృతులు



## 55 మందికి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స
## మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం
## ఇద్దరు మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు: సిఎం స్టాలిన్

**చెన్నై,జూన్ 20:** రాష్ట్రంలోని కాళ్లకురిచి జిల్లాలో కల్తీమద్యం సేవించడంద్వారా మృతిచెందిన వారి సంఖ్య 37కి పెరిగింది. వీరుకాకుండా మరో 55 మందిపరిస్థితి విషమించడంతో వారంతా ఆసుపత్రుల్లో చికిత్సలుపొందుతున్నారు. వారిలో 18 మందిని పుదుచ్చేరిలోని జిప్‌మర్‌కు తరలించగా మరో ఆరుగురిని సేలమ్‌లోని వైద్య కళాశాలకు తరలించారు. బాధితుల్లో ఎక్కువ శాతం కరుణాపురం ప్రాంతానికి చెందినవారు. తన కొడుకు తీవ్రంగా కడుపునొప్పి వస్తోందని చెప్పాడని, కళ్లుతెరవడానికి కూడా కష్టంగానే కనిపించాడని సారాసేవించినట్లు చెప్పాడన్నది. తొలుత ఆసుపత్రిలో చేర్చుకోడానికి నిరాకరించారని, తాగి ఉన్నందున కష్టం అవుతుందన్నారని ఆమె వాపోయింది. రాష్ట్రప్రభుత్వం అన్ని మద్యం షాపులను మూసేయించాలని ఆమెడిమాండ్‌చేసింది. ఈకల్తీ సారాకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసారు. కల్తీమద్యం వల్లనే ఈ మరణాలు సంభవించినట్లు కూడా సీనియర్‌పోలీసు అధికారి ధృవీకరించారు. అయితే మృతులు కచ్చితంగా ఏది సేవించారనేది కూడా నిర్ధారణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు వ్యక్తులు సరఫరాచేసిన కల్తీ సరుకును సేవించడంవల్లనే మృతిచెందినట్లు సీనియర్ అదికారి తెలిపారు. ప్యాకెట్లలో ఉన్న సారాను 26 మంది వ్యక్తులు సేవించారని రాష్ట్రప్రభుత్వం ప్రకటన జారీచేసింది. ఈప్యాకెట్లలో విషపూరితమైన మెథనాల్ ఉందని నిర్ధారించింది. రాష్ట్రప్రభుత్వం జిల్లా పోలీస్ చీఫ్ సమయ్‌సింగ్‌మీనాను సస్పెండ్‌చేసి ఆతని స్థానంలో రజత్ చతుర్వేదిని నియమించింది. కలెక్టర్ శ్రావణ్ జతావత్ స్థానంలో ఎంఎస్‌ప్రశాంత్‌ను నియమించారు. మధ్యనిషేధ విబాగంలో ఉన్న డిఎస్‌పి ర్యాంకు అధికారి, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, అనేకమంది ఎస్‌ఐలను కూడా సస్పెండ్‌చేసారు. ఈ కేసు దర్యాప్తును రాష్ట్రప్రభుత్వం సిబిసిఐడికి అప్పగించింది. నిందితులను అరెస్టుచేసారని, అధికారులపైనా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం స్టాలిన్ వెల్లడించారు. మొత్తం ఈ కేసులో కీలక వ్యక్తుల ప్రమేయంపైనా దర్యాప్తుచేస్తామని ప్రజలు కూడా ఇలాంటి వ్యక్తుల ఆచూకీ తెలియజేయాలని చెప్పారు. ఆరోగ్యమంత్రి మాసుబ్రహ్మణియమ్‌ను కాళ్లకురిచికి వెళ్లి వారికి తక్షణ వైద్యసాయం అందేటట్లు చూడాలన్నారు. అలాగే రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి గోకుల్‌దాస్ అధ్యక్ష తన విచారణ కమిటీని కూడా నియమించారు. మృతుల కుటుంబాలకు పది లక్షలచొప్పున పరిహారం కూడా ప్రకటించారు. అక్రమ బ్రూవరీలు, అక్రమంగా మెథనాల్ విక్రయిస్తున్న వారిని అందరినీ అరెస్టుచేయాలని, ఈ విషపూరిత రసాయనాన్ని ధ్వంసంచేయాలని ఆదేశించారు. గత ఏడాది కూడా ఇలాగే కల్తీమద్యం సేవించి 22 మంది చనిపోయారు.

ఎఐఎడిఎంకె చీఫ్ ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె పళనిసామి మాట్లాడుతూ డిఎంకె ప్రభుత్వం అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టలేకపోయిందని, అందువల్లనే సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని మండిపడ్డారు. మెథనాల్ విషపూరిత రసాయనం కాదన్నంత కాలం ఇలాగే జరుగుతుంటాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర బిజెపి చీఫ్ అన్నామలై మాట్లాడుతూ గత ఏడాది 22 మంది చనిపోయిన తర్వాత కూడా రాష్ట్రప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదని అన్నారు. రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేస్తూ ప్రభుత్వం అక్రమ, కల్తీ మద్యం అరికట్టడంలో పూర్తిస్థాయి చర్యలు చేపట్టలేపోతున్నదని అందుకే కల్తీమద్యం వినియోగం పెరిగిపోయిందని పోస్టుచేసారు. ఈపరిస్థితి ఆందోళన కలిగించే అంశం అని గవర్నర్ అన్నారు.



పశ్చిమ బెంగాల్‌లోని తీస్తాబజార్‌లో భవనాలు మునిగేలా ప్రవహిస్తున్న తీస్తానది వరద ఉధృతి

# 65 శాతం రిజర్వేషన్లు రద్దు



## పాట్నా హైకోర్టు సంచలన తీర్పు

**పాట్నా, జూన్20:** బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విద్య, ఉద్యోగ రంగాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను 65 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు కొట్టివేసింది. ఈ పెంపు రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానం 65శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం సంచలన తీర్పు వెలువరించింది. బీహార్ వ్యాప్తంగా కులగణన చేపట్టి ఆ నివేదికను నితీష్ సర్కార్ గతేడాది నవంబరులో అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అదే సమయంలో విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను పెంచుతూ సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దాంతో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనుకబడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజర్వేషన్లు 50 శాతం నుంచి 65 శాతానికి పెరిగాయి. ఇక, ఆర్థికంగా వెనుకబడినవారిని ఉద్దేశించిన 10 శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75 శాతానికి చేరాయి. ఈ పెంపుతో ఎస్సీలకు 16 నుంచి 20 శాతం, ఎస్టీలకు ఒక శాతం నుంచి రెండు శాతం, ఒబిసి, ఇబిసిలకు కలిపి 30 శాతం ఉన్న రిజర్వేషన్ 43 శాతానికి పెరిగింది. అయితే ఈ పెంపుపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం ఈ యేడాది మార్చిలో తీర్పును రిజర్వు చేసింది. తాజాగా 65 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం తుది తీర్పు వెలువరించింది.



# రీల్స్ పిచ్చి పీక్స్..
## యువతి డేంజరస్ స్టంట్!

**పుణె, జూన్ 20:** రీల్స్ కోసం ఓ యవతి ఎత్తయిన భవనం నుంచి వేళాతుండగా.. మరో యువకుడు ఆమె చేతిని పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. టీనేజర్ల చర్యపై నెటిజన్లు మండిపడ్డారు. తక్కువ సమయంలో సోషల్ మీడియాలో ఫేమస్ ఐపోయేందుకు కొందరు ఎంచుకుంటున్న మార్గం రీల్స్. వాటికోసం సాహసాలకు తెగిస్తున్నారు. ప్రమాదరకర స్టంట్లకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అయినప్పటి కొందరిలో మాత్రం మార్పు కొరవడింది. తాజాగా రీల్స్ మోజులో పడిన ఇద్దరు టీనేజర్లు.. వాటి కోసం కిందడేంజరస్ స్టంట్స్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఎత్తయిన భవనం నుంచి ఓ యువతి కిందకు వేలాడుతూ ఉండడం వీడియోలో కనిపిస్తోంది. మరో యువకుడు పై నుంచి ఆమె చేతిని పట్టుకుని ఉన్నాడు. కిందనున్న హైవేపై భారీ వాహనాలు వెళుతున్నాయి. ఏ మాత్రం పట్టుజారినా యువతి ప్రాణాలు గాల్లో కలిసిపోయేవీ. ఈ తతంగాన్ని వారి స్నేహితులు కెమోరాలోలన చిత్రీకరించారు. ఈ ఘటన పుణెలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. టీనేజర్ల చర్యపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పోలీసులు వెంటనే వీరిని అదుపులో తీసుకోవాలి' అని ఒకరు ... 'ఆలోచన ఉన్న వారు ఇలాంటి సాహసాలకు పాల్పడ్డారు. దీని ద్వారా వారు సమాజానికి ఏం చెప్పాలనుకుంటున్నారు' అని మరొకరు పోస్టు పెట్టారు. రీల్స్ కోసం డేంజరస్ స్టంట్లకు పాల్పడేవారిని అరెస్టు చేయాలి'అంటూ కామెంట్లతో మండిపడ్డారు.

# రాజ్‌భవన్‌లో నాకు భద్రత లేదు..



## బెంగాల్ గవర్నర్ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా, జూన్20:** పశ్చిమబెంగాల్‌లో గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య వివాదం రోజురోజుకీ ముదురుతోంది. రాజ్‌భవన్‌లో ప్రస్తుతమున్న కోల్‌కతా పోలీసులతో తనభద్రతకు ముప్పు ఉందని గవర్నర్ సివి ఆనంద్‌బోస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇన్‌చార్జి అధికారి, ఆయన బృందం వల్ల నా వ్యక్తిగత భద్రతకు ముప్పు ఉంది. అలా అనడానికి నా దగ్గర ఆధారాలున్నాయి. ఈ విషయంపై ఇప్పటికే నేను సిఎం మమతాబెనర్జీకి సమాచారం ఇచ్చాను. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు అని బోస్ ఆందోళన వ్యక్తం చేశారు. తన అధికారిక నివాసంలో ఉన్న పోలీస్‌సిబ్బంది తనపై నిఘా ఉంచారంటూ ఇప్పటికే ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బయటి వ్యక్తుల ప్రభావం వల్ల వారు అలా చేస్తున్నారని గవర్నర్ భావిస్తున్నారు.

ఇదిలా ఉంటే రెండు రోజుల క్రితం రాజ్‌భవన్ పోలీసులపై గవర్నర్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. వారు తక్షణమే అధికారిక నివాస పరిసరాలను విడిచివెళ్లిపోవాలని ఆదేశించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన దాడుల బాధితులతో కలిసి తనను కలిసేందుకు వచ్చిన అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారిని పోలీసులు అడ్డుకోవడమే ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

దీనిపై సువేందు కలకత్తా హైకోర్టుకు వెళ్లగా, అనుమతి ఉంటే గవర్నర్‌ను కలిసేందుకు వారిని రాజ్‌భవన్‌లోకి పంపాల్సిందేనని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ వ్యవహారం తర్వాత పోలీసుల తీరుపై గవర్నర్ తీవ్రంగా మండిపడ్డారు. తన ఆదేశాలను వారు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# హజ్ యాత్రలో తీరని విషాదం..



## వడదెబ్బతో 90 మంది భారతీయులు మృతి

**న్యూఢిల్లీ, జూన్ 20:** హజ్ తీర్థయాత్ర కోసం ఈ యేడాది వెళ్లిన వారిలో ఇప్పటివరకు 90 మంది భారతీయులు మరణించారని అధికారులు తెలిపారు. వివిధ దేశాల నుంచి వచ్చిన వారిలో ఇప్పటి వరకు వెయ్యికిపైగా మృతి చెందినట్లు సమాచారం. వీటిలో అత్యధిక మరణాలు వడదెబ్బ కారణంగానే జరిగినట్లు వెల్లడించారు. పలువురు భారతీయులు అదృశ్యమైనట్లు గుర్తించారు. వారి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదు.

ఈ యేడాది ప్రపంచవ్యాప్తంగా 18.3 లక్షల మంది హజ్ యాత్రకు హాజరయ్యారు. హజ్‌యాత్రలో మృతి చెందిన వారిలో 300 మంది ఈజిప్టు వాసులు ఉన్నారు. మక్కాలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరడంతో వృద్ధులు వేడికి తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరయి చనిపోతున్నారు. ఈ యాత్రకు హాజరైన వారిలో 22 దేశాలకు చెందిన 16 లక్షల మంది ఉన్నారని హజ్ నిర్వాహకులు వెల్లడించారు.

వివిధ కారణాలతో చనిపోయిన యాత్రికులు మృతదేహాలను మక్కాలోని అల్ ముయిసెమ్ ఆసుపత్రిలో భద్రపరిచామని, కుటుంబసభ్యులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. మరోవైపు అదృశ్యమైన వారిని గుర్తించేందుకు చర్యలు చేపట్టామని ఈజిప్టు ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది. ఇండోనేషియా, ఇరాన్, సెనెగల్, ట్యూనిషియా, ఇరాక్, కుర్దిష్ ప్రాంతానికి చెందిన వాళ్లు కూడా మృతుల్లో ఉన్నారు.

గతేడాదితో పోలిస్తే ఈ యేడాది మూడు రెట్లు అధికంగా ప్రాణాలు కోల్పోయారు. గతేడాది 240 మరణాలునమోదు కాగా వీరిలో ఇండోనేషియాకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. అసలే ఎడారి ప్రాంతం కావడంతో ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉంటాయని యాత్రికులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హజ్‌కి వచ్చే యాత్రికులకు సూచిస్తున్నారు. ముస్లింలు హజ్‌యాత్రను ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీవిత కాలంలో ఒకసారైనా ఈ యాత్రకు వెళ్లాలని అనుకుంటారు.

# కెనడా ఉగ్రజాబితాలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్!

**టోరోంటో, జూన్ 20:** శక్తివంతమైన రివల్యూషనరీ గార్డ్ కోర్ దళాన్ని ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చింది. దీనిపై స్పందించింది. ఇరాన్‌లో రివల్యూషనరీ గార్డ్స్ కోర్ దళం అత్యంత శక్తిమంతమైంది. ఆ దేశ రక్షణ,వ్యూహాత్మక కార్యకలాపాల్లో దీని పాత్ర కీలకం. అయితే .. ఈ దళం పనితీరు కెనడా ప్రభుత్వం గుర్రుగా వుంది.తమ దేశ తీవ్రవాద సంస్థ జాబితాలో ఐఆర్‌జీసీని చేర్చింది. దీనిపై ఇరాన్ స్పందించింది. కెనడా చర్యను ఖండిస్తూ.. ఇరాన్ దళం విషయంలో అవివేకంతో ప్రవర్తిస్తోందని మండిపడింది. కెనడా తీసుకున్న ఈ నిర్ణయం ఐఆర్‌జీసీ చట్టనిబద్ధత, శక్తిపై ఎలాంటి ప్రభావం చూపదని విదేశాంగ అధికార ప్రతినిధి నాజర్ కనానీ పేర్కొన్నారు. తెలివి తక్కువ,రాజకీయ ప్రేరిపితమైన కుట్రపూరిత చర్యగా అభివర్ణించారు. ట్రూడో సర్కారు చర్యలపై స్పందించేందుకు టెహ్రాన్‌కు హక్కు ఉందని పునరుద్ఘాటించారు. ఇరాన్ ఐఆర్‌జీసీలో ఖుద్స్ పోర్స్ అనే విభాగం విదేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. రివల్యూషనరీ గార్డ్స్ ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని గతంలో పాశ్చాత్య దేశాలు ఆరోపించాయి. దీంతో 2019లోనే అమెరికా ఐఆర్‌జీసీని ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చిన సంగతి తెలిసిందే. తాజాగా కెనడా కూడా ఇలాంటి నిర్ణయం తీసుకొంది.

# ఫిలిప్పీన్స్ నేవీపై చైనా దళాలు దాడి
## దక్షిణ చైనా సముద్రంలో గల్వాన్ తరహా ఘటన



**బీజింగ్, జూన్ 20:** ఫిలిప్పీన్స్ దళాల పడవలపై చైనాకు చెందిన కోస్ట్‌గార్డ్ బలగాలు దాడులు చేశాయి. వారి పడవలను కత్తులు, గొడ్డళ్లు, సుత్తులతో ధ్వంసం చేయడానికి యత్నించాయి. ఈ ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. దీనిపై ఫిలిప్పీన్స్ అధికారులు స్పందిస్తూ.. తమ నౌకాదళానికి చెందిన రెండు బోట్లు సెకండ్ థామస్‌షోల్‌కు ఆహారం, ఇతర వస్తువులను తీసుకెళ్తుండగా చైనా దళాలు దాడి చేసినట్లు వెల్లడించారు.

బీజింగ్ దళాలు తొలుత ఫిలిప్పీన్స్ దళాలతో వాదనకు దిగి.. అనంతరం ఆ బోట్లలోకి చొరబడ్డాయి. మనీలా పడవల్లో ఉన్న బాక్సుల్లోని ఎం4 రైఫిల్స్‌ను వారు స్వాధీనం చేసుకొన్నారు. వీటితోపాటు అక్కడే ఉన్న నేవిగేషన్ పరికరాలను కూడా సీజ్ చేశారు. ఈ ఘటనలో ఫిలిప్పీన్స్ దళాల్లోని పలువురు గాయపడ్డారు. ఒక సైనికుడి బొటనవేలు తెగిపోయింది. పడవలు ఎటు కదలకుండా చైనా దలాలు చుట్టుముట్టాయి.

ఫిలిప్పీన్స్ ఆర్మీ చీఫ్ జనరల్ రోమియో బ్రన్నెర్ జూనియర్ ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ ఘటనపై స్పందిస్తూ.. చైనా దళాలను సముద్రపు దొంగలతో పోల్చారు. 'చైనా కోస్ట్‌గార్డ్ వద్ద పదునైన ఆయుధాలున్నాయి. మా సైనికులు ఒట్టిచేతులతో పోరాడారు. మా ఆయుధాలు, పరికరాలను తక్షణమే తిరిగి ఇవ్వాలి. అంతేకాదు వారు కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించాలి' అని డిమాండ్ చేశారు. తమ దళాల సంఖ్య తక్కువగా ఉన్నా.. ధైర్యంగా చైనాపై పోరాడాయని ఆయన కొనియాడారు. యుద్ధాలను నివారించాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. మరోవైపు చైనా విదేశాంగశాఖ ఈ ఘర్షణపై స్పందించింది. 'చైనా కోస్ట్‌గార్డ్ దళాలు చట్టపరమైన చర్యలు తీసుకొని.. ఫిలిప్పీన్స్ పడవలో అక్రమ ఆయుధ సరఫరాను అడ్డుకొన్నాయి. ఆ దేశ సైనికులపై ప్రత్యక్ష చర్యలు తీసుకోలేదు' అని పేర్కొంది.

కోస్ట్‌గార్డ్ చట్టంలో సరికొత్త నిబంధనను డ్రాగన్ గత శనివారం అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం జల సరిహద్దులను అతిక్రమించిన విదేశీయులను బీజింగ్ బలగాలు 30 నుంచి 60 రోజులపాటు నిర్బంధించే అవకాశాన్ని కల్పించింది. ఈ చట్టం కల్పించిన అధికారాలతోనే చైనా తీర రక్షక సిబ్బంది తాజాగా దాడికి తెగబడినట్లు తెలుస్తోంది. దక్షిణ, తూర్పు చైనా సముద్రాలు తనవేనని బీజింగ్ వాదిస్తోంది. ఇప్పుడు వాటిల్లోకి వచ్చే సమీప దేశాల సిబ్బందిని బంధించేందుకు ఈ చట్టం స్వేచ్ఛనిచ్చినట్టయింది. ఇటీవలే ఫిలిప్పీన్స్ నౌకను ఢీకొట్టడం గమనార్హం.

## బిజెపి గుప్పిట్లో వర్సిటీలున్నంతకాలం
# లీకేజిలు తప్పవు!: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,జూన్ 20:** దేశంలోని యూనివర్సిటీలన్నింటినీ బిజెపి, వాటి మాతృసంస్థల గుప్పిట్లో ఉన్నంతకాలం ఇలాగే లీకులు జరుగుతుంటాయని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు.మధ్యప్రదేశ్‌లో జరిగిన వ్యాపం కుంభకోణం ఇపుడు దేశవ్యాప్తంగా విస్తరించిందని, బిజెపి, వాటిమాతృసంస్థల గుప్పిట్లోకి యూనివర్సిటీలన్ని వెళ్లిపోయాయని, అలా కొనసాగుతున్నంతకాలం ఈ కీలకమైన పరీక్షల్లో అవకతవకలు జరుగుతాయన్నారు. విద్యాసంస్థలను భ్రష్టుపట్టించి చెడిపేసాయని వాటి గుప్పిట్లో ఉన్నంతకాలం పేపర్ లీకులు కొనసాగుతూనే ఉంటాయని రాహుల్ పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత ఆశలకు ఈ లీకులు గండికొడుతున్నాయని ఆయన చెపుతూ బిజెపి పాలిత రాష్ట్రాలే ఈ లీకులకు కేంద్రస్థావరాలుగా మారాయన్నారు. ఈవ్యవస్థను ఇపుడు వాళ్లే దేశవ్యాప్తం చేసారని మండిపడ్డారు. వ్యాపం మధ్యప్రదేశ్‌లో జరిగిందని, ఇపుడు ప్రభుత్వం ఈ కుంభకోణాన్ని దేశవ్యాప్తం చేసిందన్నారు. పేపర్ లీకేజిలను అరికట్టలేకపోతుండటం వల్లనే యువత భవిష్యత్తు అంధకారమయం అవుతున్నదన్నారు. నీట్‌ఫలితాలు వెల్లడి అయినప్పటి నుంచి దేశం మొత్తం విద్యార్థుల నిరసనలతో దద్దరిల్లుతోందని, 1500 మంది విద్యార్థులకు ఒకేసారి గ్రేస్‌మార్కులు వచ్చాయని, లెక్కలేనంతమందికి పూర్తిమార్కులు రావడం ఎలా సాధ్యం అయిందంటూ విద్యార్థులు గగ్గోలు చేస్తున్నా కేంద్రానికి పట్టనట్లే ఉందని అన్నారు. నలుగురిని అరెస్టుచేయడంతో వారంతా పేపర్ లీకేజి అయిందని అంగీకరించినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. దీన్నిబట్టిచూస్తే పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం కూడా రాజీపడినట్లు తెలుస్తోందన్నారు. ఇదిలా ఉంటే నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజిలకు కాంగ్రెస్ మిత్రపక్షం ఆర్జేడిలే బాధ్యులని బిజెపి మీడియా సెల్ చీఫ్ అమిత్ మాలవీయ పేర్కొన్నారు.

# పుతిన్‌కు కిమ్ రిటర్న్ గిఫ్ట్‌గా శునకాలు!



**ప్యాంగ్‌యాంగ్, జూన్ 20:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చారు. అవేమిటో తెలుసా? పంగ్సన్ అనే వేటాడే శనకాలు. ఈ విషయాన్ని ఆ దేశ మీడియా సంస్థ కెసిఎన్‌ఎ వెల్లడించింది. పుతిన్, కిమ్ కలిసి తెల్లటి శునకాలను చూస్తున్న విడియోను ప్రసారం చేసింది. ఇవి ఉత్తర కొరియాలోని ఉత్తర భాగంలోనే మాత్రమే కనిపిస్తుంటాయి. పుతిన్‌కు శునకాలు అంటే చాలా ఇష్టం. గతంలో కొందరు దేశాధ్యక్షుడు ఆయనకు అరుదైన కుక్కలను బహూకరించిన సందర్భాలున్నాయి. వీరిద్దరిని తిలకించేందుకు ప్యాంగ్‌యాంగ్ వీధుల్లోకి పెద్దఎత్తున జనం తరలి వచ్చారు. ఈ సందర్భంగా పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పుతిన్‌కు 21-గన్ సెల్యూట్‌ను కూడా చేశారు.

ఇక పుతిన్ కూడా కిమ్‌కు రెండో ఆరుస్ లిమోసిన్ కారును బహూకరించారు. గతంలో ఒకటి ఇచ్చిన సంగతి తెలిసిందే. వీటితోపాటు ఒక టీసెట్‌ను కూడా అందజేశారు. ఇరువురు దేశాధినేతలు ఆ కారులో కొద్దిసేపు షికారు చేశారు. కిమ్ వద్ద ఉన్న అరుదైన తెల్ల గుర్రాన్ని కూడా పుతిన్ పరిశీలించారు. ఆరుస్ కారు రెట్రోస్టైల్‌లో తయారుచేసిన సోవియట్ కాలం నాటి జిల్ లిమోసిన్. ఇది రష్యా అధ్యక్షుడి కాన్వాయ్‌లో కూడా ఉంటుంది.


కిమ్‌కు కార్లపై విపరీతమైన వ్యామోహంఉన్న విషయం తెలిసిందే. ఈ యేడాది ఫిబ్రవరిలో కూడా క్రెమ్లిన్ నుంచి ఒక లిమోసిన్‌ను ప్యాంగ్‌యాంగ్‌కు ఇచ్చారు. ఉత్తరకొరియా పాలక కుటుంబం వద్ద బెంజ్, రోల్స్‌రాయిస్ కార్ల కలెక్షన్ ఉంది.

# దేశం మొత్తం చిమ్మచీకట్లో ..
## కొన్ని గంటలు నరకం అనుభవించిన ఈక్వెడార్!

**క్విటో,జూన్ 20 :** ఈక్వెడార్ దేశం మొత్తం కొన్ని గంటలపాటు చిమ్మచీకట్లో ఉండిపోయింది. ఈ దేశంలో విద్యుత్తు వ్యవస్థ కుప్పకూలిపోయింది. నగరం మొత్తం ఒకేసారి కరెంట్ పోతేనే మనం విలవిల్లాడుతాం. అలాంటిది దేశం మొత్తం కొన్ని గంటలపాటు విద్యుత్తు లేకపోతే పరిస్థితి ఎమిటి? అస్పత్రులు, ఇళ్లు సబ్‌వేలు, రైల్వే లైన్లు ఇలా ప్రతీ ఒక్క వ్యవస్థ అస్తవ్యస్తమైపోతోంది. ఇలాంటి పరిస్థితి దక్షిణ అమెరికా ఈక్వెడార్‌లో తలెత్తింది. ఇక్కడ దేశం మొత్తం ఒకేసారి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనజీవనం ఒక్కసారిగా స్తంభించింది. ట్రాఫిక్ సిగ్నళ్ల నుంచి రైల్వే లైన్ల వరకు అన్నిరకాల వ్యవస్థలు నిలిచిపోయాయి.విద్యుత్ నిర్వహణ, ట్రాన్స్‌మిషన్ సమస్యకారణంగా ఈ పరిస్థితి తలెత్తినట్లు అధికారులు చెప్పారు. చిన్నపిల్లల ఆస్పత్రులు కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. కొత్త పంపిణీ వ్యవస్థ ఏర్పాటుకు నిర్వహణకు సరైన నిధులు కేటాయింపు లేకపోవడంతోనే నేడు విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది. అని పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మంత్రి రాబర్టో ల్యూక్యూ పేర్కొన్నారు. కొన్ని గంటలపాటు అంధకారం తర్వాత తిరిగి దేశంలో 95శాతం ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఈక్వెడార్ గత కొన్నేళ్లుగా విద్యుత్ సమస్యతో తీవ్ర అవస్థలు పడుతోంది. ఇటీవల దేశాధ్యక్షుడు ఎనర్జీ ఎమర్జెన్సీని ప్రకటించారు. దీంతో పాటు రోజువారీ ఎనిమిది గంటల పాటు కరెంటు కోతలు కూడా అమలు చేస్తున్నారు.

# రాష్ట్రానికి పర్యాటకపరంగా ఉజ్వలభవిష్యత్తు : మంత్రి కందుల దుర్గేష్



**సచివాలయం,జూన్ 20,ప్రభాతవార్త :** రాష్ట్ర సాంస్కృతిక,పర్యాటక,సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కందుల దుర్గేష్.మంత్రిగా బాధ్యత చేపట్టేందుకు రాష్ట్ర సచివాలయానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతోను,అధికారులు పుష్పగుచ్ఛాలను అందజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రూ.2.31కోట్లతో టూరిజం బోట్లనుకొనుగోలు చేసే ఫైల్ పై తొలి సంతకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 976కిమీ సముద్రతీర ప్రాంతంతో మరియు సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో అలరారే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పర్యాటక పరంగా ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పర్యావరణ పర్యాటకం,ఆలయ పర్యాటకం,అడ్వంచర్ పర్యాటకం అభివృద్ధితోపాటు పర్యాటక బోట్ల సౌకర్యాన్ని కూడా మెరుగుపరుస్తామన్నారు.రాష్ట్రంలో సినీ రంగ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన స్టూడియోల నిర్మాణానికి,పలు సినిమాల చిత్రీకరణకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్,ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి మరియు టూరిజం డెవలప్‌మెంట్ అథార్టి సీఈవో కన్నబాబు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మావతి, ఏపిటిడిప డైరెక్టర్లు కనకదుర్గ, గోపాల నాయుడు,ఏపిటిడిపి డివిజనల్ మేనేజర్ చైతన్య,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర,టివి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ శేషసాయి మరియు పలువురు అధికారులు,అనధికారులు మంత్రికి

# ఎకరాకు క్వింటాల్ దిగుబడి కూడా రాలేదు..ఆదుకోండి!

- పెద్ద కౌకుంట్లలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీంను వేడుకున్న రైతులు
- పశువుల మేతకై ట్రాక్టర్ వరిగడ్డిను 9వేల రూపాయలకు కొనగోలు చేస్తున్నామని ఆవేదన
- క్షేత్రస్థాయిలో పరిశీలించి తయారు చేసిన నివేదికను కేంద్రం ప్రభుత్వానికి అందజేస్తామన్న సెంట్రల్ టీం



రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం

**ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త** రబీ పంట కాలంలో ఎకరాకు 20వేల నుండి 30వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పప్పుశెనగను సాగుచేస్తే వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎకరాకు కనీసం ఒక క్వింటాల్ దిగుబడి కూడా రాలేదని పెట్టుబడులతోపాటు దిగుబడులను కోల్పోయామని తమకు న్యాయమైన పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు. గత 2023-24 రబీ పంట కాలంలో ఏర్పడిన కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికిగాను గురువారం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రటరీ, సీఈఓ, పి.ఎం.ఎఫ్.బి.వై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండర్ ఫార్మర్స్ వెల్ఫేర్) రితేష్ చౌహాన్, డీటీఈ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డా॥పొన్నుస్వామి, ఎంఎన్‌సీఎఫ్సీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ దూబే, జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కూడిన బృందం అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడ రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన బృందం కరువుపై రైతుల ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకొని వివరాలను నమోదు చేసుకొని ఉరవకొండ ప్రాంతంలో కరువు పరిస్థితులకు అద్దం పట్టేలా వ్యవ సాయశాఖ ఏర్పా టు చేసిన ఫోటో ఎగ్జిబిష న్‌ను తిలకించారు. మండల వ్యవసా యాధికారి జి.శుభకర్ రబీలో మండలంలో రైతులు ప్రధానంగా పప్పుశెనగ సాగు చేస్తారని రుతుపవనాల వైఫల్యం, నీటి పారుదల సౌకర్యం లేకపోవడంతో పంటకు అవసరమై తేమలేక దిగుబడి గణనీయంగా తగ్గిందని పంటకోత ప్రయోగాల ఎ ౹ లి తా ల న ౹ తెలియజేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ టీం ముందు రైతులు బి.రామాంజినేయులు, కృష్ణారెడ్డి తదితరులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వం పంటల బీమా ప్రీమియం తామే చెల్లించామని చెప్పడంతో తాము కట్టలేదని దీంతో తమకు బీమా పరిహారం కూడా అందకుండా పోయిందన్నారు. పంటలు చేతికందకపోవడంతో పశువులకు మేత కూడా కరువైందని ఒక ట్రాక్టర్ వరిగడ్డిను కణేకల్లు తదితర ప్రాంతాల నుండి 9,000 రూపాయలు పెట్టి కొనగోలు చేస్తున్నామని పశువులకు సరిపడా గ్రాసాన్ని సరఫరా చేయాలని, ఫసల్ బీమాను వర్తింపజేయాలి కోరారు. పలువురు మాట్లాడుతూ ఈ వేసవిలో తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని తుంగభద్ర జలాశయం నుండి వచ్చిన నీటిని సకాలంలో పీఏబీఆర్, ఇతర రిజర్వాయర్లు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపుకోవడంతో అధికారుల నిర్లక్ష్యం, వివిధ స్కీముల్లో పనిచేసే కార్మికులకు క్రమం తప్పకుండా జీతాలు చెల్లించకపోవడంతో వారు నెలకోమారు సమ్మెలు చేయడం, నిత్యం ఎక్కడ పడితే అక్కడ తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతుండటంతో పక్షం, నెలరోజులకు ఒకసారి కూడా నీటి సరఫరా సక్రమంగా జరుగడంలేదనా న్నరు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్‌కార్డు కల్గిన కూలీకు ఏడాదికి 100 రోజులున్న పనిదినాలు పెంచాలని ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానంచేయాలని రైతులు కోరారు. రైతులు చెప్పిన అంశాలపై ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం నమోదు చేసుకుంది.

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్



- ప్రకటించిన బెంగళూరులోని న్యాక్ కౌన్సిల్
- 3.46 సిజిపిఎతో గ్రేడ్ ప్రకటన
- 0.05తో మిస్ అయిన ఏ ప్లస్ ప్లస్
- దేశంలో డ్యూయల్ మోడ్‌లో న్యాక్ ర్యాంక్ పొందిన తొలి యూనివర్సిటీ నాగార్జున విశ్వవిద్యాలయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 20,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దేశంలోనే న్యాక్ అక్రిడేషన్ డ్యూయల్‌మోడ్‌లో వెళ్ళిన తొలి విశ్వవిద్యాలయంగా నిలిచింది.ఈ విశ్వవిద్యాలయానికి న్యాక్ కౌన్సిల్ "ఏ ప్లస్ గ్రేడ్‌ను 3.46సిజిపిఏ" తో కేటాయించడం జరిగింది.ఈ మేరకు గురువారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ విశ్వవిద్యాలయంలోని అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులతో ప్రత్యేక అభినందన సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 24నుంచి 26వరకు విశ్వవిద్యాలయం న్యాక్ 4వ సైకిల్‌కు వెళ్ళిందని మూడు రోజులు కమిటీ పర్యటన అనంతరం న్యాక్ గ్రేడ్‌ను కౌన్సిల్‌కు సమర్పించినట్లు పేర్కొన్నారు.న్యాక్ బృందం ఇచ్చిన నివేదిక ప్రకారం కౌన్సిల్ యూనివర్సిటీకి ఏ ప్లస్ గ్రేడ్ నుకేటాయించిందని వివరించారు.వర్సిటీ 3.08సిజిపిఏ తో ఏగ్రేడ్‌లో కొనసాగు తుం దని ప్రస్తుతం జరిగిన 4వ సైకిల్లో 3.46సిజిపిఎస్ సాధించి "ఎ ప్లస్ గ్రేడ్" పొందినట్లు వివి పేర్కొన్నారు.కేవలం 0.05పాయింట్ల తేడాతో ఏ డబుల్‌ప్లస్ మిస్ అయిందని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాంకు సాధనకు కృషిచేసిన అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులందర్నీ అభినందిస్తూ సెక్యూరిటీ గార్డు స్థాయి నుంచి రెక్టార్ స్థాయి వరకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.ర్యాంకు సాధనలో నిరంతరం కృషిచేసిన న్యాక్ వర్సిటీ కమిటి డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్యకోలే,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణలను ప్రత్యేకంగా అభినందించారు. 48ఏళ్ళ విశ్వవిద్యాలయం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న తీరును ప్రశంసించిందని పేర్కొన్నారు.సేంద్రీయ ఆహార ఉత్పత్తులు విశ్వవిద్యాలయ విద్యార్థులకు అందిస్తున్న విశ్వవిద్యాలయంగా ఉత్తమ పాలన అధ్యాప కుల్లోనూ ఉద్యోగుల్లోనూ కల్పిస్తూ విశ్వవిద్యా లయాన్ని ముందుకు నడిపిస్తున్న అధికారులపై ప్రశంసలు కురిపించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ వి.వరప్రసాద మూర్తి, రిజిస్టర్ ప్రొఫెసర్ బి.కరుణ,న్యాక్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్య కోలే,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణ,వరి ్స టీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ స్వరూపరాణి ,ప్రొఫెసర్ గంగాధర్ రావు, ప్రొఫెసర్ సిద్దయ్య,ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి, ప్రొఫెసర్ ప్రమీలరాణి,ఓఎస్‌డి ప్రొఫెసర్ సునీత,సిడిసి డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు,పిజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎల్.ఉదయ్ కుమార్, ఇతర విభాగాల కోఆర్డినేటర్లు, అధ్యాపకులు,విభాగాధిపతులు పాల్గొన్నారు.

# బీచ్‌లో స్నానానికి వెళ్లి విద్యార్థి మృతి

**నెల్లూరు క్రైం, జూన్ 20, ప్రభాతవార్త** మైపాడు సముద్ర తీరంలో స్నేహితులతో కలిసి విహారానికి వచ్చిన ఓ విద్యార్థి విగథ జీవిగా మారిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వెంకటాచలం మండలం గూడ్లూరు వారి పాలెంకు చెందిన కృష్ణ గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. గురువారం తన స్నేహితులతో కలిసి ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్‌కు వచ్చారు. అందరూ ఆహ్లాదంగా సముద్ర స్నానంచేస్తుండగా గోపికృష్ణ అలల తాకిడికి గురై మునిగిపోయాడు. ఇది గమనించిన అతని స్నేహితులు కేకలు వేయడంతో స్థానికులు సముద్రంలోకి వెళ్లి బయటకు తీసుకువచ్చారు. కొన ఊపిరితో ఉన్న గోపికృష్ణను వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు.

# మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు విఆర్ఓ అసోసియేషన్ శుభాకాంక్షలు



మంత్రి అనగాని సత్యప్రసాద్ , నిమ్మల రామానాయుడులకు అభినందనలు తెలుపుతున్న భూపతిరాజు రవీంద్రరాజు తదితరులు

**విజయవాడ, జూన్ 20, ప్రభాత'వార్త' :** నూతనంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఏపి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు గురువారం అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూపతిరాజు విఆర్‌ఓల సమస్యలను మంత్రికి విన్నవించారు. దీనిపై మంత్రి అనగాని సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే నూతన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఆయన చాంబర్లో కలిసి శుభాకాంక్షలను భూపతిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు, కోశాధికారి ఎ మౌళిభాష, ఉపాధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ, ప్రచార కార్యదర్శి మద్దాల బాపూజి, మహిళా ఉపాధ్యక్షురాలు విఎన్‌విఎస్ ప్రసన్నలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ అనూష, అసోసియేషన్ నేతలు సత్తిబాబు, నళినికుమార్, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల పవిత్రతను కాపాడేందుకు సమష్టికృషి

- ఆలయాల ప్రతి సెంటుభూమినీ రక్షిస్తాం

నూతన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



ఎంపి నిమ్మల రామానాయుడుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 20, ప్రభాత'వార్త' :** ధర్మో రక్షతి రక్షిత: ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందనే గొప్ప మాటల్ని నమ్ముతూ రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించడం ఆనందంగా వుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు, ఆకాంక్షలకనుగుణంగా ఆలయాల పవిత్రతను కాపాడేందుకు, ఆలయాల ప్రతి సెంటు భూమిని పరిరక్షించేందుకే సమిష్టిగా కృషిచేస్తామని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణ రెడ్డి అన్నారు. విజయవాడ లోని గొల్లపూడి రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ కమీషనరేట్‌లో గురువారం ఉదయం వేదపండితుల ఆశీర్వచనాలమధ్య నూతన బాధ్యతలను ఆయన స్వీకరించారు. ధూప, దీప నైవేద్యాల పథకం కింద అర్చకులకిచ్చే మొత్తాన్ని రు.5వేల నుండి రు.10వేలకు పెంచి, శ్రేయోనిధి నుండి అందించే దస్త్రంతో పాటు ఆలయాల పవిత్రతను, ఔన్నత్యాన్ని కాపాడేలా ఆలయ పునర్నిర్మాణ పనుల పర్యవేక్షణ, అనుమతులకు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుకు సంబంధించిన దస్త్రంపైనా మంత్రి సంతకాలు చేశారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆనం రామనారాయణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలు, ఆకాంక్షలకనుగుణంగా రాష్ట్రంలోని దేవాలయాల పరిరక్షణకోసం పనిచేస్తామన్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామివారి సలహాలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో దాదాపు 26వేలకు పైగా వున్న ఆలయాలు, ఆలయాల ఆస్తులు, ఆదాయ నిర్వహణలో లోపాలను సరిదిద్ది ప్రక్షాళన చేయనున్నామన్నారు. ఆలయాల పవిత్రతను, హిందూ ధర్మాన్ని కాపాడుతూ అందరం కలిసి పనిచేస్తామన్నారు. తిరుమల నుండి ప్రక్షాళన ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, అడిషనల్ కమీషర్లు టి చంద్రకుమార్, కె రామచంద్ర మోహన్, దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఎం రత్నరాజు, చంద్రశేఖర్ అజాద్, ఆర్‌జెసిలు సుబ్బారావు, మూర్తి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, వివిధ ఆలయాల ఇఓలు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా గురువారం నర్తన నటరాజ నృత్యాలయానికి చెందిన ఎన్ యశస్రి నేతృత్వంలో నృత్యనీరాజనం సమర్పించారు. ఆలయం లోని కళావేదికపై అకాడమి స్వామి నేతృత్వంలో శిష్య బృందం నృత్య ప్రదర్శన జరుగుతుందన్నారు.

# ఆరోగ్యశ్రీ రోగులనుండి ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త :** ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యశాల్లో చేరి వైద్యచికిత్సలు పొందుతున్న రోగుల నుండి కొన్ని వైద్యశాలలు రుసుములు వసూలు చేస్తున్నాయన్న ఫిర్యాదులు వస్తున్నాయని అటువంటి వైద్యశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు హెచ్చరించారు. గురువారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ పథకం అమలుపై క్రమశిక్షణాకమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోట్లాదిరూపాయలు వెచ్చింది రాష్ట్రంలోని పేదలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు రూపొందించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులు పై ఉందన్నారు. ఆరోగ్యశ్రీ రోగుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులపై కమిటీ సభ్యులు దృష్టి సారించాలని సూచాంచారు. సదరు ఆరోపణలపై విచారణ జరిపి నివేదికలను సమర్పించాలని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్‌ను ఆదేశించారు. ఫిర్యాదు చేసిన లబ్దిదారులు, వైద్యశాలలకు ఫోన్‌చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ అమలులో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కమిటీసభ్యులు జిల్లాకోఆర్డినేటర్ డాక్టర్ జె.సుమన్, డియంహెచ్ఓ డాక్టర్ యం.సుహాసిని, డిసిహెచ్ డాక్టర్ బిసికె.నాయక్, ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ జి.సమరం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చిన్న మధ్య సూక్ష్మ పరిశ్రమల, సెర్ప్, ఎన్నారై సంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** యువతకు అందుబాటులో ఉన్న ఉపాధి,ఉద్యోగ అవకాశాలను సత్వరం కల్పిస్తామని రాష్ట్ర చిన్న మధ్య సూక్ష్మ పరిశ్రమల, సెర్ప్, ఎన్నారై సంబంధాల శాఖ మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్ర సచివాలయంలోఇ ఐదవ భవనంలో గురువారం ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కుటుంబ సమేతంగా సచివాలయం చేరుకున్న మంత్రి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు చేపట్టి తొలుత శాఖాపరమైన ఫైల్స్ పై సంతకాలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను అత్యంత క్రమ శిక్షణతో నిర్వహిస్తామని మంత్రి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యంమంతి కొత్తగా మూడు శాఖలను సమన్వయం చేస్తూ ఏర్పాటు చేసిన ఈ శాఖల ద్వారా రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ఏర్పాటు ఎన్నారైల సహకారంతో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి డ్వాక్రా గ్రూప్ మహిళల పారిశ్రామిక ఎదుగుదలకు ఒక రోడ్ మ్యాప్ ను త్వరలోనే రూపొందించడం జరుగుతుంది అని మంత్రి తెలిపారు. ఇరవై ఆదర్శ మండలాలకు పది లక్షల రూపాయల చొప్పున నిధులు, ఎస్సీ ఎస్టీ ఎస్ హెచ్ జి లకు అందుబాటులో ఉన్న నిధులతో వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ రెండు ఫైల్స్ పై బాధ్యతలు స్వీకరిస్తూ తొలి సంతకాలు చేశాను అని మంత్రి శ్రీనివాస్ తెలిపారు.ప్రిన్సిపల్ కార్యదర్శి శశి భూషణ్ పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ యువరాజ్ సంబంధిత శాఖల అధికారులు ఉద్యోగులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# మండల పరిషత్తులో రూ.1.36కోట్ల హాంఫట్

-2022-2023 సాధారణ పద్దుల్లో చేతివాటం

- ఆన్‌లైన్‌బెట్టింగ్‌ల కోసం ప్రభుత్వ నిధుల లూటీ

**పుంగనూరు, జూన్ 20 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా పుంగనూరు మండల పరిషత్తు కార్యాలయంలో కాంట్రాక్టు వేతనం కింద పనిచేస్తున్న ఒక కంప్యూటర్ ఆపరేటర్ సాధారణ పద్దుకింద నిధులు విడతల వారిగా తన అకౌంట్‌లోనికి మళ్ళించుకుని రూ.1.36,కోట్ల నిధులు తన స్వంత ఖర్చుల కోసం వినియోగించుకున్న వైనం వెల్లడైంది.వివరాలిలా ఉన్నాయి.గతంలో ప్రభుత్వం నుంచి మండల సాధారణ పద్దు కింద 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ పెద్ద మొత్తంలో నిధులు విడుదలయ్యాయి.ఇదే క్రమంలో జిల్లా పరిషత్తుద్వారా నియమితులైన సునీల్ అనే వ్యక్తి మండలపరిషత్తుకు ప్రజాసంక్షేమ కార్యక్రమాల నిర్వహణ, అభివృద్ధిపనుల కోసం విడుదలైన రూ.1,36, 668 రూపాయలను పలువిడుతలలో తన వ్యక్తిగత ఖాతాకు మళ్ళించుకున్నట్లు ఆర్నెళ్ళ క్రితం వెల్లడైనట్లు తెలిసింది. అయితే,ఎన్నికల నేపథ్యంలో ఈవిషయాలు వెలుపలకు రాలేదు. ఈవ్యవహారమంతా తమ నెత్తిమీదకు వచ్చే కారణాలు ఎక్కువగా ఉండడంతో ఎట్టకేలకు ఈవ్యవహారాన్ని మండలపరిషత్తు ఉద్యోగులు, అడ్మినిస్ట్రేషన్ అధికారిణి స్వయంగా సిఇఓ కార్యాలయానికి ఫిర్యాదుచేశారు. ఇంతలా భారీ మొత్తాన్ని ఒక సాధారణ కాంట్రాక్టు ఉద్యోగి లూటీ చేయడం పట్ల అందర్నీ విస్మయానికి గురిచేస్తోంది. సునీల్ అనే వ్యక్తి ఆన్‌లైన్‌బెట్టింగులకు పాల్పడి గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారమంతా నడిపించారని వినవస్తున్నాయి. ఏఓ ఫిర్యాదుపై స్పందించిన సిఇఓ వెంటనే దర్యాప్తునకు ఆదేశాలు జారీచేశారు. ఈవ్యవహారం జరిగిన కాలంలో పనిచేసిన ఎంపిడిఓలు ఇతర ఉద్యోగులను ప్రత్యేక టీం ప్రశ్నించనుంది.

# ఎంసిసిడి సిఆర్ఎస్ విధానాన్ని ప్రమాణీకరించాలి : కృష్ణబాబు





**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త :** జనన మరణాలు నమోదు చేసే సివిల్ రిజిస్ట్రేషన్ విధానంతో మరణాలకు కారణాన్ని తెలిపే వైద్యధృవీకరణ పత్రంను అనుసంధానం చేయటమే కాకుండా ప్రామాణీకరించాలని వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు తెలిపారు. గురువారం మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరణానికి గల కారణాన్ని నమోదు చేసే అంశంపై ఇప్పటికే రిజిస్ట్రార్ జనరల్ మార్గదర్శకాలను జారీ చేసారని చెప్పారు. వైద్యకళాశాలలోని వైద్యశాలలు, జిల్లా, స్పెషలైజ్డ్ వైద్యశాలల్లో ఇప్పటికే ఈవిధానం అమలు అవుతుందని, ఇప్పుడు సిఆర్ఎస్ పోర్టల్‌కు అనుసంధానం చేసారని వివరించారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా మరణాలకు ఖచ్చితమైన కారణాన్ని నమోదు చేసేలా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యఅధికారులకు శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. 2023లో సవరించిన జనన మరణాల నమోదు చట్టం ప్రకారం అప్డేటెడ్ సిఆర్ఎస్ పోర్టల్ ద్వారా జనన దృవీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుందని తెలిపారు.

ఈకార్యక్రమంలో పలువురు వైద్యఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్



**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తన మాతృమూర్తి నారా భువనేశ్వరికి గురువారం జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. 'జన్మదిన శుభాకాక్షలు అమ్మా.. మీ ప్రేమ, దయ, మద్దతు నాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రజలకు సేవచేయటం, న్యాయంకోసం పోరాడటం పట్ల మీ అంకితభావం కావచ్చని తెలిపారు. మీకు మాకు స్ఫూర్తినిచ్చారని తెలిపారు. అమ్మా నేను నిన్ను ప్రతిరోజు ఎక్కువగా ఆరాధిస్తానని, ప్రతిరోజు మీ తెలివి, దయతో మా జీవితాలను ప్రకాశవంతం చేస్తారని తెలిపారు.ఎల్లపుడూ ప్రకాశవంతంగా ప్రకాశిస్తూ ఉండు అమ్మా..అంటూ లోకేష్ పోస్ట్ చేశారు.

# పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన టీజీ భరత్



**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఏపీ ఇండస్ట్రీస్,ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు.గురువారం భరత్ తన చాంబర్‌లో వేదమంత్రోచ్ఛరణల నడుమ పరిశ్రమలశాఖా మంత్రిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుజరాత్‌లో గిఫ్ట్ సిటి తరహాలో ఏపీలోను ఒక పారిశ్రామిక నగరాన్ని నిర్మిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో వ్యూహాత్మక కార్యచరణతో రాష్ట్రంలోకి పెట్టుబడులను ఆహ్వానిస్తామన్నారు.ఇతర రాష్ట్రాలు,దేశాల నుంచి ఒక్కడ పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. రాష్ట్రంలో గత 10 ఏళ్ళ కాలంలో చేసుకున్న పారిశ్రామిక ఒప్పందాలను రిలైజ్ చేసి వాటన్నింటిని తిరిగి అమలులోకి తెస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు మన రాష్ట్రంలో అనేక కీలక వనరులు ఉన్నాయన్నారు.కర్నూలు నగరంలో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తామన్న హామీని అమలులోకి తెస్తామన్నారు.తమ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు,కీలకంగా జౌత్సాహికులకు పారిశ్రామిక రంగంలో పెట్టుబడులకు ముందుకు వస్తే సహకరిస్తామన్నారు.రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తామన్నారు, తనపై ఎంతో నమ్మకంతో మంత్రి పదవిని అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల్లో శకుని పాచికల్లా మాయ జరిగిందన్పిస్తోంది. నిరూపణకు తగిన ఆధారాలే లేవు:వైఎస్సార్సీ అధినేత జగన్

**- అసెంబ్లీలో మనకు తక్కువ బలం ఉంది. అక్కడ పోరాడినా ఫలితం ఉండదు, ప్రజల్లోకి వెళ్లొద్దాం**

**- ఎమ్మెల్యేలు ఎన్నికల్లో ఓడిన పార్టీ అభ్యర్థుల విస్తృత సమావేశంలో జగన్**

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త,ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో మనం న్యాయంగా, ధర్మంగా చూసినప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ ఓటమి పాలుకాలేదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ అన్నారు.నైతికంగా మనం విజయం సాధించామన్నారు.మనం ఎవ్వరికైతే మేలు చేసామో వారంతా మనకు అండగానే నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం వారందరిని బెదిరిస్తోంది.కేసులతో ఇబ్బందులు పెడుతున్నారు. వారికి మనం అండగా ఉందామన్నారు. ఈ అయిదేళ్ళు ప్రజల్లో ఉందామన్నారు. వారి పక్షాన పోరాడాదన్నారు.అసెంబ్లీలో మన బలం చాలా తక్కువ,అక్కడ మనం పోరాడినా ఫలితం ఉండదు.ప్రజల మధ్య ఉండి పోరాడదామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ విస్తృత సమావేశం తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఎన్నికల్లో గెలిచిన ఆ పార్టీ ఎంఎల్‌ఏలు,ఓడిన అసెంబ్లీ,లోక్ సభ అభ్యర్థులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అసెంబ్లీలోగాని,బయటగాని పార్టీ అనుసరించిన అంశాలపై జగన్ ఈ సమావేశంలో దశానిర్దేశం చేపారు.అనేక పథకాలు ఇచ్చాం, ఇంటింటికి సంక్షేమాన్ని అందించామన్నారు. అయినప్పటికి ఓడిపోయామన్నారు. ప్రజలకు వివిధ రకాల లబ్ది చేకూర్చిన తరువాత వచ్చి ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేసాయన్నారు.ఈ ఫలితాలు శకుని మాయా పాచికలను గుర్తుకు తెచ్చాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు ఏదో మాయ ఉంది.ఆధారాలు లేకుండా ఈ అంశంపై మాట్లాడలేమన్నారు. ఎన్నికల్లో ఓడిపోయామన్న భావనను మనసులోంచి తొలిగించండన్నారు.ప్రతి ఇంట్లోను మనం చేసిన మంచి పని ఉందన్నారు. ప్రతి ఇంటికి మనం దైర్యంగా వెళ్ళగలమన్నారు. 2019తో పోల్చితే ఈ ఎన్నికల్లో మనకు 10శాతం ఓట్లు తగ్గాయన్నారు.ఆ 10శాతం ప్రజలు చంద్రబాబు విష్ప్రచారాన్ని గుర్తించలేదు.త్వరలో వారు తెలుసుకుంటారు.కాలంవ గడిచే కొద్ది ప్రజలు చంద్రబాబు మోసాలను గుర్తిస్తారన్నారు .కాలం గడిచే కొద్ది ప్రజల్లో వైకాంగ్రెస్‌పై అభిమానం వ్యక్తమవుతుందన్నారు.2029 నాటికి ప్రజలే రెట్టించిన ఉత్సాహంతో మళ్ళీ వైకాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకునివస్తారన్నారు. చంద్రబాబు పాపాలు కుడా పండుతున్నాయి. ఇకపై ప్రజలకు మరింత దగ్గరయ్యే కార్యక్రమాలు చేద్దామన్నారు.

రాబోయే రోజుల్లో నేను కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు వస్తాను.

నష్టపోయిన ప్రతి కార్యకర్తను కలిసి దైర్యం నింపుతాను,.గెలిచిన వైకాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ,ఓడిన ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్దులు కార్యకర్తల వద్దకు రాలేదనే మాట అనిపించుకో వద్దన్నారు.



గురువారం అధికారులతో సమీక్ష జరిపిన డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

# 'ఉపాధి హామీ' నిధులు సద్వినియోగం కావాలి

**- నిధుల వినియోగం, సోషల్ ఆడిట్ నిర్వహణపై డిప్యూటీ సిఎం పవన్ సమీక్ష**

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) విభాగం అధికారులతో పవన్ గురువారం విజయవాడ క్యాంపు కార్యాయలంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ ప్రక్రియపై కూలంకుషంగా చర్చించారు. సుమారు రెండున్న గంటలసేపు సమీక్ష సమావేశం జరిగింది. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ జరిగే తీరు, నిధుల దుర్వినియోగం జరిగితే గుర్తించే పద్ధతిని అధికారులు పవన్‌కు వివరించారు. సోషల్ ఆడిట్ సమావేశాలు గ్రామాల్లో ఎన్ని నిర్వహించారు. అందుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఉపాధి మేట్లు పరిధిలో జరిగిన పనులు, వాటి వివరాలు, ఉపాధి హామీ పనులు పురోగతి, నిధుల ఏ మేరకు సద్వినియోగం అయ్యాయి, దుర్వినియోగానికి సంబందించిన కేసులను వివరించారు. ఈసందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ మాట్లాడారు. ఉపాధి హామీ పథంలో నిధులను సద్వినియోగం చేసుకుంటనే సత్ఫలితాలు వస్తాయని, ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా గ్రామీణ అభివృద్ధి కోసంఎలా వినియోగించుకోవచ్చు.

అనే అంశంపై చర్చించారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని, గ్రామాల్లో సోషల్ ఆడిట్ సభలు ప్రోటోకాల్‌ను అనుసరించి ఓ పద్దతి ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఉపాధి హామీ నిధులు ఏమాత్రం దుర్వినియోగం కాకుండా ఎప్పటికపుడు పర్యవేక్షణ పక్కగా ఉండాలని డిప్యూటీ సిఎం పవన్ ఆదేశాంచారు.

# బిసి స్టడీ సర్కిళ్లలో ఉచిత డీఎస్సీ కోచింగ్ : మంత్రి సవిత

**విజయవాడ జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందిస్తామని రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమం ఇడబ్ల్యుఎస్, చేనేత జౌళి శాఖల మంత్రిగా సంజీవిరెడ్డిగారి సవిత తెలిపారు.రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమం ఇడబ్ల్యుఎస్ చేనేత జౌళి శాఖల మంత్రిగా ఆమె బాధ్యతలను గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో ఆమె మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బిసి స్టడీ సర్కిళ్లలో ఉచిత డీఎస్సీ కోచింగ్, ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు పథకాలపై తొలి,మలి సంతకాలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ఫైల్ తొలి సంతకం చేశారని ఆయన ఆడుగుజాడల్లో వెనకబడిన తరగతుల్లో ని నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఫైల్ పై తొలి సంతకం చేశానన్నారు. అదేవిధంగా 2014-19 లో 2173 మందికి విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించిన ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని కొనసాగించనున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం త్వరలోనే బీసీ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 2014-19 లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన్‌ల నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రభుత్వంలో చేనేత కళాకారులు, హస్త కళాకారులకు తగిన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు వారానికి ఒక్కసారైనా సచివాలయ ఉద్యోగులు, రాష్ట్ర ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులానికి చెందిన మహిళకు వెనకబడిన తరగతుల మంత్రిగా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. విభజన నాటికి రాష్ట్రంలో ఉన్న 32 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను 106 కి పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదే అన్నారు. రాష్ట్రం బాగుండాలనే తపన కలిగిన వ్యక్తి ఉప ముఖ్యమంత్రి ఉన్న సమయంలో రాష్ట్రంలో తనకు బీసీ సంక్షేమ శాఖకు మంత్రిగా పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ



సంక్షేమం మరియు ఇడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె సునీత, ఆశాఖ కమిషనర్

ఎమ్ఎమ్ నాయక్, బీసీ కార్పొరేషన్ ఎండి జి.సి కిషోర్ బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ కృష్ణ మోహన్ మరియు బీసీ సంఘాల నాయకులు, చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సవిత ముఖ్య కార్యదర్శి సునీతతో కలిసి మూడవ బ్లాకులోని లేపాక్షి ఎంపోరియంను సందర్శించారు.

# శంకర్‌యాదవ్ సేవలు మరువలేనివి

**మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు**



శంకర్ యాదవ్‌కు నివాళులర్పిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూన్ 20, ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి, మోండా మార్కెట్ కార్మికులకు, హమాలీలకు మార్కెట్‌ల అభివృద్ధికి శంకర్ యాదవ్ సేవలు ఎనలేనివని మంత్రులు పొన్నం ప్రభాకర్, దుదిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మోండా మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు తలసాని శంకర్‌యాదవ్ ఈ నెల 10న మృతి చెందాడు. గురువారం సికిందరా బాద్ ప్యాట్నీ ఎస్.వి.ఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాజు ఠాకూర్, బీర్ల అయిలయ్య, హైదరా బాద్ జిల్లా అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, సుధీర్‌రెడ్డి, ప్రకాశ్ గౌడ్ తదితరులు పాల్గొని శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళల ర్పించారు. అనంతరం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త :** రెవెన్యూ దినోత్సవ వేడుకలను గురువారం ఉదయం ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్, జిల్లారెవెన్యూ అధికారి వి.శ్రీనివాసరావు లు కేకు కోసి వేడుకల్లో పాల్గొన్నారు. రెవెన్యూ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈసందర్బంగా జేసి మాట్లాడుతూ రెవెన్యూశాఖలో పనిచేయటం గర్వపడాల్సిన విషయమన్నారు. ఎప్పటికప్పుడు శాఖలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకుని అప్‌డేట్ కావాల్సి ఉందన్నారు. బృందస్పూర్తితో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు రెవెన్యూశాఖ పాత్ర ఎంతో ఉందన్నారు. ఇటువంటి సమయాల్లో సత్వరమే స్పందించటం ద్వారా ఆస్థి, ప్రాణనష్టాన్ని నివారించవచ్చున్నారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఆర్‌డిఓ బిహెచ్.భవానీశంకర్, ఏపిరెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ కె.రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ. జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు

**స్మరించుకున్న సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** తెలంగాణ సిద్దాంతకర్త,జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆయనను స్మరించుకున్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని సిఎం అన్నారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయటంలో ఆయన కీలక పాత్ర పోషించారని,తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. అందుకే తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తన అనుభవాన్ని మొత్తం తెలంగాణకు ధారపోసి, అన్ని రంగాల్లో మన రాష్ట్రానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును వీక్షించిన స్వాప్నికుడు జయశంకర్ అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటను రెవెన్యూ విలేజ్‌గా ప్రకటించిన విషయాన్ని సిఎం గుర్తు చేసుకున్నారు.

# భావ స్వేచ్ఛకు భంగం కలగదు

**అందరికీ ఇళ్లు, విద్య, వైద్యం అందించడమే లక్ష్యం**

**టియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభల ముగింపుసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ముగింపు సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** భావ స్వేచ్ఛకు తమ ప్రభుత్వంలో భంగం కలగదని నిర్మాణాత్మకమైన విమర్శ అవసరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర నూతన అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీడియా భద్రత కోసం ఒక చటాన్ని తీసుకురావాలనే మీడియా ఆకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచనతో తాను ఏకీభవిస్తున్నానని ఆ చట్టాన్ని తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. పేదలందరికి ఇల్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని విక్రమార్క పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు త్వరలోనే జరుగు తుందని హామీ ఇచ్చారు. జర్నలిజంలో యాజమాన్యాల ఆలోచనలు ఎలా ఉన్నా జర్నలిస్టు ఉన్నత ఆలోచనలతో సమాజా నికి మేలు చేసే వార్తలు రాయాలని అన్నారు. జర్నలిజానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో జర్నలిస్టులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిమతానికి అనుగుణంగా పనిచేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమి టీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సభలో మీడి యా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఈ సభలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును చూసి నేర్చుకునేది ఏముంది?

**టిపిసిసి అధికార ప్రతినిధి కాల్వ సుజాత**

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని హామీలను అమలు చేస్తున్నాడు చంద్రబాబును చూసి నేర్చుకునేది ఏముందని ఆయన సంతకాలు మాత్రమే చేశారు ఆచరణ ఎక్కడ ఉంది అని టిపిసిసి అధికార ప్రతినిధి కాల్వ సుజాత ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆమె మాట్లాడుతూ విద్యుత్ కొనుగోలు విచారణకు కెసిఆర్ హాజరకావాలని డిమాండ్ చేశారు. కమీషన్‌కు 12 పేజిల లేఖ రాశారు అదేమైన ప్రేమలేఖనా అని ఆమె ఎద్దేవా చేశారు. జగదీష్‌రెడ్డి విచారణకు సిద్ధమని అసెంబ్లీలో తెలిపి ఇప్పుడు కెసిఆర్ విచారణకు రావడంలేదని అన్నాడు. కెసిఆర్ కుటుంబం ఆయన అనుచరులు లక్షకోట్లు దోపిడిచేశారు తప్పులు చేసింది మీరు నిందలు మాపై వేస్తున్నారని సుజాత ఆరోపించారు. మేధావికదా కమీషన్ ముందుకు వెళ్లి విచారణకు హాజరుకా అని ఆమె కోరారు.

# ఉత్తమ్ ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ముందుకెళ్లాలి

**గాంధీభవన్‌లో జన్మదిన వేడుకల్లో టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్**



**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మరింత ఉత్సాహంతో ప్రజా సేవలో ఉన్నతస్థానాలకు ఎదుగాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ అభినందించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తమ్ అభిమానులు అనుయాయులు కేక్ కట్ చేశారు. నిరంజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ్ నాయకత్వంలో కృష్ణానది నీళ్ళను మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి పూర్వపు జిల్లాలకు మలుపు కుందామని ప్రతి ఇంచూ కూడా కృష్ణానీటితో తడిచేలా ఆయనకు భగవంతుడు శక్తిని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్‌రావు, లీగల్‌సెల్ జాతీయ నాయకుడు దామోదర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రవళి, అల్లం భాస్కర్, శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివస్త్రను చేసి మర్మావయవాలపై కారంపోసి.. పది రోజులుగా గదిలో బంధించిన వైనం

**మొలచింతలపల్లిలో ఘటన ఆలస్యంగా వెలుగులోకి..**

**నిందితులను కఠినంగా శిక్షిస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు**

# చెంచు మహిళపై అత్యంత పాశవిక దాడి



మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, కొల్లాపూర్, జూన్ 20, ప్రభాతవార్త :** పది రోజులుగా ఓ చెంచు మహిళను గదిలో నిర్బంధించి పాశవికంగా దాడి, చిత్రహింసలకు గురిచేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళ్తే..గ్రామానికి చెందిన బండి వెంకటేష్, బండి శివల దుశ్చర్యలను యావత్ సమాజం ఖండించింది. గత కొన్నేళ్లుగా చెంచు మహిళ వ్యవసాయ భూమిని సైతం కౌలు పేరుతో అనుభవిస్తూ భార్యా భర్తలను వెట్టిచాకిరి చేయించుకుంటూ సదరు మహిళపై దాడికి పాల్పడడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగి ఈశ్వరమ్మ పని చేయడం లేదని భావించిన వెంకటేష్, శివలు ఈశ్వరమ్మను ఇంట్లో బంధించి క్రరుతో వాతలు పెట్టి, మర్మావయవాలపై కారం చల్లి దాడి చేసిన సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. భర్తకు తెలియకుండా భార్యను చిత్రహింసలకు గురి చేసిన ఈ సంఘటన జిల్లాలో సంచలనం రేపింది. పలువురు ప్రజా సంఘాలు, అధికారులు, బాధిత మహిళను నిందితుల చెర నుంచి విడిపించి కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి దర్యాప్తు కొనసాగుతుంది. ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**మంత్రి జూపల్లి సీరియస్**

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతలపల్లి గ్రామంలో గిరిజన చెంచు మహిళ ఈశ్వరమ్మపై గ్రామానికి చెందిన కొందరు అమానవీయంగా ప్రవర్తించిన ఘటనపై రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచారం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌కు ఫోన్‌చేసి కేసు పురోగతిపై మంత్రి కృష్ణారావు ఆరా తీశారు. ఇలాంటి పాశవిక దాడులకు ఎవరు పాల్పడినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నామని ఎస్పీ మంత్రికి వివరించారు. అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై సమగ్ర దర్యాప్తుచేసి, కఠిన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పెండింగ్ డిఎలను విడుదల చేయాలి

**మంత్రి పొన్నంకు టిఎన్‌జిఒ విజ్ఞప్తి**

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని టీఎన్‌జీవో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో ఉద్యోగులకి పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను విడుద చేయిం చేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీ శ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం హుస్సేని(ముజీబ్) రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఇదే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్‌కి విజ్ఞప్తి చేసినట్టు టీఎన్‌జీవో నేతలు తెలిపారు.

# ముగిసిన డిఎస్సీ దరఖాస్తు గడువు

**జూలై 17 నుంచి 31 వరకు పరీక్షలు**

**రోజువారీ షెడ్యూల్‌ను ప్రకటించని విద్యా శాఖ**

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి జారీ చేసిన డీఎస్‌సీ-2024కి దరఖాస్తు చేసుకోవడానికి గురువారంతో గడువు ముగిసింది. గురువారం సాయంత్రం వరకు సుమారు 2.70 లక్షల దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది. డీఎస్సీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్టు ఇప్పటికే పాఠశాల విద్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు రోజు వారీ షెడ్యూల్‌ను మాత్రం అధికారులు విడుదల చేయలేదు. పరీక్షలకి నెల రోజుల సమయం కూడా లేదు. పరీక్షల రోజు వారీ షెడ్యూల్ కోసం నిరుద్యోగ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరిలో జారీ చేయగా.. అనంతరం మార్చిలో డీఎస్పీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. అధికారులు ప్రకటించిన పరీక్షల తేదిలకి నెల రోజుల సమయం కూడా లేదు. ఈ నేపథ్యంలో 15 రోజులపాటు నిర్వహించనున్న పరీక్షలకి సంబంధించి రోజువారీ పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

పరీక్షలకి సిద్ధమవ్వడానికి నెల రోజుల సమయం కూడా లేకపోవడంతో అధికారులు ప్రకటించినట్టుగా అసలు జులై 17 నుంచి డీఎస్‌సీ పరీక్షలు జరుగుతాయా? లేదా? అనే సందేహాన్ని అభ్య ర్థులు వ్యక్తం చేస్తున్నారు. జులై 17 నుంచి పరీక్షలను నిర్వహించేటట్టు అయితే వెంటనే పరీక్షల రోజు వారీ షెడ్యూల్‌ను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అలా చేస్తే డీఎస్‌సీకి సిద్ధమయ్యే నిరుద్యోగులు టెన్షన్ లేకుండా తమ పరీక్షలకి సిద్ధమవుతారని అంటున్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డీఎస్‌సీ) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/టీఆర్‌టీ/డీఎస్‌సీ/2024ని జారీ చేశారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించనున్నారు.

11,062 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 2629 పోస్టులు ఉండగా.. 6508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజన పండిట్ పోస్టులు 727, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) 182 పోస్టులు ఉన్నాయి. స్పెషల్ ఎడ్యుకేటర్స్‌కి సంబంధించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 220 ఉండగా.. ఎస్‌టీజీ పోస్టులు 796 ఉన్నాయి. మొత్తం 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

# బోనాల పండుగకు సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

**జూలై 7న గోల్కొండకోటలో బోనాలు ప్రారంభం**

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:** టియూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గాన్ని మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గతంలోనే రాష్ట్ర అధ్యక్షుడిగా కె.విరాహత్ అలీని ఎన్నుకున్నారు. ఖమ్మంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభల్లో మిగతా కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు ముగ్గురు కార్యదర్శులు ముగ్గరిని, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా 16మందిని ఎన్నుకున్నారు. అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ఉపాధ్యక్షులు 1గాడిపల్లి మధు (వరంగల్) 2.ఎంఏకై ఫైసల్ (సంగారెడ్డి), 3. బి.సంపత్ కుమార్(పెద్దపల్లి), ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ(ఖమ్మం), కార్యదర్శులు 1.కె. శ్రీకాంత్‌రెడ్డి (సంగారెడ్డి), జి.మధుగౌడ్ (వనపర్తి), 3.వి.యాదగిరి (హైదరాబాద్), కోశాధికారి ఎం.వెంకట్‌రెడ్డి (మేడ్చల్), కార్యవర్గసభ్యులు ఎం.వేణు గోపాలరావు (ఖమ్మం), పి.వేణు మాధవ రావు(హన్మకొండ), ఆర్.ప్రకాష్‌రెడ్డి (మంచిర్యాల), ఎం.కర్ణయ్య(నాగర్ కర్నూల్), జి.శ్రీనివాస్ శర్మ (మెదక్), పి.ప్రభాకర్‌రెడ్డి (నల్గొండ), సయ్యద్ అబ్దుల్ లతీఫ్(కామారెడ్డి), జె.సురేందర్ కుమార్(జగిత్యాల), ఏ.రవీందర్ (కరీంనగర్), ఏ.రాజేష్(కామారెడ్డి), జె.సురేందర్‌కుమార్ (జగిత్యాల), ఏ.రవీందర్ (కరీంనగర్), ఏ.రాజేష్ (హైదరాబాద్),కె.రాజిరెడ్డి (సిద్దిపేట), సయ్యద్ గౌస్ మొహియుద్దీన్(హైద్రాబాద్), కె.అనిల్ కుమార్ (హైద్రాబాద్), చలసాని శ్రీనివాసరావు (సూర్యపేట), కంకణాల సంతోష్(హన్మకొండ), గుడిపెల్లి శ్రీనివాస్ (రంగారెడ్డి) ఎన్నికయ్యారు.

# కల్కి ఎక్స్‌పీరియన్స్‌ని ఎప్పటికీ మర్చిపోలేను..

**అమితాబ్‌బచ్చన్**

నాగ్ అశ్విన్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్. కల్కిని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఉలగ నాయగన్ కమల్ హాసన్ అమితాబ్ బచ్చన్ సర్, కమల్ సర్ లాంటి గ్రేటెస్ట్ లెజెండ్స్‌తో వర్క్ చేయడం ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం : రెబల్ స్టార్ ప్రభాస్ కల్కి వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. కంప్లీట్ న్యూ వరల్డ్. డైరెక్టర్ నాగ్ అశ్విన్ క్రియేట్ చేసిన మ్యాజిక్ ఇది : హీరోయిన్ దీపికా పదుకొణె. మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి', విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన ఈ విజువల్ వండర్‌లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్‌స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్,ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఫెంటాస్టిక్ ప్రమోషనల్ కంటెంట్‌తో గ్లోబల్‌వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్‌కి గ్రాండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. 'భైరవ అంథమ్' ఇండియన్స్ బిగ్గెస్ట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్‌లో వుంది. ఈ మల్టీలింగ్వెల్, మైథాలజీ - ఇన్‌స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ముంబైలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో కల్కిటీంతో హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి ఇంటరాక్షన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది.



ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బాలీవుడ్ మెగా స్టార్ అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ, 'కల్కి 2898 ఎడి' లో పార్ట్ అవ్వడం గ్రేట్ హానర్. ట్రూలీ వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ఇది ఓ కొత్త ప్రపంచం. ఇలాంటి సినిమా గతంలో ఎప్పుడూ చేయ లేదు. ఇలాంటి సినిమాని ఆలోచించిన నాగ్ అశ్విన్‌కి, టీం అందరికీ అభినందనలు. నాగి ఈ కథ చెప్పినపుడు చాలా ఆశ్చర్యపోయాను. అసలు ఏం డ్రింక్ చేస్తే ఇలాంటి కథని ఆలోచించగలిగాడని పించింది. ఇందులో వున్న విజువల్స్ అన్‌బిలివబుల్. ఇలాంటి ఫ్యూచరిస్టిక్ ప్రాజెక్ట్‌ని తీయడం మహా అద్భుతం. తను అనుకున్న విజన్‌ని వండర్‌ఫుల్‌గా స్క్రీన్ పై ప్రజెంట్ చేశారు. కల్కి ఎక్స్ పీరియన్స్‌ని ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు. ఉలనాయగన్ కమల్‌హాసన్ మాట్లాడుతూ, నాగ్ అశ్విన్ మా గురువుగారు బాలచందర్‌లా ఆర్డినరీగా కనిపించే ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్. తన ఐడియాని అద్భుతంగా ప్రజెంట్ చేసే నేర్పు నాగ్ అశ్విన్‌కి వుంది. ఇందులో బ్యాడ్ మ్యాన్‌గా ప్లే చేస్తా. ఇట్స్ గోయింగ్ టుబి ఫన్. నాగ్ అశ్విన్ చాలా డిఫరెంట్‌గా ప్రజెంట్ చేశారు. నా ఫస్ట్‌లుక్ చూసి సర్‌ప్రైజ్ అయినట్లే సినిమా చూసి చాలా సర్‌ప్రైజ్ అవుతారు అన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ మాట్లాడుతూ, గ్రేటెస్ట్ లెజెండ్స్ తో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దత్తు, నాగాకి థాంక్‌యూ. ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం. అమితాబ్ కంట్రీ మొత్తం రీచ్ అయిన ఫస్ట్ యాక్టర్. కమల్‌సార్ సాగరసంగమం చూసి కమల్ హాసన్ లాంటి డ్రెస్ కావాలని మా అమ్మని అడిగాను. అలాగే ఇంద్రుడు చంద్రుడు చూసి కడుపులో క్లాత్ చుట్టుకొని యాక్ట్‌చేసేవాడిని, అలాంటి లెజెండ్స్‌తో యాక్ట్ చేయడం అన్‌బిలివబుల్. అలాగే దీపిక ఇంటర్నేషనల్ లెవల్‌కి రీచ్ అయిన స్టార్. దీపికతో నటించడం బ్యూటీఫుల్ ఎక్స్‌పీరియన్స్. అందరికీ థాంక్‌యూ అన్నారు. హీరోయిన్ దీపికా పదుకొణె మాట్లాడుతూ, కల్కి వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. కంప్లీట్ న్యూ వరల్డ్. డైరెక్టర్ నాగీ క్రియేట్ చేసిన మ్యాజిక్ ఇది. యాక్టర్‌గా ప్రొఫెషనల్‌గా ఇది అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్. నాగీ జీనియస్. తన విజన్ చాలా క్లియర్‌గా వుంటుంది. సినిమాని అద్భుతంగా తీశారు అన్నారు.




# ఎస్‌కె30 షూటింగ్ ప్రారంభం

సందీప్ కిషన్ తన ల్యాండ్‌మార్క్ 30వ మూవీ .. ఎస్‌కె30 కోసం 'ధమాకా' డైరెక్టర్ త్రినాధ రావు నక్కినతో జతకట్టారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్, జీ స్టూడి యోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రాజేష్‌దండా ఈ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. బాలాజీగుత్తా సహ నిర్మాత. ఇటీవలే గ్రాండ్ లాంచ్ అయిన ఈ సినిమా ఇప్పుడు హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ మూవీ హ్యూజ్ స్కేల్‌లో రూపొందుతోంది. లవ్ అండ్ ఎమోషన్‌తో నిండిన హార్ట్ వార్మింగ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌గా తెరకెక్కి స్తున్నారు. బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌లను తీసుకురావడంలో పేరు పొందిన త్రినాధరావు నక్కిన, సందీప్ కిషన్‌ని కంప్లీట్ డిఫరెంట్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. అతని క్యారెక్టరైజేషన్ కంప్లీట్ రిఫ్రెషింగా వుంటుంది. త్రినాధరావు నక్కినతో సక్సెస్‌ఫుల్ పార్ట్నర్‌షిప్ వున్న రైటర్ ప్రసన్నకుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లను రాశారు. ఈ మూవీ వారి కాంబో నుంచి సిగ్నేచర్ ఎంటర్టైనర్ అవుతుంది. యంగ్ అండ్ ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పనిచేస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. నిజార్‌షఫీ డీవోపీ కాగా, చోటా కె ప్రసాద్ ఎడిటర్. బ్రహ్మకడలి ఆర్ట్



డైరెక్టర్, నటీనటులు: సందీప్ కిషన్‌రావు, రావు రమేష్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: త్రినాధరావు నక్కిన, బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్, జీ స్టూడియోస్, నిర్మాత: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్: ప్రసన్నకుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీగుత్తా, సంగీతం: లియోన్ జేమ్స్, డీవోపీ: నిజార్‌షఫీ. ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మకడలి, పీఆర్వో: వంశీ -శేఖర్, డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.

# 'శివం భజే' పవర్‌ఫుల్ టీజర్

గంగా ఎంటర్టైన్మంట్స్ మహేశ్వర్‌రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న తొలి చిత్రం 'శివం భజే'. ఇది వరకే టైటిల్, ఫస్ట్‌లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ చిత్ర టీజర్ విడుదలై అమాంతం అంచనాలను పెంచేసింది. అప్సర్ దర్శకత్వంలో న్యూ ఏజ్ కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సస్పెన్స్, యాక్షన్, థ్రిల్ ఎలిమెంట్స్‌తో పాటు డివోషన్ కూడా ఉన్నట్లు టీజర్ తెలుస్తుంది. హీరో అశ్విన్‌కి ఏదో మానసిక సమస్య ఉన్నట్టు బ్రహ్మాజీ, హైపర్ ఆది లతో చెప్పడం, ఇన్వెస్టిగేషన్‌లో బాలీవుడ్ నటుడు అర్బజ్‌ఖాన్, మురళీశర్మ, సాయిధీన వంటి పలువురు నటులు నిమగ్నమై ఉండడం, అయ్యప్ప శర్మ ద్వారా వీటన్నిటి వెనక దైవం ఉందని తెలియజేయడం, అశ్విన్‌బాబు రౌద్ర రూపంలో రౌడీలను శూలంతో ఎత్తి పడేయడం.. అన్నింటినీ మించి చివరగా అదిరిపోయే సీజీ విజువల్స్‌లో దాచిన శివుడి దర్శనం, దానికి వికాస్ బడిస బ్యాగ్రౌండ్ స్కోర్ గూస్ బంప్స్ ఇస్తాయి. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 'వైవిధ్యమైన కథలో మా సంస్థ గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం 'శివం భజే'. కొత్త కథ, కథనాలకి తగ్గట్టుగా నటులు, సాంకేతిక విలువలు సమకూర్చుకున్నాము. టైటిల్, ఫస్ట్‌లుక్‌కి మించిన స్పందన ఇప్పుడు టీజర్‌కి రావడం చాలా ధైర్యాన్నిస్తుంది. మా హీరో అశ్విన్ బాబు, దర్శకుడు అప్సర్ కూడా ఈ చిత్ర విజయంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. అర్బాజ్‌ఖాన్, సాయిధీనా, హైదర్ ఆది, మురళీశర్మ, బ్రహ్మాజీ, తులసి వంటి నటులు, మేటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఎక్కడా తగ్గకుండా వినూత్నంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నిర్మాణాంతర కార్యక్రమాలు వేగంగా పూర్తి చేసుకుని జులైలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాం. శివస్మరణతో మొదలై మా చిత్రానికి ఆయన ఆశీస్సులతో అద్భుత స్పందన లభించడం చాలా సంతోషంగా ఉంది. చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం' అని అన్నారు. దర్శకుడు అప్సర్ మాట్లాడుతూ, 'శివం భజే' టైటిల్‌తోనే అందరి దృష్టి ఆకర్షించిన మా చిత్ర టీజర్‌కి అన్ని భాషల ప్రేక్షకులు, వీక్షకుల నుండి అనూహ్య మైన స్పందన రావడం చాలా సంతోషంగా ఉంది. మా నటీనటులు, సాంకేతిక నిపుణు లు, నిర్మాత మహేశ్వర రెడ్డి పూర్తి సహకారంతో ఈ చిత్రం అద్భుతంగా రూపొందింది. మాటలు, ట్రైలర్, విడుదల తేదీ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే తెలియ జేస్తాం' అన్నారు. హీరో అశ్విన్ బాబు మాట్లా డుతూ, 'మా 'శివం భజే' టీజర్‌కి వచ్చే అనూహ్య స్పందనకి అందరికీ ధన్య వాదాలు. అన్ని వర్గాలు ప్రేక్షకులని అలరించే విధంగా సస్పెన్స్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌తో పాటు డివోషన్ కూడా ఈ చిత్రంలో ఉంటుంది. మా దర్శకుడు అప్సర్, నిర్మాత మహేశ్వర రెడ్డి ఈ చిత్రాన్ని ఊహించిన దానికంటే అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. ఆ శివుని అనుగ్రహంతోపాటు మీఅందరి ఆశీర్వాదంతో త్వరలోనే మా చిత్రాన్ని మీ ముందుకు తెస్తాం' అన్నారు. నటీనటులు : అశ్విన్‌బాబు, అర్బాజ్‌ఖాన్, దిగంగనా సూర్య వంశీ, హైపర్ ఆది, మురళీశర్మ, సాయిధీన, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్, అయ్యప్పశర్మ శకల శంకర్, కాశీవిశ్వనాథ్, ఇనాక సుల్తాన తదితరులు. ఎడిటర్ : చోటా కె.ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: సాహి సురేష్, మ్యూజిక్ డైరెక్టర్: వికాస్ బడిస, ఫైట్ మాస్టర్: పృథ్వి, రామకృష్ణ పిఆర్ఒ: నాయుడు సురేంద్ర కుమార్-ఫణికందుకూరి మార్కెటింగ్: టాక్ స్కూప్.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఓఎమ్‌జి (ఓ మంచి ఘోస్ట్)

వెన్నెల కిషోర్, నందితా శ్వేత, నవమి గాయక్, షకలక శంకర్, రజత్ రాఘవ్, నవిన్ నేని, రఘుబాబు ప్రధాన పాత్రల్లో నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ ఓఎమ్‌జి (ఓ మంచి ఘోస్ట్). మార్క్‌సెట్ నెట్‌వర్క్స్ బ్యానర్ మీద డా.అబినికా ఇనాబతుని నిర్మించిన ఈ చిత్రానికి శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నేడు రాబోతోంది. ఈ సందర్భంగా..

దర్శకుడు శంకర్ మార్తాండ్ మాట్లాడుతూ, ఈ మూవీ స్క్రిప్ట్స్, డైలాగ్స్ సహాయం చేసిన నా డైరెక్షన్ టీంకి, మత్తు వదలరా డైరెక్టర్ రితీజ్ రానా గారికి థ్యాంక్స్. మా నిర్మాత ఫాదర్ రాధాకృష్ణకి థ్యాంక్స్. అనూప్ రూబెన్స్‌గారి వల్లే ఈ సినిమా నిర్మించారు. సెట్స్ మీద మేం ఏం అడిగినా ఇచ్చారు. అలాంటి నిర్మాతలు ఇంకా ఎన్నో సినిమాలు తీయాలి. అనూప్ ఆర్ఆర్ ఇచ్చిన తరువాత సినిమా నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లింది. మా ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. ఆంద్రూ కెమెరా వర్క్ బాగుంటుంది. ఫైట్ మాస్టర్ తక్కువ టైంలోనే మాకు కావల్సిన అవుట్‌ఫుట్ ఇచ్చారు. ఆర్ట్‌వర్క్ కూడా బాగుంటుంది. మా సినిమాను రిలీజ్ చేస్తున్న ఏసియన్ ఫిల్మ్, బాలాజీ ఫిల్మ్స్‌కి థ్యాంక్స్. మా చిత్రం నేడు రాబోతోంది అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత డా. అబినికా ఇనాబతుని మాట్లాడుతూ, నిర్మాత ఇది మాకు మొదటి చిత్రం. శంకర్ గారు ఎంతబాగా కథ చెప్పారో.. అంతకు మించి అనేలా సినిమా తీశారు. అందరూ చూడదగ్గ చిత్రమిది. సినిమా చూసి ఎలా ఉందో చెప్పండి అని అన్నారు. అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, కరోనా టైంలో శంకర్ నాకు ఈ కథను చెప్పారు. అప్పుడు చిన్నగా అనుకున్నారు. కానీ ఇప్పుడు పెద్ద ఆర్టిస్టులతో సినిమా అద్భుతంగా వచ్చింది. వెన్నెలకిషోర్, నందిత, షకలక శంకర్ మధ్య సీన్లు బాగా వచ్చాయి. హారర్, కామెడీ మిక్స్ చేసి బాగా తీశారు. ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అని అన్నారు. నందితా శ్వేత మాట్లాడుతూ, నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. శంకర్ గారు నాకు చెప్పినప్పటి నుంచి షూటింగ్ కోసం ఎంతో ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. స్టోరీ నెరేట్ చేస్తూ ఉంటే నవ్వుతూనే ఉన్నాను. హారర్, కామెడీ జానర్లతో రాబోతోన్న ఈ మూవీ కుటుంబ సమేతంగా చూడొచ్చు. అందర్నీ నవ్వించేలా మా సినిమా ఉంటుంది. నాకు ఇంతమంచి పాత్రను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. ఓ మంచి ఘోస్ట్ సినిమా షూటింగ్‌ను మేం అంతా సరదాగా చేశాం. ఈ మూవీ అవుట్ పుట్ కూడా అలాగే వచ్చింది. అందరికీ నచ్చేలానే ఈ సినిమా ఉంటుంది అని అన్నారు. నవమి గాయక్ మాట్లాడుతూ, నాకు మంచి పాత్రను దర్శక నిర్మాతలకు థాంక్స్. అంద్రూ సర్ మా అందరినీ బాగా చూపించారు. అనూప్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. టీం అందరితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. నందిత నాకెంతో సపోర్ట్ ఇచ్చారు. అందరూ చూడండి మా చిత్రం అని అన్నారు.



# 'ఆహో! విక్రమార్క' టీజర్ రిలీజ్

బ్లాక్ బస్టర్'మగధీర' సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ గిల్ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో దేవ్ గిల్ ప్రొడక్షన్స్ నుంచి 'ఆహో! విక్రమార్క' అనే మొదటి ప్రాజెకు రాబోతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబందించిన టీజర్ రిలీజ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. దేవ్‌గిల్ మాట్లాడుతూ, మగధీర నుంచి నామీద ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. పూణెలో మా తల్లి దండ్రులు జన్మనిచ్చి ఉండొచ్చు. కానీ హైదరాబాద్‌లో రాజమౌళి నాకుపేరు ఇచ్చారు. రమా నాకు తల్లిలా సపోర్ట్ ఇచ్చారు. వారి వల్లే ఈ రోజు 'ఆహో విక్రమార్క' అనే చిత్రాన్ని నిర్మించగలిగాను. మీటీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. త్వరలోనే పాటలు రిలీజ్ చేస్తాం. మా సినిమా మీద ఆడియోన్స్ ప్రేమను కురిపించి, ఆదరించాలని కోరకుంటున్నాను అని అన్నారు. యువరాజ్ మాట్లాడుతూ,నేను ప్రొడక్షన్ టీంలో పనిచేశారు.తెలుగు ప్రజలంతా ఈ సినిమాను ఆదరిస్తారని కోరుకుం టున్నాను. దేవ్‌గిల్ భార్య,నిర్మాత ఆర్తి మాట్లాడుతూ, మా కల నేరవేరబోతోంది. ఇదేమాకు మొదటి చిత్రం రాబోతోంది. తెలుగు ప్రేక్షకుల మాపై ఇప్పటి వరకు ప్రేమను కురిపిస్తూనే వచ్చారు. ఈచిత్రం కొత్తగా ఉండబోతోంది. టెక్నికల్‌గా ఈ సినిమా అద్భుతంగా ఉంటుంది. అందరూ మా సినిమాను ఆదరించండి. నటి చిత్రా శుక్లా మాట్లా డుతూ, ఈ చిత్రంలో ఎంతో స్ట్రాంగ్ కంటెంట్ ఉంది. త్రికోటితో పని చేసినందుకు ఆనం దంగా ఉంది.

# 'ధూం ధాం' లిరికల్ సాంగ్ విడుదల

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూంధాం' సాయి గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తు న్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్‌రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.'ధూం ధాం' సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'మల్లెపూల టాక్సీ.. 'పాట చాట్ బస్టర్ అయ్యింది. మంగ్లీ పాడిన ఈ పాట ప్రేక్షకు లకు బాగా రీచ్‌అయ్యింది. తాజాగా 'ధూం ధాం' సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'మాయా సుందరి' .. విడుదల చేశారు. ఈ పాటకు సరస్వతీ పుత్ర రామ జోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. గోపీ సుందర్ మంచి బీట్‌తో కంపో జ్ చేశారు. అనురాగ్ కులకర్ణి పాడారు. 'మాయా సుందరి. హే మాయా సుందరి.. నా మాయా సుందరి.. ఎక్కడున్నావో మరి.. గుప్పెడు గుండెను నువ్వే పట్టుకుపోయావే, నా రెప్పల నిద్దురంతా ఎత్తుకు పోయావే' అంటూ సాగుతుందీ పాట.



# ఎస్‌డిజిఎమ్ గ్రాండ్‌గా లాంచ్

బాలీవుడ్ స్టార్ సన్నీడియోల్ 2023లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచిన తన లాస్ట్ ఔటంగ్ 'గదర్2'తో స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చారు. నాలుగు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో 100 సినిమాల దిశగా దూసుకుపోతున్న సన్నీడియోల్ యాంగ్రీ యాక్షన్ హీరోగా అలరిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, నవీన్ యెర్నేని, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వప్రసాద్ సంయుక్తంగా, గ్రాండ్‌గా నిర్మించే స్ట్రెయిట్ హిందీ సినిమా కోసం బ్లాక్ బస్టర్ మెషిన్ గోపీచంద్ మలినేనితో చేతులు కలిపారు సన్నీడియోల్. క్రాక్, వీరసింహా రెడ్డి వంటి రెండువరుస బ్లాక్‌బస్టర్‌లను అందించిన దర్శ కుడు గోపీచంద్ మలినేని అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ కూడిన సక్సెస్‌ఫుల్ స్క్రిప్ట్‌తో ఎస్‌డిజిఎమ్ చిత్రాన్ని మ్యాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నారు. ఇది గోపీచంద్ మలినేని మేడిన్ హిందీ మూవీ. మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో హీరోని ప్రెజెంట్ చేయనున్నారు.సౌత్ దర్శకులతో బాలీవుడ్ స్టార్ల సినిమాలపై నార్త్ ప్రేక్షకులు కూడా ప్రత్యేక ఆసక్తి కనబరుస్తు న్నారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా స్టార్‌లతో హై - బడ్జెట్ సినిమా తీయడంలో ప్రసిద్ధి చెందాయి. రెండు నిర్మాణ సంస్థలు, డైరెక్టర్ సరైన సమయంలో సరైన మూవీతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఎస్‌డిజిఎమ్ హై ప్రొడక్షన్,టెక్నికల్ వాల్యూస్ బిగ్ కాన్వాస్‌పై రూపొందనుంది. గురువారం హైదరాబాద్‌లో కోర్‌టీమ్, ప్రత్యేక అతిథులతో సినిమా గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు.




# 'షార్వా 37' నుంచి సాక్షి వైద్య పరిచయం

చార్మింగ్ స్టార్ శర్వానంద్ కొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్‌ని లైన్ అప్‌లో ఉంచారు. ఇటీవల 'మనమే'తో అలరించిన శర్వా ఇపుడు తన నెక్స్ట్ 37వ సినిమా షూటింగ్‌లో బిజీగా వున్నారు. సెన్సేషనల్ హిట్ సామజవరగమన ని అందించిన రామ్ అబ్బరాజు ఈ మూవీకి దర్శ కత్వం వహిస్తున్నారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ ఎంటర్టైనింగ్ మూవీని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ రోజు వెరీ ట్యాలెంటెడ్ హీరోయిన్ సాక్షి వైద్యను బోర్డులోకి స్వాగతించారు. ఆమె పుట్టినరోజు సంద ర్భంగా ఆమెను నిత్యగా పరిచయం చేశారు. ఈ చిత్రంలో ఆమె ఆర్కిటెక్ట్స్‌గా కనిపిస్తుంది. శర్వాతో జతకడుతోంది. పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, జ్ఞానశేఖర్ వీఎస్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. భాను బోగవరపు కథ అందించగా, నందు సవిరిగాన డైలాగ్స్ రాస్తున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్, అజయ్‌సుంకర సహ నిర్మాత కాగా కిషోర్ గరిక పాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నటీనటుల మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో ఎనౌన్స్ చేస్తారు. తారాగణం: శర్వానంద్, సాక్షి వైద్య సాంకేతిక విభాగం: స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్ అబ్బరాజు. నిర్మాతలు: అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర. బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్ మెంట్స్, అడ్వెం చర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్. కథ: భాను బోగవరపు. డైలాగ్స్: నందు సవిరిగాన. సహ నిర్మాత: అజయ్ సుంకర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిషోర్ గరికిపాటి పీఆర్వో: వంశీ శేఖర్ తదితరులు.



# ప్రశాంతతకు యోగబలం




మానవాళికి పతంజలి ప్రసాదించిన అద్భుత వరం యోగ విజ్ఞానం. మనిషిలో రుగ్మతలు తొలగించి ఆనందతీరాలకు చేర్చే అత్యుత్తమ మార్గం యోగ మార్గం. యోగాభ్యాస అంతిమ లక్ష్యం మనసుపైనే కాదు శరీరంపై పట్టుసాధించటం. ఆధ్యాత్మిక పురోగతి కూడా యోగఫలమేనని ఎందరో సాధకులు నిరూపించారు. దేహం, మనసు, భావోద్వేగాలను సమన్వయపరచటమే యోగ లక్ష్యం. అది పారమార్థిక ఉన్నతికి కూడా తోడ్పడుతుంది. పంతజలి ప్రతి పాదించిన అష్టాంగ యోగంలో యమం, నియమం, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహారం, ధారణ, ధ్యానం, సమాధి అనేవి ప్రధాన అంశాలు. ఇది ఆహార, విహార నియమాలతో, ఇంద్రియ నిగ్రహంతో సాగించాల్సిన సాధన. అలాగే ఆనంద పారవశ్య రహస్యమంతా యోగంలోనే ఉందని యోగ సాధకులు నిర్ధరించారు. 'యోగంతో మనోదోషాలను, వ్యాకరణంతో శబ్దదోషాలను, ఆయుర్వేదంలో శరీరదోషాలను తొలగించిన మునిపుంగవుడైన పతంజలికి అంజలి ఘటిస్తున్నాను అంటూ మహర్షికి వందనాలు చెల్లించుకుంటారు. యమనియమాల ద్వారా చెడు ఆలోచనలు, ప్రేరణలను నియంత్రించటం, సదాలోచనల దిశగా మనసును మరలించటం, మంచి అలవాట్లను అలవరచుకోవటం సాధ్యపడుతుంది. ఆసైన, ప్రాణాయామాల ద్వారా దీర్ఘకాల ధ్యానానికి కావలసిన భంగిమలు, లయబద్ధమైన శ్వాసక్రియను లభ్యసించవచ్చు. ప్రత్యాహార ధారణల ద్వారా విషయ లోలత్వం కలిగించే వస్తువులపై నుంచి ఇంద్రియాలను మరల్చి ఏకాగ్రతను పెంచుకోవచ్చు. నిరంతర ధ్యానంతో మనసును ఆత్మలో లయం చేయటం సాధ్యమవుతుంది.

**ఇది అనాది యోగం...** వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత యోగవాశిష్టం, పతంజలి యోగసూత్రాలు, పురాణాలు ఇతిహాసాల్లో 'యోగ' ప్రస్తావన కనిపిస్తుంది. క్రీ.పూ. 3000 నాటి సింధులోయ నాగరికతలో యోగ సంప్రదాయానికి చెందిన ఆనవాళ్లు లభించాయంటారు. భగవద్గీతలో యోగ సంప్రదాయంపై సాధికారిక వ్యాఖ్యానాలున్నాయి. స్వామి వివేకానంద 1893లో అమెరికా పర్యటన సందర్భంగా వెలువరించిన ప్రసంగాల్లో యోగవిద్య ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. వీరోచితకార్యం, తొణికసలాడే జీవకళ, ఆశావహ దృక్పథం, ఆరోగ్యలక్షణాలు, సద్గుణ ప్రకాశం ఇవన్నీ శక్తికి సంకేతాలు. అందుకే మనం ఉన్నంత వరకూ దేహం, మనసు దృఢంగా ఉండాలి అన్నారాయన. ఇలాంటి ప్రసంగాలతో ఆయా దేశాల్లో యోగసాధనల పట్ల ఆసక్తి పెరిగింది. ఆ తర్వాత పరమహంస యోగానంద వంటి ఆధ్యాత్మిక గురువులు విదేశాల్లో యోగాను విస్తృతంగా ప్రచారం చేశారు.

**శ్వాశ్వత స్వస్థత:** యోగం అంటే సంస్కృతంలో లయం అని అర్థం. అంటే భగవంతుడిలో లయమవ్వాలి. అది యోగ సాధనల లక్ష్యమని పతంజలి మహర్షి ఉద్ఘాటించారు. అందుకే యోగాభ్యాసం శరీరంతో ఆరంభమై మనసుతో కొనసాగి, చివరికి ఆత్మలో.. అంటే భగవంతుడితో అంతం కావాలి. జ్ఞానార్జనకూ దోహదం.. జ్ఞానాన్ని ఆర్జించటంలో యోగాభ్యాసం ఎంతో ఉపకరిస్తుంది. విద్యార్థి దశలో ఆరోగ్యం, చురుకుదనమే కాకుండా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. యువతీయువకుల్లో వ్యక్తిగతంగా, వృత్తి పరంగా ఎదురయ్యే మానసిక, శారీరక సమస్యలకు యోగసాధన తరణోపాయాన్ని చూపుతుంది. అయితే మనలో చాలామంది ఆసనాలు మాత్రమే యోగాభ్యాసమని భ్రమ పడుతుంటారు. నిజానికి నియమాలను పాటించడం, క్రమశిక్షణ, మనసును ఆలోచనలు లేని స్థితికి తీసుకెళ్లడం, ఏకాగ్రత-ఇవన్నీ యోగాలో భాగమే. యోగ సాధకులు మూడు రకాలుగా ఉంటారని మహర్షులు నిర్ధరించారు. అత్యున్నత ఆధ్యాత్మిక ఫలాల కోసం యోగమార్గాన్ని అనుసరించేవారు మొదటిరకం. వీరి లక్ష్యం మోక్షప్రాప్తి. రెండో రకం వారికి శారీరక, మానసిక ఆరోగ్యాలను పరిరక్షించుకోవటమే ప్రధానం. ఇక మూడో రకం వారు మానసికశారీరక రోగ నివారణ కోసం యోగా సనాలు వేస్తారు. తాత్కాలిక బాధల నుంచి ఉపశమనం పొందటమే వీరి లక్ష్యం.

**మానసిక ప్రశాంతత..** మనలోని అంతర్గత శక్తి స్రవంతులను, అతీంద్రియ కేంద్రాలను తెరవగలిగే శారీరక భంగిమలే ఆసనాలు. ఇవి శారీరక, మానసిక స్థితిని తెలియజేస్తాయి. వీటివల్ల బాధ, ఒత్తిడి, ఆందోళనలను అధిగమించే అవకాశం కలుగుతుంది. మనసునుశాంతపరిచి సమతుల్యత సాధించటానికి యోగాభ్యాసం ఉపకరిస్తుంది.

# పిల్లల చర్మ సమస్యల కోసం..



**పిల్లల చర్మం చాలా సున్నితం. వాళ్లకు వాడే ఉత్పత్తుల్లో రసాయనాలుండొద్దు. రంగులూ, పరిమళాలున్న వాటినీ వీలైనంత మేరకు దూరంగా ఉంచాలి. అన్న సలహాలు ఎక్కువగా వింటుంటాం. కానీ అలాంటివెక్కడ దొరకు తాయి? ఇదే సమస్య పూజా దురగర్‌కి ఎదురైంది. ఆ సమస్య తీర్చడానికి 'ఎల్లో నేచురల్స్'ను ప్రారంభించింది. ఆమె మనోగతమిదీ..**

పిల్లల ఆరోగ్యం కోసం ప్రతి తల్లిదండ్రులూ తపన పడుతుంటారు. వాళ్లకు వాడే ఉత్పత్తుల విషయంలో డాక్టర్ సలహా లేనిదే కొత్తవాటి జోలికి పోనివారూ ఎక్కువే. కొన్నిసార్లు వాళ్లు సిఫారసు చేసినవీ దద్దుర్లు, దురదలు లాంటి చర్మ సమస్యలకు కారణమవుతుంటాయి. నా కూతురి విషయంలో నాకూ ఇలాంటి చేదు అనుభవమైంది. తనది సెన్సిటివ్ స్కిన్. ఏ కాస్త రసాయన ఉత్పత్తి తగిలినా వెంటనే అలర్జీలు వచ్చేవి. ఎంతమంది డాక్టర్లని మార్చినా, ఖరీదైన ఉత్పత్తులు వాడినా లాభం లేక పోయింది. కారణం ఆ ఉత్పత్తుల్లో ఎంతో కొంత రసాయనాలు ఉండటమే! అందుకే పిల్లలకి సహజ పదార్థాలతో సబ్బులూ, క్రీములూ తయారు చేసే సంస్థను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందా అన్న ఆలోచన మొదలైంది. మాది గుడ్ గావ్. 12 ఏళ్లు కాస్మెటిక్స్ మార్కెటింగ్ రంగంలో పని చేశాను. ఆ అనుభవంతో రసాయనరహిత ఉత్పత్తులు తయారు చేయడమే లక్ష్యంగా 2023లో ఎల్లో నేచురల్స్‌ను ఏర్పాటు చేశా.

**పాతకాలం చిట్కాలే..** సహజ పద్ధతుల్లో ఉత్పత్తులను తయారు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఇంటర్నెట్‌లో వెతకడం మొదలుపెట్టాను. ఒక సర్వేనూ చేశా. అమ్మలూ, అమ్మమ్మలూ, నాయనమ్మల చిట్కాలను తెలుసుకోవడంతో పాటు మూలికలకు సంబంధించిన అవగాహననూ పెంచుకున్నా. ఆపై తొమ్మిది మంది బృందంతో హిమాచల్‌ప్రదేశ్‌లో పనులు ప్రారంభించా. వారిలో టాక్సికాలజిస్టులూ, డెర్మటాలజిస్టులూ ఉన్నారు. తొమ్మిది నెలలు కష్టపడి మూడు ప్రొడక్ట్స్ తయారు చేశాం. వెన్న, అవకాడో, సహజ నూనెలు, పసుపు, కుంకుమపువ్వు, బియ్యప్పిండి లాంటివి ఉపయోగించి వీటిని తీర్చిదిద్దాం. మొత్తం ఐదు దశల్లో తయారైన వీటిని మొదట మా అమ్మాయికే వినియోగించా. ఫలితం బాగుంది. ఆ తర్వాతే మార్కెట్లోకి విడుదల చేశాం. ఎల్లో నేచురల్స్‌కి ప్రస్తుతం 3 వేల మందికిపైగా వినియోగదార్లు ఉన్నారు. ప్యాకింగ్‌లో వినియోగించేవీ పర్యావరణ హితమైనవే. వచ్చే మూడేళ్లలో ఈ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేయాలన్నది నా లక్ష్యం.

# విశ్వభాష సంగీతం




**సంగీతానికి ప్రత్యేకంగా ఓ రోజు ఎందుకు కేటాయించారో తెలుసా? సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, ఇలా లలిత కళలు ఐదు. కానీ మిగతా వాటికి భిన్నమైన దారి సంగీతానిది. సంగీతానిది ఎలాంటి ఎల్లలూ, హద్దులూ లేవని విశ్వభాష. సంగీతం మనసుకు హాయిని కలిగిస్తుంది కొన్ని రకాల అనారోగ్యాలను తొలగిస్తుంది.**

ముఖ్యంగా మానసిక ఆరోగ్యానికి సంగీతంతో చికిత్స చేయవచ్చు. జూన్ 21న ప్రపంచ సంగీతం దినోత్సవం. ఈ సందర్భంగా సంగీతం మనిషి జీవితంతో ఎంతగా పెనవేసుకుని పోయిందో, అన్ని రోజులూ మన వీనులకు విందుగావించే సంగీతానికే ప్రత్యేకంగా ఓ రోజుంటూ కేటాయించారు. మనకు నచ్చిన పాట లేదా మనకు హత్తుకునే సంగీతం విన్నప్పుడు మనకు తెలీకుండానే ఒక రకమైన తన్మయత్వం కలుగుతుంది. ఎప్పుడైనా కాస్త డీలా పడినట్లు, ఒత్తిడికి లోనైనట్లు అనిపించినప్పుడు ఒక మంచిపాట, వీనుల విందైన సంగీతం వింటే ఒత్తిడి మొత్తం ఎగిరిపోతుంది. ఎంతో సాంత్వన లభిస్తుంది. నూతనోత్తేజం కలుగుతుంది. ఇక సంతోష సమయాలలో ఐతే చెప్పనక్కరేల్లదు. పెళ్లి వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో ఉరకలెత్తించే, హుషారు కలిగించే సంగీతం, పాటలు వాతావరనాన్ని మరింత సందడిగా ఆహ్లాదంగా మారుస్తాయి. మొత్తంగా సంగీతాన్ని ఇష్టపడని సంగీతానికి పరవశించని వారంటూ ఉండరంటే అతిశయోక్తి కాదేమో!

**సంగీతం.. సార్వజనీయం....** పొత్తిళ్లలోని పాపాయి ఉంగా ఉంగా అని చేసి శబ్దంలో ఉంది సంగీతం. తల్లి తన బిడ్డను ఊయలలూపుతూ పాడే లాలిపాటల్లో ఉంది సంగీతం, ఏడుస్తున్న పసిబిడ్డ ఏడుపు ఆపి హాయిగా కేరింతలు కొట్టేట్లు చేయగల అమ్మలు, బామ్మల జోలపాటల్లో ఉంది సంగీతం, శ్రమైక జీవులు తమకు అలుపు తెలీకుండా పాడుకునే పాటల్లో ఉంది సంగీతం. ఇవన్నీ కూడా ఎలాంటి శాస్త్రీయ పద్ధతిని పాటించక పోయినప్పటికీ ఒక సొగసైన తాళం, రమ్యమైన లయతో సాగుతుంటాయి. మనషులే కాదు ఇతర ప్రాణులకూ ఉంది సంగీత జ్ఞానం. నాగస్వరం విన్న సర్పాలు సొగసుగా నాట్యమాడటం, చైత్రమాసాన లేత మామిడి చివుళ్లు తిన్న కొయిలమ్మ కుహుకుహు రాగమాలపించటం, సంగీతం వింటూ ఆవులు పాలు సమృద్ధిగా ఇవ్వడం మనకు తెలిసిందే. అందుగలడిందులేడని అన్న చందాన ప్రపంచ మంతటా నిండి ఉంది సంగీతం. అందుకే అన్నారు శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగాన రసం ఫణిః అని.

**ఐక్యరాజ్యసమితి ప్రకటన ...** ప్రజల మనస్సుల్లో, ఆలోచనల్లో సంగీతాన్ని నిత్యనూతనంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21ని ప్రపంచ సంగీత దినోత్సవంగా నిర్వహించాలని ప్రతిపాదించింది. దీని ప్రకారం ప్రతి ఏడాది ప్రపంచమంతటా జూన్ 21ని వరల్డ్ మ్యూజిక్ డేగా పాటించాలని ప్రకటించింది. ఇది క్రమంగా అన్ని దేశాలకు, నగరాలకు వ్యాపించి వరల్డ్‌మ్యూజిక్ డేకు ప్రాచుర్యం లభించింది. ప్రపంచ సంగీత దినోత్సవాన్ని 'ఫెటె డే లా మ్యూజిక్' అని 'మేక్ మ్యూజిక్ డే' అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో, 1000 వరల్డ్ మ్యూజిక్ డే సంబరాలను జరుపు కుంటున్నారు.

**చెలి చిట్కా**

**తులసి ఆకు రసం కొంచెం ఉప్పు మెత్తనిది కలిపి రాత్రి పడుకోబోయే ముందు ముఖానికి రాసుకొని ఉదయం గోరువెచ్చని నీటితో ముఖం కడగండి. ఇలాచేస్తే మొటిమలు పోతాయి.**

# ఆహారం ఇలా తీసుకోండి..



**ఆరోగ్యమే మహాభాగ్యం అని వినే ఉంటారుగా. ఆఫీస్‌కి ఆలస్యమవుతుందనో.. వేరే ఏదైనా కారణాలతోను సలువుగా అవుతుందనో వేపుళ్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తీసుకుంటుంటారు. అదీ కాకపోతే భోజనం బయట చేయడానికే మొగ్గు చూపుతుంటారు. ఊబకాయం, మధు మేహం లాంటివి అధిక మవ్వడానికి ముఖ్య కారణం మన తీసుకుంటున్న ఆహారమే.** ప్రస్తుతం తృణధాన్యాలను ఎక్కువగా తీసుకుంటున్నాం. దాన్ని తగ్గించి ప్రొటీన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించింది. భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎమ్మార్). ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఎలాంటి భోజనం చేయాలనే దానిపై కొత్త గైడ్‌లైన్స్‌నూ తీసుకువచ్చింది.

**ప్రాసెస్ట్ ఫుడ్స్ వద్దు:** చిప్స్, ఐస్‌క్రీమ్, నూడుల్స్, సూప్ మిశ్రమాలు, కేకులు, ఈ కాలంలో ఇవన్నీ చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకూ ప్రతి ఒక్కరి ఫేవరెట్స్‌లో ఫస్ట్ ఉంటాయి కదూ! ఇలా అల్ట్రా ప్రాసెస్ చేస్తూ ఆహారానికి ఎంత దూరంగా ఉంటే ఆరోగ్యానికి అంత మంచిది. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బరువు పెరగడం గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం లాంటి సమస్యలు ఎక్కువగా తలెత్తుతాయి. అంతేకాదు ఇటీవల ఇన్‌స్టంట్ ఫుడ్‌కీ ఎక్కువ ప్రధాన్యం ఇస్తున్నారు. ఇవి చూడగానే నోరూరుంచేలా ఉండొచ్చు కానీ ఆరోగ్యానికి ముప్పు తెచ్చి పెడతాయి. కాబట్టి వీటికి వీలైనంత దూరంగా ఉండాలి.

తప్పక తినాలి... ఫోన్ చూసుకుంటూ దాంట్లోనే మునిగిపోయి ఏం తింటున్నామో ఎంత తింటూన్నామో కూడా తెలియదు. కానీ దీని వల్ల భవష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతిరోజు మన భోజనంలో 190-370 గ్రా. తృణధాన్యాలు, 200గ్రా. కూరగాయలు, 100గ్రా. ఆకుకూరాలు 100గ్రా దుంపలు, 300నగ్రా. పాలు లేదా పెరుగు, దాంతోపాటు 100నగ్రా. పండ్లు 60-120 గ్రా. చిరుధాన్యాలు 90 గ్రా. చొప్పున గుడ్లు, మాంసంలేదా పప్పులు లాంటివి తీసుకుంటూ ఉండాలి. చక్కెర, ఉప్పు, కొవ్వులను పరిమితిలో తీసుకోవాలి. హైడ్రేటెడ్‌గా ఉండటానికి మంచినీళ్లు తాగుతూ ఉండాలి.

**వంటనూనె కొంచమే...** పిల్లలు ఇష్టపడుతున్నారనో, సులువవుతుందనో వేపుళ్లు చేడానికే ప్రయత్నిస్తుంటారు చాలామంది. దీనవల్ల పిల్లల్లో కొవ్వు పెరిగి పోతుంటుంది. ఇది అదుపులో ఉండాలంటే వంటల్లో పరిమితిని మించి నూనె వాడకూడదు. నట్స్, గుమ్మడి, చియా, అవిసె గింజలు నుంచి తీసిన నూనెని వాడటం మంచిది. ఇది ప్రతి రోజూ నాలుగైదు టీస్పూన్స్ మించకుండా చూసుకోవాలి. నూనెకు బదులు ఇంట్లో చేసిన నెయ్యి వెన్నని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది.

# రోజువారీ అలవాట్లలో అందం




**కొంతమంది ముఖంపై ఎంత వెతికినా ఒక్క మొటిమైనా కనిపించదు. ఇక నల్లమచ్చల జాడే దొరకదు. మేకప్ మాయజాలం లేకుండానే న్యాచురల్ బ్యూటీస్‌గా కనిపించేస్తుంటారు. ఇలాంటి వాళ్లను చూడగానే.. అందం కోసం ఎన్నెన్ని సౌందర్య చిక్సితలు తీసుకుంటారో అనిపిస్తుంటుంది. నిజానికి ఈ మహిమంతా చికిత్సలు, చిట్కాల్లో కాదు. వారు పాటించే రోజువారీ అలవాట్లలో ఉంటుందంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకొని మనమూ పాటించేద్దామా!**

- ఉదయం నిద్ర లేచిన వెంటనే, రాత్రి పడుకునే ముందు ఈ రెండు సందర్భాల్లో ముఖం శుభ్రపరచుకునేవారు చాలా తక్కువమంది. ముఖంపై మొటిమలు రావడానికి ఈ నిర్లక్ష్యమూ ఓ కారణమే అంటున్నారు నిపుణులు. అందుకే ఈ రెండు సందర్భాలతో పాటు.. చెమట ఎక్కువగా వచ్చినప్పుడు తప్పని సరిగా ముఖం శుభ్రం చేసుకోవాలంటున్నారు. ఫలితంగా ముఖంపై దుమ్ము, జిడ్డుదనం తొలగిపోయి చర్మ రంధ్రాలు మూసుకుపోవు. తద్వారా మొటిమలూ ఏర్పడవు. అయితే ఈ క్రమంలో చర్మతత్వానికి సరిపడే ఫేస్‌వాష్‌ను ఎంచుకోవడమూ ముఖ్యమే.



- పబ్లిక్ టాయిలెట్ కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ అపరిశుభ్రంగా ఉంటుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఫోన్ మాట్లాడేటప్పుడు, మొబైల్‌ను తాకిన చేతులతోనే ముఖాన్ని తడుముకోవడం వల్ల ఈ క్రిములు ముఖం పైకి చేరి మొటిమలకు కారణమవుతాయి. ఈ సమస్య దరిచేరకుండా.. ఫోన్ స్క్రీన్‌ను ఎప్పటికప్పుడు శానిటైజర్‌తో శుభ్రం చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు
- చేతుల్ని పదే పదే ముఖానికి తాకించే అలవాటు కొంతమందికి ఉంటుంది. ఫలితంగా చేతులకున్న నక్రిములు, మురికి ముఖం పైకి చేరి మొటిమలకు కారణమవుతాయి. అందుకే ముఖం కడుక్కునేటప్పుడు తప్ప అసలు చేతుల్ని ముఖానికి తాకించకుండా జాగ్రత్తపడమంటున్నారు నిపుణులు.



- రోజూ వాడే క్రమంలో మన చర్మం, జుట్టు కుదుళ్లలో ఉన్న జిడ్డు దిండు కవర్ల పైకి చేరుతుంది. అది వాతావరణంలోని దుమ్మును ఆకర్షిస్తుంది. ఈ అపరిశుభ్రమైన దిండ్లనే వారాల తరబడి వాడడం, ఇతరులు వీటిని ఉపయోగించడం వల్ల ముఖంపై మొటిమ లొస్తాయి. కాబట్టి వారానికోసారైనా దిండ్ల కవర్లను మార్చుకోవడం, ఎవరి దిండు వారే వాడుకోవడం మంచిదం టున్నారు నిపుణులు.
- మొటిమల బెడద లేని వారు. రోజువారీ తీసుకునే ఆహారం విషయంలోనూ కచ్చితంగా వ్యవహరిస్తారట. ఈ నక్రమంలో కాయగూరలు, ఆలివ్ నూనె, తృన ధాన్యాలు, తక్కువ మొత్తంలో మాంసం వంటివి తీసుకుంటారట! వీటి ద్వారా చర్మానికి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయంటున్నారు నిపుణులు.
- అధిక బరువూ మొటిమల సమస్యకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వీరి శరీరంలో ఆండ్రోజెన్లు, ఇన్సులిన్ స్థాయులు ఎక్కువగా ఉంటాయి. ఇవి మొటిమలు రావడానికి కారణమవుతాయి. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం వల్ల ఆరోగ్యమే కాదు అందం కూడా.

# క్షమించే గుణం ఉండాలి



**తెలిసో, తెలియకో మన వల్ల ఇతరులు, ఇతరులు వల్ల మనం 'హర్ట్' అయ్యే అవకాశాలు చాలానే ఉంటాయి. అలాగని ఒకసారి 'హర్ట్' అయ్యాం అని ఆ బంధాన్నే తెంచేసుకోలేం కదా.. ఇలాంటప్పుడే పశ్చాత్తాపంతో నిజాయితీగా క్షమాపణ అడగగలిగతే అటు బంధం వీగిపోకుండా ఉంటుంది. ఇటు మనసులోని భారమూ దిగినట్లవుతుంది.**

అయితే క్షమించమని అడగడం మన చేతులోనే ఉంది కాబట్టి, ఎంత పెద్ద పొరపాట్లైనా చేసేయొచ్చు. తర్వాత సింపుల్‌గా సారీ అంటే సరిపోతుందనుకుంటే అది మన మూర్ఖత్వమే అవుతుంది. క్షమించమని అడగమంటే జస్ట్ సారీ చెప్పి వెళ్లిపోవడం కాదు. క్షమాపణ కోరడంలోనూ వివిధ దశలుంటాయి. మనం చేసే తప్పు తీవ్రతపై అవి ఆధారపడి ఉంటాయి.

- ముందుగా చేసిన పొరపాటుకు మనం ఫీలవుతున్నా మన్న భావన ఎదుటివారికి తెలిసేలా సారీ చెప్పాలి.
- రెండో దశలో జరిగిన పొరపాటుకు మనదే బాధ్యత అని తెలియజేయడం ముఖ్యం. ఇంకోసారి ఈ పొరపాటు జరగన్వీమనే హామీ మన మాటల ద్వారా వారికి అర్థం కావాలి.
- మూడో దశలో.. మనం చేసిన పొరపాటు ఏ పరిస్థితుల్లో జరిగిందో వారికి వివరించే ప్రయత్నం చేయాలి. ఈ సందర్భంలో జరిగిన దాంట్లో మన తప్పు లేదని చెప్పే ప్రయత్నం చేయకూడదు. మన తప్పును ఒప్పుకుంటూనే దానికి దారితీసిన కారణాలను వివరించాలి.
- ఇవి మూడూ చేసిన తర్వాత వారిని క్షమాపణ అడగగలిగితే వారు తప్పక క్షమిస్తారు.
- ఆ తర్వాత దశలో మనం చేసిన తప్పును ఒప్పుకుంటున్నామన్న భావనను వీలైతే స్పర్శ ద్వారా తెలియజేయాలి. చేతులు పట్టుకోవడం, మరీ దగ్గరివారైతే కౌగిలించుకోవడం ద్వారా మన మనసులోని భావాలను వ్యక్తం చేయచ్చు. పొరపాటు చేసినప్పుడు ఎదుటివారిని క్షమాబిక్ష అడగడమే కాదు.

ఎదుటివారు క్షమాపణ చెప్పినప్పుడు వారిని మన్నించగలిగే మనస్తత్వమూ ఉండాలి. వాళ్ల తప్పులను క్షమించడం వాళ్లకెంత అవసరమో మనకూ అంతే అవసరం. లేకపోతే దానికి సంబంధించిన ఆలోచనలు మన మనసులో ఉండిపోతాయి. వాళ్లు చెప్పే కారణాలు నిజాయతీగా అనిపిస్తే మనసారా వాళ్లను క్షమించండి. మిమ్మల్ని మీరు వాళ్ల పరిస్థితిలో ఊహించుకొని ఆలోచించండి. ఓసారి క్షమించిన తర్వాత మళ్లీ వారి తప్పును గుర్తు చేసుకోకండి.

# బాధ్యతల నడుమ భగవద్భక్తి

ఆధ్యాత్మికం



ఒకసారి రామకృష్ణ పరమహంస వద్దకు ఉన్నతోద్యోగి అయిన ఓ గృహస్థ భక్తుడు వచ్చాడు. అతడు గురువర్యా! నాకు కార్యాలయ ఒత్తిళ్లు, కుటుంబ బాధ్యతలు పెరిగిపోయాయి. ఆధ్యాత్మిక సాధన కొనసాగించలేకపోతున్నాను. సంసార కర్తవ్యం నిర్వర్తిస్తున్నప్పుడు భగవంతుడిపై ధ్యాస ఉండటం లేదు. ఆధ్యాత్మిక కార్యకలాపాల కారణంగా ఇంటి విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోలేక పోతున్నాను. రెంటికీ సమన్వయం కుదర్చటం ఎలా? అనడిగాడు. అది విన్న రామకృష్ణ పరమహంస 'నాయనా! అదంత కష్టమైనదేం కాదు. మనసులో దేనికెంత చోటు ఇవ్వాలో తెలిస్తే.. అయోమయం, అలజడులు ఉండవు. ఉదాహరణకు వడ్లు దంచే స్త్రీలనే చూడు. ధాన్యం దంచుతుంటారు. రోట్లో గింజల్ని కదిలిస్తుంటారు. నలిగిన గింజల్ని పైకి తోడుతుంటారు. మరోవైపు పక్కన్ను చంటిబిడ్డని లాలిస్తుంటారు. అదే సమయంలో అటుగా వచ్చిన కొనుగోలుదారుల తో బేరసారాలు సాగిస్తుంటారు. ఇన్ని పనులు చేస్తున్నా రోకలి పోటుకు చేయి ఎక్కడ నలిగి పోతుం దోనని మనసును ముప్పావు శాతం వేళ్ల మీద ఉంచుతారు. అలాగే గృహస్థులు నాలుగోవంతు మనసుతో సంసార విధులు నిర్వహించాలి. మిగిలిన మూడొంతులూ భగవంతుడి మీదుంచాలి అంటూ హితవు పలికారు.

# సులువుగా చేసేయొచ్చు !



**కజ్జికాయలు పేరు ఒకటే కానీ..** అందులో స్టఫింగ్‌ను బట్టి.. రకరకాల రుచులను ఆస్వాదిస్తాం. వీటి కోసం ఒక అచ్చు ఉండటం తెలిసిందే. సాంకేతికత పెరిగాక. వేగంగా, తేలిగ్గా చేసే డంప్లింగ్ మేకర్‌లను రూపొందిస్తున్నారు. మనకు అనుకూలంగా అనిపించేది కొనుక్కుంటే సరిపోతుంది. ఇవి ప్లాస్టిక్‌తో తయారైనందున తుప్పు పట్టవు. ఈ పరికరం ఉంటే పని సులువైపోతుంది. ఇందులో చిన్న రొట్టెను, దాని మధ్యలో స్టఫింగ్‌ను ఉంచితే చక్కటి ఆకృతిలో కజ్జికాయ సిద్ధమవుతుంది. అన్నీ అయ్యాక కాగుతున్న నూనెలో వేయించుకోవాలి.

# సూపర్-8లో ఇంగ్లండ్ విక్టరీ





## 8 వికెట్ల తేడాతో ఘన విజయం

## టి 20లో ఆతిథ్య విండీస్‌కు గట్టి షాక్

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 సూపర్-8 స్టేజ్ 2లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయంతో శుభారంభం చేసింది. ఆతిధ్య వెస్టిండీస్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. విండీస్ నిర్దేశించిన 181 పరుగుల భారీ లక్ష్యాన్ని 2 వికెట్లు కోల్పోయి 17.3 ఓవర్లలోనే ఊదిపారేసిన ఇంగ్లండ్ జట్టు గ్రాండ్ విక్టరీ కొట్టింది. సెయింట్ లూసియా వేదికగా వెస్టిండీస్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ సూపర్-8లో తొలి విజయాన్ని నమోదు చేసింది. 181 పరుగుల భారీ లక్ష్య ఛేదనను డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ ఘనంగా ఆరంభించింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ ఆరంభం నుండే బౌండరీలతో విరుచుకుపడ్డాడు.

మరోవైపు బట్లర్ భారీ షాట్లకు పోకుండా కాసేపు సాల్ట్‌కు సహకారం అందించాడు. 7.4 ఓవర్ల వద్ద బట్లర్ ఎల్‌బీడబ్ల్యూగా ఔటయ్యాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించారు. సాల్ట్ 47 బంతుల్లో 87 పరుగులు, 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో ధనాధనమనిపించాడు. అలాగే జాని బెయిర్ స్టో 26 బంతుల్లో 48 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గా మెరుపు ఇన్నింగ్స్‌తో అదరగొట్టారు. బట్లర్ 22 బంతుల్లో 25 పరుగులు, 2 ఫోర్లు చేశాడు. ఇక వన్‌డౌన్‌లో వచ్చిన మొయిన్ అలీ 10 బంతుల్లో 13 పరుగులు, 2 ఫోర్లు కొట్టి ఫర్వాలేదనిపించినా, విండీస్ బౌలర్ చేతిలో అతడు పెవిలియన్ చేరాడు. అప్పటికి ఇంగ్లండ్ 10.1 ఓవర్లకు 84/2తో ఉంది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన బెయిర్ స్టో, సాల్ట్‌తో కలిసి స్కోరు బోర్డునుపరుగులు పెట్టించాడు బెయిర్ స్టో, సాల్ట్‌కు సహకారం అందిస్తూ బౌండరీల మోత మోగించాడు. అటు 16 ఓవర్లలో సాల్ట్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. రోమిరాయో షెపర్డ్ వేసిన ఆ ఓవర్లో సాల్ 4, 6, 4, 6, 6, 4 తో 30 పరుగులు పిండుకున్నాడు. దీంతో సమీకరణం 24 బంతుల్లో 10 పరుగలుగా మారింది. ఒక్క ఓవర్‌తోనే మ్యాచ్ స్వరూపం మారిపోయింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్, రస్సెల్ చెరో ఒక వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. జాన్సన్ ఛార్లెస్ 34 బంతుల్లో 38 పరుగులు. 4 ఫోర్లు, 1 సిక్స్, రోవ్‌మాన్ పావెల్ 17 బంతుల్లో 36 పరుగులు, 5 సిక్స్‌లు, నిక్లోస్ పూరన్ 32 బంతుల్లో 36 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్, బ్రాండన్ కింగ్ 13 బంతుల్లో 23 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, షర్ఫెన్ రూథర్‌ఫర్డ్ 15 బంతుల్లో 28 పరుగులు, 1 ఫోర్లు, 2 సిక్సులు చేసి రాణించడంతో 4 వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 180 పరుగులు చేసింది. అయితే విండీస్‌కు దక్కిన ఆరంభం చూస్తే, స్కోర్ 200 దాటేలా కనిపించింది. విండీస్ 10 ఓవర్లకు 82/0తో పటిష్టంగా నిలిచింది. కానీ ఆ తర్వాత ఇంగ్లండ్ పుంజుకుంది. కట్టుదిట్టంగా బంతులేస్తూ విండీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మొయిన్ అలీ, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ దక్కించుకున్నారు.



# భారత్ టెస్ట్ సిరీస్, టి20లు ఖరారు

## మూడు దేశాలతో మ్యాచ్‌లు

## అక్టోబరు 12న హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో ఢీ

## టీమిండియా హోమ్ సీజన్ షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** వివిధ దేశాలతో స్వదేశంలో టీమిండియా ఆడే మ్యాచ్‌లు ఖరారయ్యాయి. ప్రస్తుత 2024-25 సంవత్సరానికి సంబంధించి టీమిండియా స్వదేశంలో 3 దేశాలతో మ్యాచ్‌లు ఆడనుంది. వీటిల్లో బంగ్లాదేశ్‌తో అక్టోబరు 12న మూడో టీ 20 హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. ఈ మేరకు వీటికి సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు గురువారం విడుదల చేసింది. ఈ అంతర్జాతీయ హోమ్ సీజన్ ఈ ఏడాది సెప్టెంబరు నుండి ప్రారంభం కానుంది. ఈ సీజనులో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లతో టీమిండియా తలపడనుంది. బంగ్లాదేశ్‌తో 2 టెస్టులు, 3 టీ 20లు ఆడనుంది.

తొలి టెస్టు సెప్టెంబరు 19 నుండి 23 వరకూ చెన్నైలో, రెండో టెస్టు 27వ తేదీ నుండి అక్టోబరు 1వ తేదీ వరకూ కాన్పుర్‌లో, తొలి టీ 20 అక్టోబరు 6న ధర్మశాలలో, రెంటో టీ 20 9న ఢిల్లీలో, మూడో టీ 20 అక్టోబరు 12వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్నాయి. అలాగే న్యూజిలాండ్ సిరీస్ కింద 3 టెస్టులు జరుగుతాయి. తొలి టెస్టు అక్టోబరు 16 నుండి 20 వరకూ బెంగుళూరులో, రెండో టెస్టు 24 నుండి 28 వరకూ పుణెలో, మూడో టెస్టు నవంబరు 1వ తేదీ నుండి 5వ తేదీ వరకూ ముంబయిలో నిర్వహిస్తారు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌లో భాగంగా 5 టీ 20లు, 3 వన్డేలు జరగనున్నాయి. తొలి టీ20 2025 జనవరి 22న చెన్నైలో, రెండో టీ 20 25న కోల్‌కతాలో, మూడో టీ 20 28న రాజ్‌కోట్‌లో, నాలుగో టీ 20 31న పుణెలో, ఐదో టీ 20 ఫిబ్రవరి 2న ముంబయిలో జరుగుతాయి. ఇక తొలి వన్డే ఫిబ్రరి 6న నాగపూర్‌లో, రెండో వన్డే 9న కటక్‌లో, మూడో వన్డే 12న అహ్మదాబాద్‌లో జరుగనున్నాయి. ఈ షెడ్యూల్‌లో అన్ని టెస్ట్ మ్యాచ్‌లు ఉదయం 9.30 గంటలకు, వన్డేలు మధ్యాహ్నం 1.30 గంటలకు, టీ 20లు రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయి.

## యూరో కప్‌లో రోనాల్డో తొలి విజయం

**ఢిల్లీ:** యూరో కప్-2024లో ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో దిగ్గజ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రోనాల్డో జట్టు బోణీ కొట్టింది. గ్రూప్-ఎఫ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ జట్టు చెక్ రిపబ్లిక్‌పై 2-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. అద్యాంతం ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి అర్ధ భాగంలో ఇరు జట్లు ఒక్క గోల్ కూడా



సాదించలేదు. ద్వితీయార్థంలో తొలుత చెక్ రిపబ్లిక్‌కు చెందిన లుకాస్ ప్రొవోద్ 62 నిముషాలు, ఆ తర్వాత పోర్చుగల్‌కు చెందిన రాబిన్ హ్రెనాక్ 69 నిముషాల సమయంలో గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. అయితే నిర్ణీత సమయం ముగిశాక 92వ నిముషంలో ఫ్రాన్సిస్కో అద్భుతమైన గోల్ చేయడంతో పోర్చుగల్ 2-1 తేడాతో విజయం సాధించింది. కాగా చెక్ రిపబ్లిక్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగడం ద్వారా పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రోనాల్డో చరిత్ర సృష్టించాడు. రోనాల్డో ఆరు యూరో కప్‌లు ఆడిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. రోనాల్డో 2004, 2008, 2012, 2016, 2020, 2024 ఎడిషన్లలో పాల్గొన్నాడు. రోనాల్డో తర్వాత క్రొయేషియా ఆటగాడు లూకా మోడ్రిక్, పోర్చుగల్ ఆటగాడు పెపె అత్యధికంగా ఐదు యూరో కప్‌లు ఆడాడు.



## స్విమ్మింగ్ రేస్‌లో స్మిత్ ప్రపంచ రికార్డు

**ఢిల్లీ:** అమెరిక్ స్విమ్మర్ రేగన్ స్మిత్ ప్రపంచ రికార్డు సృష్టించింది. యూఎస్ ఒలింపిక్స్ ట్రయల్స్‌లో భాగంగా జరిగిన ఈవెంట్‌లో 22 ఏండ్ల మహిళా స్విమ్మర్ రేగన్ 57.13 సెకన్లలోనే గమ్యాన్ని చేరుకుంది. తద్వారా ఏడాది క్రితం ఆస్ట్రేలియా స్విమ్మర్ కైలీ మెక్‌కియోన్ నెలకొల్పిన 57.33 సెకన్ల ప్రపంచ రికార్డు కనుమరుగైంది.

# జింబాబ్వే టూర్‌కు యువ ఆటగాళ్లు



**ఢిల్లీ:** త్వరలో జరగబోయే జింబాబ్వే టూర్‌కు టీమిండియా జట్టులో యువ ఆటగాళ్లకు స్థానం కల్పించింది. వీరిలో అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్, హర్షిత్ రాణా, నితీష్‌రెడ్డి, విజయ్‌కుమార్ వైషాక్, యశ్ దయాల్, వెంకటేశ్ అయ్యర్ ఈ జట్టులో ఉన్నారు.

ఈ జింబాబ్వే టూర్‌లో భాగంగా భారత్ మొత్తం 5 టీ 20 మ్యాచ్‌లు ఆడుతుంది. జూలై 6వ తేదీ నుండి 14వ తేదీ వరకూ ఈ సిరీస్ జరుగుతుంది. మొత్తం 5 టీ20లు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో నిర్వహించనున్నారు.

ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ లేదా రాహుల్‌లో ఒకరు కెప్టెన్సీ చేసే అవకాశం ఉంది. 8 ఏళ్ల తర్వాత జింబాబ్వేలో భారత్ పర్యటించడం ఇదే తొలిసారి. చివరి సారిగా 2016లో సిరీస్ ఆడింది. ఇందులో భారత్ 2-0 తేడాతో సిరీస్‌ను గెలిచింది. ప్రస్తుతం జరుగుతున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత టీమిండియాలోని సీనియర్ ప్లేయర్లు విశ్రాంతి తీసుకోనున్న నేపథ్యంలో జింబాబ్వేతో జరిగే మ్యాచ్‌లో ఈ యూత్‌తో కూడిన టీమిండియా పాల్గొననుంది. వీరంతా ఇటీవల జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో అదరగొట్టారు.

దీంతో ఈ యువ క్రికెటర్లకు సెలక్టర్లు జాతీయ జట్టులో స్థానం కల్పిస్తున్నారు. కాగా టీమిండియా ప్రస్తుతం టీ 20 వరల్డ్ కప్ ఆడుతూ బిజీగా ఉంది. ఈ మెగా లీగ్ తర్వాత భారత్ క్రికెట్ జట్టు జింబాబ్వేలో అడుగు పెట్టనుంది.

## సుజ్లాన్ షేరు అప్పర్ సర్క్యూట్‌లో లాక్..

**ముంబై, జూన్ 20:** రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో చాలా మంది ఇన్వెస్టర్ల ప్రియమైన స్టాక్ సుజ్లాన్. చాలా కాలంగా ఈ కంపెనీ షేర్లలో ర్యాలీ కొన సాగుతోంది. తాజాగా గురు వారం కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేయడం మరోసారి మార్కెట్లో అందరి దృష్టి కంపెనీ షేర్లపై పడింది. కొంత కాలం తర్వాత కంపెనీ షేరు ధర రూ.50 మార్కెను అధిగమించింది. ఈ పెరుగుదలలో కంపెనీ మార్కెట్ విలువ రూ.70వేల కోట్లకు చేరుకుంది. 2024 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు స్టాక్ దాదాపు 35శాతం పెరుగుదలను నమోదు చేసింది. అలాగే గత నెలలో స్టాక్ తన ఇన్వెస్టర్లకు 18శాతం రాబడిని అందించింది. మేలో మ్యూచువల్ ఫండ్ సంస్థలు సుజ్లాన్ కంపెనీకి చెందిన కోటి కంటే ఎక్కువ ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశాయి. ఆసక్తికరంగా స్టాక్ పెట్టుబడిదారులకు రెండంకెల రాబడిని అందించింది. మే



2024 నాటికి కంపెనీలో మ్యూచువల్ ఫండ్స్ రూ.2,172 కోట్ల విలువైన కంపెనీలో వాటాను కలిగఇవ ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీని పెంచ దానికి కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలతో దలాల్ స్ట్రీట్‌లోని హాట్ ఇన్వెస్ట్‌మెంట్ థీమ్‌లలో పునరుత్పాదక ఇంధన కంపెనీలు ఆకర్షణీయంగా మారాయి. 2030 నాటికి 500 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని సాధించాలనే ప్రభుత్వ లక్ష్యం ఈ పరిశ్రమ పట్ల మార్కెట్‌ను సానుకూలంగా మార్చింది. భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగం రూ.20.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనుందని కొన్ని నివేదికలు తెలిపాయి.

సుజ్లాన్ ఎనర్జీ షేర్లు ఇంట్రాడేలో 5శాతం అప్పర్ సర్క్యూట్ ధర రూ.51.34కి చేరి లాక్ అయ్యాయి.

# ప్రధాని మోడీ 3.0 బడ్జెట్ ప్లాన్!

**న్యూఢిల్లీ, జూన్ 20:** ఇటీవల కేంద్రంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వం 2024-25 బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇప్పుడు ప్రజలందరి దృష్టి త్వరలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్ మీదనే ఉన్నాయి. కాబట్టి త్వరలో నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 2024-25 బడ్జెట్ పేద ప్రజలకు, వేతన జీవులకు ఊరట కల్పించనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. సంవత్సరానికి రూ.15 లక్షల నుంచి రూ.17 లక్షల మధ్య సంపాదించే వ్యక్తులకు ఆదాయ పన్ను రేట్లను తగ్గించనున్నట్లు సమాచారం. మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించడానికి కేంద్రం ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల వరకు ఎలాంటి టాక్స్ ఉండదని తెలుస్తోంది. రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు 5 శాతం పన్ను ఉంటుందని తెలిసింది. అయితే ఈ పన్ను మినహాయింపు రూ.5 లక్షల వరకు ఉంటే



బాగుంటుందని, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వచ్చే నెలలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

రాబోయే బడ్జెట్ మోడీ 3.0 ప్రభుత్వ ఆర్థిక ఎజెండాను వివరిస్తుంది. సంకీర్ణ ప్రభుత్వ కట్టుబాట్లకు తగిన విధంగా వనరులను పొందుతూనే సీతారామన్ ద్రవ్యోల్బణం పెరగకుండా వృద్ధిని ప్రేరేపించాల్సిన అవసరం ఉంది. ఈ ఎజెండా భారతదేశాన్ని 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడం, 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ సవాళ్లను పరిష్కరించడం, ఉద్యోగాల కల్పన, మూలధన వ్యయాలను నిలబెట్టుకోవడం, ఆర్థిక ఏకీకరణను కొనసాగించడానికి ఆదాయ వృద్ధిని పెంచడం రాబోయే బడ్జెట్‌లో కీలక అంశాలుగా ఉన్నాయి. మొత్తం మీద ఓ వైపు ప్రజలకు అనుకూలమైన విధి విధానాలను రూపొందించడమే కాకుండా, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా అడుగులు వేయనున్నారు.

## ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్..



**న్యూఢిల్లీ, జూన్ 20:** విద్యుత్తు ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు సెబి ఆమోదం తెలిపింది. డిసెంబర్‌లో ఈ కంపెనీ పబ్లిక్ ఇష్యూ కోసం ప్రాథమిక పత్రాలు సమర్పించింది. సెబి నుంచి ఐపిఒ కోసం అనుమతి పొందిన తొలి ఈవీ స్టార్టప్ ఇదే కావడం విశేషం. ఐపిఒ ద్వారా మొత్తం రూ.7,250 కోట్లు సమీకరించాలని ఓలా ఎలక్ట్రిక్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త షేర్ల జారీ ద్వారా రూ.5,500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 9,52 కోట్ల షేర్లను విక్రయించనుంది. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను, సంస్థ ప్రారంభంలో పెట్టుబడులు పెటివ్టన ఆల్ఫావేవ్, ఆల్ఫైన్, మ్యాట్రిక్‌నస 47.89 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించను న్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, పరిశోధన-అభివృద్ధి సహా కంపెనీ విస్తరణ, సాధారణ కార్పొరేట్ అవసరాలకు

## ఏఐ కంపెనీని స్థాపించిన చాట్‌జిపిటి కోఫౌండర్

**న్యూఢిల్లీ, జూన్ 20:** ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని చాట్‌జిపిటి సహ వ్యవస్థాపకుడు, మాజీ చీఫ్ సైంటిస్ట్ ఇల్యా సట్స్‌కేవర్ కొత్త ఏఐ కంపెనీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'జనరేటివ్ ఏఐకు భవిష్యత్తులో భారీ డిమాండ్ ఉంటుంది. కొన్ని పెద్ద కంపెనీలే ఈ రంగంలో ఆధిపత్యం చలాయిస్తున్నాయి. నేను స్థాపించిన కొత్త కంపెనీ 'సేఫ్ సూపర్ ఇంటెలిజెన్స్' సురక్షితమైన ఏఐ వాతావరణాన్ని సృష్టిస్తుంది. అమెరికాలోని పాలో ఆల్టో, టెల్ అవీవ్‌ల్లో సంస్థ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. మా వ్యాపారనమూనా సేఫ్టీ, సెక్యూరిటీ, పురోగతి వంటి కీలక అంశాలపై ఆధారపడుతుంది' అన్నారు. గత యేడాది నవంబర్‌లో ఓపెన్‌ఏఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మాన్‌తో పాటు సట్స్‌కేవర్‌ను కూడా ఉద్యోగం నుంచి తొలగించారు. సామ్ ను తొలగిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత ఆయన మైక్రోసాఫ్ట్‌తో చర్చలు జరిపారు. కానీ నాటకీయ పరిణామాల తర్వాత తిరిగి ఓపెన్‌ఏఐలోని కొనసాగుతున్నట్లు ప్రకటనలు వెలువడ్డాయి. కానీ సామ్‌తో పాటు ఉద్యోగం నుంచి తొలగించబడిన సట్స్‌కేవర్‌ను తిరిగి బోర్డులో చేర్చుకోలేదు. దాంతో ఆయన కొత్త కంపెనీ పనులు ప్రారంభించారు. ఇటీవల



అందుకు సంబంధించిన ప్రకటన చేశారు. సట్‌స్కేవర్‌తో పాటు మాజీ ఓపెన్‌ఏఐ సైంటిస్ట్ డేనియల్ లెవీ, 'క్యూ' కంపెనీ సహ వ్యవస్థాపకుడు, ఆపిల్‌లో మాజీ ఏఐ లీడ్‌గా వ్యవహరించిన డేనియల్ గ్రాస్ సేఫ్ సూపర్ ఇంటెలిజెన్స్ కో-ఫౌండర్‌లుగా చేరారు.

## లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల పరుగు కొనసాగుతోంది. తీవ్ర ఒడుదుడుకులు ఉన్నప్పటికీ వరుసగా ఆరో రోజూ సెన్సెక్స్ లాభాలను దక్కించుకుంది. క్రితం సెషన్‌లో గరిష్టాల నుంచి వెనక్కి వచ్చిన నిఫ్టీ గురువారం మళ్లీ పుంజుకుంది. ఉదయం సూచీలు ఉత్సాహంగానే ప్రారంభమైనప్పటికీ, దేశీయంగా, అంతర్జాతీయంగా మార్కెట్‌పై ప్రభావం చూపే పరిమాణాలు పెద్దగా లేకపోవడంతో ఆ తర్వాత ట్రేడింగ్‌ను స్తబ్దుగా సాగించాయి. చివరికి సెన్సెక్స్ 141.34 పాయింట్లు పెరిగి 77,478.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51 పాయింట్లు పెరిగి 23,567 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.64 వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, ఆటోమొబైల్, ఫార్మా రంగాల్లో అమ్మకాలు జరగ్గా, మెటల్, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, చమురు రంగ షేర్లలో కొనుగోళ్లు జరిగాయి. నిఫ్టీలో గ్రాసిమ్‌ఇండియా, హిండాల్కో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, భారత్ పెట్రోలియం వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హీరోమోటార్స్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

## ఆటోమొబైల్ పరిశ్రమ రూ.10.22 లక్షల కోట్లు

**ముంబై, జూన్ 20:** ఆర్థిక సంవత్సరం 2024లో భారత ఆటోమొబైల్ పరిశ్రమ 19శాతం వృద్ధి చెంది రూ.10.22 లక్షల కోట్లకు చేరుకుందని ఒక నివేదిక తెలిపింది. కన్సల్టింగ్ సంస్థ ప్రైమస్ పార్ట్‌నర్స్ డేటా ప్రకారం, యువి (యుటిలిటీ), ఎస్‌యువి (స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్) సెగ్మెంట్‌లో బలమైన వృద్ధి కారణంగా ఎఫ్‌వై 24లో వాహన పరిశ్రమ ఆదాయం పెరిగింది. ఈ రెండు విభాగాల్లో గత యేడాదితో పోలిస్తే వాల్యూమ్ 23శాతం, ధర 16 శాతం పెరగ్గా, మొత్తం విలువ 39శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. చాలా మంది వినియోగదారుల హైబ్రిడ్, ఆటోమేటిక్‌కు మారడం, సన్‌రూఫ్‌కు ఆదరణ, ఎలక్ట్రిక్ వాహనాలకు మారడం వల్ల ఈ సెగ్మెంట్‌లో ధర పెరిగింది. యువి, ఎస్‌యువి విభాగాలు చాలా మంది భారతీయ వినియోగదారులకు మొదటి ప్రాధాన్య ఎంపికగా మారుతున్నాయి.



ఇవే సెగ్మెంట్లలో అధిక, ఖరీదైన మోడళ్లను కూడా ఇష్టపడుతున్నారు. దీంతో డిమాండ్ మేరకు వాహనాల సగటు ధర పెరుగుతోందని నివేదిక పేర్కొంది. మరోవైపు ప్యాసింజర్ వెహికల్ విభాగంలో స్వల్పంగా ధర పెరుగుదల కారణంగా పరిమాణంలో 9శాతం క్షీణత కనిపించింది. ఫలితంగా మొత్తం విలువలో 4శాతం తగ్గింది. నివేదిక ప్రకారం, ద్విచక్ర వాహనాల విభాగంలో, భారతదేశం పరిమాణంలో 10శాతం, విలువలో 13శాతం పెరిగింది. త్రీ వీలర్ సెగ్మెంట్ పరిమాణంలో 16శాతం, విలువలో 24శాతం పెరిగింది. వాణిజ్య వాహనాల విభాగం పరిమాణంలో 3శాతం, విలువలో 7శాతం పెరిగింది. రిజిస్టర్డ్ వాహనాల విషయంలో చైనా, అమెరికా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉండగా, విలువ పరంగా జపాన్, జర్మనీ వంటి దేశాల కంటే వెనుకబడి ఉందని నివేదిక పేర్కొంది. అలాగే అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో వాహనాల సగటు ధర ఎక్కువగా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.